అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో: కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్.
సిరిసిల్ల జిల్లాలో: సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయినపల్లి.
పెద్దపల్లి జిల్లాలో: పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్.
జగిత్యాల జిల్లాలో: జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:04 సంచిక :345 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ శుక్రవారం- 08 -ఆగస్టు - 2025




2లో

### కేసీఆర్ చెప్పినట్లుగానే
## జాగృతి ముందుకెళ్లింది

బీసీలను కాంగ్రెస్, బీజేపీ మోసం చేస్తున్నాయని మండిపాటు

అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్

జయశంకర్ సార్ ఆలోచనలను తు.చ. తప్పకుండా పాటించాం

బీసీలను కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు మోసం చేస్తున్నాయి

## ప్రధాని మోదీ చైనాలో పర్యటన



- తియాంజిన్ వేదికగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సదస్సు
- గల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి

ఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ త్వరలో చైనాలో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. తియాంజిన్ వేదికగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సదస్సు లో ఆయన పాల్గొననున్నారు. గల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. మిగతా..2లో

## ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?

- ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా: కేంద్రమంత్రి బండి సంజయ్
- బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర జరుగుతుంది
- బీసీ ముసుగులో ముస్లింలకు 100శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని స్పష్టం



హైదరాబాద్: ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదు.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే అని విమర్శించారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర జరుగుతుందన్నారు. బీసీ ముసుగులో ముస్లింలకు 100శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. మిగతా..2లో

### వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ
## అక్కడి మంత్రులను బెదిరించారు



2

మంత్రులు మెరుగ్గా పనిచేశారు.. ఇక దూకుడు పెంచాలి

జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడింది

సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చింది

### నేతన్నల సంక్షేమానికి మంత్రి నారా లోకేశ్ కృషి
# అభినందనీయం

- ప్రతి చేనేత కుటుంబానికి ఏటా రూ.25 వేలు 'నేతన్న భరోసా' కింద సాయం
- చేనేత మగ్గాలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు
- చేనేత ఉత్పత్తులపై 5% జీఎస్టీ రీయింబర్స్‌మెంట్
- ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు నిర్ణయం



మిగతాది 2లో

అమరావతి : చేనేత కార్మికుల సంక్షేమం, వారి అభివృద్ధి పట్ల మంత్రి నారా లోకేశ్ చూపిన చిత్తశుద్ధి, పట్టుదల అభినందనీయమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ఓటమి పాలైనప్పటికీ మంగళగిరి ప్రజలను, ముఖ్యంగా నేతన్నలను అంటిపెట్టుకుని వారి కోసం పనిచేసిన లోకేశ్ కృషి వల్లే ఈరోజు ప్రభుత్వం చేనేతలకు మరింత మేలు చేయగలుగుతోందని అన్నారు. నేడు మంగళగిరిలో జరిగిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేనేత వర్గానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇస్తూ పలు కీలక వరాలను ప్రకటించారు. మంగళగిరిలో మంత్రి లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'వీవర్‌శాల'ను సందర్శించిన అనంతరం చంద్రబాబు ప్రసంగించారు.

### కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్‌లో
## మరింత నైపుణ్యం పెంచుకోవాలి




2

విజయవాడ: సమాజంలో నిత్యం మార్పులు వస్తున్నాయని, వాటిని స్వీకరిస్తేనే మెరుగైన ఉపాధి అవకాశాలుంటాయని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'గ్రీన్ ఎనర్జీ' కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని మాట్లాడారు. కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్‌లో మరింత నైపుణ్యం పెంచుకోవాలన్నారు. కొన్ని కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వ ఐటీఐలను దత్తత తీసుకొని, ఆధునిక సాంకేతికతపై శిక్షణ ఇస్తున్నాయని తెలిపారు. "20లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించబో తున్నాం. నా పాదయాత్రలో ఎక్కడ చూసినా మహిళా ఉద్యోగులు కనిపించారు. కియా వచ్చాక వేలమంది మహిళలకు ఉపాధి దొరికింది. పిల్లలను బాగా చదివించుకునేందుకు మహిళలు కూడా ఉద్యోగాలు చేస్తున్నారు. ఉద్యోగాలు చేస్తేనే ఇంటా బయటా వారికి గౌరవం పెరుగుతుంది"అని మంత్రి లోకేశ్ అన్నారు.

### బీసీ రిజర్వేషన్లను
# బీజేపీ అడ్డుకుంటోంది..

- రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు.
- రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.
- తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు.
- రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు.



వివరాలు 2లో..

ఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. నిన్న జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. అయితే నిన్న మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఇవాళ(గురువారం) మీడియాతో మాట్లాడారు.

**బీజేపీ అడ్డుకుంటుంది..**

రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు.

**కులగణన వివరణ..**

కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీ జనాభా లెక్కలు తెలుసుకునేందుకే కులగణన చేసినట్లు తెలిపారు. ఆ తరువాతే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని %దీ=వా% చట్టం చేసిందని, చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పోరాడాలనే ఢిల్లీకి వచ్చామని రేవంత్ వెల్లడించారు.

**మద్దతుకు ధన్యవాదాలు ..**

నిన్నటి ధర్నాకు 100 మందికిపైగా ఎంపీలు మద్దతు ప్రకటించారని

### రష్యా నుంచి మీరూ కొంటున్నారుగా..
## భారత్ ప్రశ్నకు నీళ్లు నమిలిన ట్రంప్!

రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై భారత్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక

భారత ఉత్పత్తులపై భారీగా టారిఫ్‌లు పెంచుతామని వ్యాఖ్య

అమెరికా కూడా రష్యా నుంచి యురేనియం, ఎరువులు కొంటోందని భారత్ కౌంటర్

భారత్ వాదనపై స్పందించిన ట్రంప్.. ఆ విషయం తనకు తెలియదని వ్యాఖ్య

దీనిపై విచారణ జరిపాకే మాట్లాడతానని చెప్పిన అమెరికా అధ్యక్షుడు



2లో

### సబితా ఇంద్రారెడ్డికి రేవంత్ రెడ్డి
## వెంటనే క్షమాపణలు చెప్పాలి



2

- సబిత పట్ల కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు దారుణం అంటూ హరీశ్ ఆగ్రహం
- మహిళా శాసనసభ్యురాలి పట్ల దౌర్జన్యం సిగ్గుచేటని వ్యాఖ్య
- ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామన్న హరీశ్

### భారత్ లాంటి బలమైన మిత్రుడితో
## బంధం తెంచుకోవద్దు



టారిఫ్ ల పెంపు వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు హేలీ హితవు

భారత్ కంటే చైనానే రష్యా నుంచి ఎక్కువగా చమురు కొనుగోలు చేస్తోందన్న హేలీ

చైనాకు 90 రోజుల మినహాయింపు ఇస్తూ భారత్ పై టారిఫ్ లు విధించడం సరికాదని వ్యాఖ్య

ఢిల్లీ: భారత్ లాంటి బలమైన మిత్రుడితో బంధాన్ని తెంచుకోవద్దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు నిక్కీ హేలీ హితవు పలికారు. భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ సౌత్ కరోలినా రాష్ట్రానికి గవర్నర్ గా సేవలందించారు. రిపబ్లికన్ మిగతా..2లో

# బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది..

సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే.. ధర్నాకు మద్దతు తెలిపిన డీఎంకే, ఎన్సీపీ ఎస్పీ ఇతర పార్టీల నేతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. కులగణన మోడల్‌ను రాహుల్, ఖర్గే ప్రశంసించారని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు అందరూ జంతర్ మంతర్ నిరసన కార్యక్రమంలో కులాలకు అతీతంగా పాల్గొన్నారని తెలిపారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని అమలు చేస్తున్నట్లు రేవంత్ చెప్పుకొచ్చారు.

### కిషన్ రెడ్డికి కౌంటర్..

ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. కులగణన సర్వేపై కిషన్‌రెడ్డికి ప్రెజెంటేషన్ ఇస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డి డేట్, టైమ్, ప్లేస్ ఫిక్స్ చేస్తే.. కిషన్‌రెడ్డి అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

# వడ్డీ రేట్ల కోతకు ఆర్బీఐ బ్రేక్..

## అమెరికా టారిఫ్‌ల భయంతోనే కీలక నిర్ణయం!

ఢిల్లీ: భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించనున్న నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆచితూచి అడుగు వేసింది. వరుసగా మూడుసార్లు వడ్డీ రేట్లను తగ్గించిన కేంద్ర బ్యాంకు, ఈసారి మాత్రం కోతలకు బ్రేక్ వేసింది. రెపో రేటును 5.5 శాతం వద్ద యథాతథంగా ఉంచుతున్నట్లు బుధవారం ప్రకటించింది. ఈ మేరకు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుంది. ఈ నెల 4న ప్రారంభమైన ఎంపీసీ సమావేశంలో దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా ఈ నెల 7 నుంచి భారత ఉత్పత్తులపై అమెరికా 25 శాతం టారిఫ్‌లు విధించనుండటం వంటి అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితులు ఈ నిర్ణయంపై తీవ్ర ప్రభావం చూపాయి. దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం జూన్‌లో 2.1 శాతానికి తగ్గి, ఆర్బీఐ లక్ష్యమైన 4 శాతం కంటే చాలా తక్కువ స్థాయిలో ఉన్నప్పటికీ, ముందు జాగ్రత్త చర్యగా వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచాలని కమిటీ భావించింది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్, జూన్ నెలల్లో ఆర్బీఐ మొత్తం 100 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గించిన విషయం తెలిసిందే. పండుగల సీజన్‌కు ముందు గృహ, ఎంఎస్ఎంఈ, రిటైల్ రంగాల్లో రుణాలకు డిమాండ్ పెంచడం ద్వారా ఆర్థిక వృద్ధికి ఊతమివ్వాలనే లక్ష్యంతో ఆ కోతలు విధించారు. గత మూడు కోతల ప్రభావం మార్కెట్‌పై ఏ మేరకు ఉందో అంచనా వేసేందుకే ఈసారి విరామం తీసుకున్నట్లు ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతానికి వేచి చూసే ధోరణిని అవలంబిస్తామని, బాహ్య ఒత్తిళ్ల నుంచి ఆర్థిక వ్యవస్థను కాపాడుకుంటూ దేశీయ డిమాండ్‌కు మద్దతు ఇస్తామని ఆర్బీఐ స్పష్టం చేసింది. భవిష్యత్తులో పరిస్థితులను బట్టి అవసరమైతే మరిన్ని కోతలకు అవకాశం ఉందని సంకేతాలిచ్చింది.

## సబితా ఇంద్రారెడ్డికి రేవంత్ రెడ్డి

# వెంటనే క్షమాపణలు చెప్పాలి

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ ఒక మహిళా శాసనసభ్యురాలి పట్ల ఇంత దారుణంగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. సాక్షాత్తు ఒక మంత్రి సమక్షంలో సబితపై కాంగ్రెస్ నేతలు గూండాల మాదిరి వ్యవహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతుంటే... పోలీసులు వారితో కలిసి సబితపై దౌర్జన్యానికి పాల్పడటం దారుణమని అన్నారు. సబిత పట్ల అమర్యాదగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హోంమంత్రిగా కూడా ఉన్న రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని అన్నారు. రౌడీ మూకల దాడులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదని చెప్పారు. ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని అన్నారు.

# కేసీఆర్ చెప్పినట్టుగానే జాగృతి ముందుకెళ్లింది

హైదరాబాద్: బీసీల కోసం జాగృతి తరపున అనేక పోరాటాలు నిర్వహించబోతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, వనరులు, సాంస్కృతిక వైరుధ్య పరిరక్షణ కోసం ఏర్పాటైనదే జాగృతి అని చెప్పారు. తెలంగాణ సమయంలో కేసీఆర్ చెప్పినట్టుగా జాగృతి ముందుకెళ్లిందని తెలిపారు. జయశంకర్ సార్ ఆలోచనలను తు.చ. తప్పకుండా పాటించామని చెప్పారు. జూబ్లీహిల్స్ లోని కార్యాలయంలో జాగృతి ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీసీలను కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు మోసం చేస్తున్నాయని కవిత అన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ధర్నాపై విమర్శలు గుప్పించారు. ఈ ధర్నా వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. రాష్ట్రపతి అపాయింట్ మెంట్ తీసుకుని అఖిలపక్షాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అన్ని పార్టీల నేతలకు ప్రభుత్వం లేఖలు రాయాలని చెప్పారు. ఈ నెల 15లోపు జాగృతి నూతన కమిటీల ఏర్పాటు ఉంటుందని కవిత తెలిపారు. జాగృతిలోకి వచ్చేందుకు ఎంతో మంది రెడీగా ఉన్నారని... తమకు అన్ని వర్గాల మద్దతు ఉందని చెప్పారు.

# ఏపీ మహిళలకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలోని మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారు. ఈ నెల 15వ తేదీన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ పథకం ప్రారంభ కార్యక్రమంలో మంత్రులంతా పాల్గొనాలని ఆదేశించారు. ఉచిత బస్సు కార్యక్రమాన్ని ప్రారంభించకముందే... ఆటో డ్రైవర్లతో మాట్లాడాలని ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. ఆయన సూచనను మెచ్చుకున్న చంద్రబాబు... ఆటో డ్రైవర్లతో మాట్లాడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేబినెట్ భేటీ అనంతరం రాజకీయాంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు పలు అంశాలపై మాట్లాడారు. జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడిందని చంద్రబాబు అన్నారు. ఏపీపై పోయిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు ఎంతో కష్టపడాల్సి వచ్చిందని చెప్పారు. పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం అంత తేలికగా అంగీకరించలేదని తెలిపారు. వైసీపీ హయాంలో సింగపూర్ కు వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారని మండిపడ్డారు. మరోవైపు నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనిపై చంద్రబాబు మాట్లాడుతూ.... కల్లుగీత కార్మికులకు కేటాయించిన బార్లకు బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు.

# బీసీ బిల్లును ఆమోదించే వరకూ మా పోరాటం

ఢిల్లీ: దేశానికి ఆదర్శంగా నిలిచేలా తెలంగాణలో కులగణన జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా కులగణన జరగాలని భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని గుర్తు చేశారు. దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరుగుతున్న బీసీ ధర్నాలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. "రాహుల్ గాంధీ ఆశయం మేరకు మేం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు తెచ్చాం. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించాం. అసెంబ్లీ పంపిన బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం పంపిన బిల్లును ఆమోదించాలని రాష్ట్రపతిని కోరుతున్నాం. రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని అపాయింట్‌మెంట్ కోరాం. ఇప్పటి వరకూ రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దొరకలేదు. మాకు అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై మోదీ ఒత్తిడి చేశారని మా అనుమానం. బిల్లును ఆమోదించే వరకూ మా పోరాటం కొనసాగుతోంది." అని రేవంత్ స్పష్టం చేశారు.

## మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?

# మిమ్మల్ని గద్దె దించాలా?

మొదటి పేజి తరువాయి

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న బీసీ ధర్నాలో ప్రసంగిస్తూ రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అసెంబ్లీ పంపిన బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్నాయని రేవంత్ అన్నారు. రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు ఆమె అపాయింట్‌మెంట్ కోరామని... అయితే, రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దొరకలేదని చెప్పారు. తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై ప్రధాని మోదీ ఒత్తిడి తెచ్చారనేది తమ అనుమానమని అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. రిజర్వేషన్ బిల్లుకు మోదీ మద్దతు ఇవ్వకపోతే... మోదీని గద్దె దించి, రాహుల్ ను ప్రధాని చేసుకుని... బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటామని అన్నారు.

# చైనా పర్యటనకు ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు..

చైనాలో పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతేడాది కజాన్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో జిన్‌పింగ్‌తో మోదీ భేటీ అయిన విషయం తెలిసిందే. తొలిసారిగా 2015లో బీజింగ్‌కు వెళ్లిన భారత ప్రధాని.. ఇప్పటివరకు ఐదుసార్లు ఆ దేశంలో పర్యటించారు. 2019లో చివరిసారిగా చైనాలో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరిగ్గా ఇటీవలే కొంత పురోగతి కనిపిస్తోంది. చైనాలో ఈ ఏడాది జూన్‌లో జరిగిన 'షాంఘై సహకార సంస్థ' సభ్యదేశాల రక్షణ మంత్రుల సదస్సులో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం, పహల్గాం ముష్కర దాడులను ప్రస్తావించకపోవడంపై తీవ్రంగా పరిగణించిన భారత్.. ఉమ్మడి ప్రకటనపై సంతకం చేసేందుకు నిరాకరించింది. దీంతో ఎలాంటి ఉమ్మడి ప్రకటన లేకుండానే నాటి చర్చలు ముగిశాయి. అనంతరం జులైలో జరిగిన విదేశాంగ మంత్రుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొన్న సంగతి తెలిసిందే. మరోవైపు భారత్‌పై సుంకాలు విధించిన ట్రంప్.. రష్యాతో ముడిచమురు కొనుగోలును తీవ్రంగా వ్యతిరేకిన్నారు.

## నేతన్నల సంక్షేమానికి మంత్రి

# నారా లోకేశ్ కృషి అభినందనీయం

మొదటి పేజి తరువాయి

"గత ఎన్నికల్లో ఓడిపోయినా మంగళగిరిని వీడకుండా, ఇక్కడి నేతన్నల కోసం లోకేశ్ నిరంతరం శ్రమించారు. ప్రతిపక్షంలో ఉండగానే 873 మందికి అత్యాధునిక రాట్నాలు అందించారు. 20 మగ్గాలతో వీవర్‌శాల ఏర్పాటు చేసి, 3,000 కుటుంబాలకు అండగా నిలవడం పేదల పట్ల, చేనేతల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనం. ఒకప్పుడు 5,000 ఓట్ల తేడాతో ఓడిన చోటే, ఈసారి 91 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలవడం ఆయన సేవకు ప్రజలు ఇచ్చిన తీర్పు" అని చంద్రబాబు కొనియాడారు.

### నేతన్నలపై చంద్రబాబు వరాల జల్లు

ఈ సందర్భంగా రాష్ట్రంలోని చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల హామీలను నెరవేరుస్తూ, ప్రతి చేనేత కుటుంబానికి 'నేతన్న భరోసా' పథకం కింద ఏటా రూ.25,000 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. అంతేకాకుండా, ఈ నెల నుంచే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 93 వేల చేనేత, 50 వేల మరమగ్గాల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, దీనివల్ల ప్రభుత్వంపై ఏటా రూ.190 కోట్ల అదనపు భారం పడుతుందని వివరించారు.

### జీఎస్టీ రీయింబర్స్‌మెంట్



చేనేత ఉత్పత్తులపై విధిస్తున్న 5 శాతం జీఎస్టీని ప్రభుత్వమే రీయింబర్స్ చేస్తుందని, దీనికోసం ఏటా రూ.15 కోట్లు కేటాయిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. రూ.5 కోట్లతో పొదుపు నిధి (థ్రిఫ్ట్ ఫండ్) ఏర్పాటు చేసి 5,386 మంది కళాకారులకు ప్రయోజనం కల్పిస్తామన్నారు. చేనేత హక్కుల కోసం పోరాడిన యోధుడు ప్రగడ కోటయ్య జయంతిని ఇకపై అధికారికంగా నిర్వహిస్తామని, విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిపై ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

### బీసీలకు అండగా ఉంటాం

బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. నాయి బ్రాహ్మణుల సెలూన్లకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని, దీని ద్వారా 40 వేల కుటుంబాలకు మేలు జరుగుతుందని ప్రకటించారు. త్వరలోనే 'ఆదరణ-3' పథకాన్ని ప్రారంభిస్తామని, గీత కార్మికులకు, వడ్డెరలకు, మత్స్యకారులకు, యాదవులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో బీసీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వారి బెదిరింపులకు లొంగకుండా కూటమికి అండగా నిలిచిన బీసీల సంక్షేమానికి తన చివరి శ్వాస వరకు పనిచేస్తానని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## భారత్ లాంటి బలమైన మిత్రుడితో

# బంధం తెంచుకోవద్దు: నిక్కీ హేలీ



ఢిల్లీ: భారత్ లాంటి బలమైన మిత్రుడితో బంధాన్ని తెంచుకోవద్దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు నిక్కీ హేలీ హితవు పలికారు. భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ సౌత్ కరోలినా రాష్ట్రానికి గవర్నర్ గా సేవలందించారు. రిపబ్లికన్ నేత అయిన హేలీ.. గతేడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో పోటీ కోసం ప్రయత్నించారు. అయితే, చివరకు బరిలో నుంచి తప్పుకొని ట్రంప్ కు మద్దతిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ యుద్ధానికి పరోక్షంగా సాయపడుతోందంటూ భారత్ పై ట్రంప్ అక్కసు వెళ్లగక్కుతున్నారు. చమురు కొనుగోళ్లు ఆపకుంటే భారీ మొత్తంలో టారిఫ్ లు విధిస్తానని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నిక్కి హేలీ స్పందిస్తూ.. భారత్ లాంటి బలమైన మిత్రుడితో విభేదాలు వద్దని ట్రంప్ కు హితవు పలికారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలలో భారత్ కంటే చైనానే ముందు ఉంటుందని గుర్తుచేశారు. అలాంటి చైనాపై విధించిన టారిఫ్ లకు 90 రోజుల విరామం ప్రకటించిన ట్రంప్.. భారత్ పై మాత్రం టారిఫ్ ల మీద టారిఫ్ లు విధిస్తాననడం సరికాదని హేలీ అభిప్రాయపడ్డారు. 'రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయకూడదు కానీ, చైనా చేయొచ్చా?' అంటూ హేలీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

# పాకిస్థాన్, చైనాలపై జెలెన్‌స్కీ సంచలన ఆరోపణలు

ఉక్రెయిన్: ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరపున చైనా, పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాలకు చెందిన కిరాయి సైనికులు పోరాడుతున్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ సంచలన ఆరోపణలు చేశారు. రష్యా పక్షాన పోరాడుతున్న ఈ విదేశీ కిరాయి మూకలకు తగిన విధంగా బదులిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. జెలెన్‌స్కీ కీలకమైన వోవ్‌చాన్స్క్ యుద్ధ క్షేత్రంలో పర్యటించి, అక్కడి సైనికులతో సమావేశమయ్యారు. ఈ పర్యటన అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియా వేదికగా ఈ వివరాలు వెల్లడించారు. "వోవ్‌చాన్స్క్ ప్రాంతంలో దేశాన్ని రక్షిస్తున్న మన సైనికులను కలిశాను. యుద్ధ క్షేత్రంలోని పరిస్థితులు, రక్షణ వ్యూహాలపై కమాండర్లతో చర్చించాను. ఈ సందర్భంగా, రష్యా పక్షాన చైనా, పాకిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌తో పాటు కొన్ని ఆఫ్రికా దేశాలకు చెందిన కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్లు మా సైనికులు నివేదించారు. దీనిపై మేము తప్పకుండా స్పందిస్తాం" అని ఆయన పేర్కొన్నారు. దేశం కోసం పోరాడుతున్న సైనికులకు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపి, వారికి ప్రభుత్వ అవార్డులను ప్రదానం చేశారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ యుద్ధభూమిలో పోరు తీవ్రంగా కొనసాగుతోంది. ఆగస్టు 5న ఒక్కరోజే రష్యా, ఉక్రెయిన్ దళాల మధ్య 143 సార్లు భీకర ఘర్షణలు జరిగినట్లు ఉక్రెయిన్ సాయుధ దళాల జనరల్ తెలిపారు. ముఖ్యంగా పోక్రోవ్స్క్ సెక్టార్‌లో అత్యంత తీవ్రమైన దాడులు జరిగినట్లు ఆగస్టు 6న ఉదయం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. గత 24 గంటల్లో రష్యా దళాలు రెండు క్షిపణి దాడులు, 107 వైమానిక దాడులు చేశాయని, ఉక్రెయిన్ సైనిక స్థావరాలు, జనావాసాలపై 147 గైడెడ్ బాంబులను ప్రయోగించాయని ఆ నివేదిక వివరించింది.

# ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?

మొదటి పేజి తరువాయి



బీసీ ముసుగులో ముస్లింలకు 100శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరవైందని ఎద్దేవా చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని స్పష్టం చేశారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎప్పుడైనా బీసీని ప్రధాని చేశారా అని ప్రశ్నించారు. ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? చెప్పాలన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో, నామినేటెడ్ పదవులను ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా అన్నారు. ఎంతమంది బీసీలకు ఎంపీ సీట్లు ఇచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నించారు. మీరా.. బీసీల గురించి మాకు నీతులు చెప్పేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత భాజపాదేనన్నారు. 27 మంది బీసీ కేంద్ర మంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత భాజపాకే దక్కుతుందన్నారు. కేంద్రంపై నెపం మోపి బీసీ రిజర్వేషన్ల నుంచి తప్పుకోవాలనుకుంటున్న కాంగ్రెస్.. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కనుమరుగవడం తథ్యమని హెచ్చరించారు.

# మోదీ కోసం చేతితో రాఖీ తయారుచేసిన పాకిస్థాన్ సోదరి.. ఆహ్వానం కోసం ఎదురుచూపు

ఢిల్లీ: ప్రతి సంవత్సరం రక్షా బంధన్ రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాఖీ కట్టే కమర్ మొహ్సిన్ షేక్ ఈ ఏడాది చేతితో తయారు చేసిన రెండు ప్రత్యేక రాఖీలను సిద్ధం చేసి, ప్రధాని కార్యాలయం నుంచి ఆహ్వానం కోసం ఎదురుచూస్తున్నారు. పాకిస్థాన్‌లోని కరాచీలో జన్మించిన కమర్ మొహ్సిన్ షేక్ 1981లో వివాహం తర్వాత భారతదేశానికి వచ్చారు. గత 30 సంవత్సరాలకు పైగా ఆమె మోదీకి రాఖీ కడుతున్నారు. ఈ సంవత్సరం ఆమె ఓం, వినాయకుడి బొమ్మలతో రెండు రాఖీలు తయారు చేశారు. తాను ఎప్పుడూ మార్కెట్‌లో రాఖీలు కొననని, ప్రతి సంవత్సరం ఇంట్లోనే స్వయంగా తయారు చేసి, వాటిలో ఒకదాన్ని ప్రధాని మోదీ చేతికి కట్టడానికి ఎంపిక చేస్తానని ఆమె తెలిపారు.

### మూడు దశాబ్దాల అనుబంధం

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్)లో మోదీ వలంటీర్‌గా ఉన్నప్పుడు ఆయనను మొదటిసారి కలుసుకున్నప్పటి జ్ఞాపకాలను కమర్ షేక్ పంచుకున్నారు. అప్పట్లో మోదీ ఆమెను పలకరించడం, ఆ చిన్న సంభాషణతోనే వారిద్దరి మధ్య ఒక సోదర బంధం మొదలయ్యిందని, అది మూడు దశాబ్దాలుగా కొనసాగుతోందని ఆమె చెప్పారు. అప్పటి నుంచి ఆమె ప్రతి సంవత్సరం మోదీ చేతికి రాఖీ కడుతున్నారు. ఒకసారి ఆమె మోదీ గుజరాత్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుని ప్రార్థించగా, అది నిజమైంది. ఆ తర్వాత మోదీ ఆమెను తదుపరి దీవెన ఏమిటని అడిగినప్పుడు.. భారతదేశానికి ప్రధానమంత్రి కావాలని కోరుకున్నానని, తన కోరిక ఇప్పుడు నెరవేరిందని, మోదీ ప్రస్తుతం మూడవసారి ప్రధానిగా ఉన్నారని కమర్ గుర్తు చేసుకున్నారు. గత సంవత్సరం రక్షా బంధన్‌కి ఢిల్లీకి వెళ్లడం షేక్‌కు సాధ్యం కాలేదు. కానీ ఈ సంవత్సరం ప్రధాని



కార్యాలయం నుంచి ఆహ్వానం వస్తుందని, మళ్లీ ప్రధానిని కలవాలని ఆమె ఆశిస్తున్నారు. తన భర్తతో కలిసి ప్రయాణించి, తన చేతితో తయారు చేసిన రాఖీని ప్రధాని చేతికి కట్టి, ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలని ఆమె అనుకుంటున్నారు. ఈ పండుగ కోసం సిద్ధమవుతూ ప్రధాని ఆరోగ్యం బాగుండాలని, దేశానికి సేవలు కొనసాగించాలని తాను ప్రార్థిస్తున్నానని ఆమె తెలిపారు. ఆయన నాలుగోసారి కూడా అధికారంలోకి రావాలని కోరుకుంటున్నానని చెప్పారు.

# చేనేతలకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్




అమరావతి: చేనేతలకు ఏపీ సర్కార్ శుభవార్త తెలిపింది. చేనేత రంగానికి ఊతమిచ్చేలా, నేతన్నలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. చేనేత శాఖపై రాష్ట్ర సచివాలయంలో నిన్న సీఎం సమీక్ష నిర్వహించారు. చేనేత కార్మికులను ఏ విధంగా ఆదుకోవాలనే అంశంపై చర్చించారు. వ్యవసాయం తర్వాత చేనేతే అత్యంత కీలకమైన రంగమని, దీని మీద ఆధారపడిన వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. ఈ మేరకు ఇటీవల జమ్మలమడుగు పర్యటనలో ఓ చేనేత కుటుంబ సభ్యులతో మాట్లాడిన సమయంలో తన దృష్టికి వచ్చిన అంశాలను సమీక్షలో చంద్రబాబు ప్రస్తావించారు. మగ్గాలకు 200 యూనిట్లు, అలాగే పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందివ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. అలాగే చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఈ సమీక్షలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించాలని నిర్ణయించింది. చేనేత వస్త్రాలపై విధిస్తున్న జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి చెల్లించనుంది. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేలా ఈ సమీక్షలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. తాజా నిర్ణయాలతో చేనేత రంగం పుంజుకుంటుందని, తక్కువ ధరల్లో చేనేత వస్త్రాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు. దీని వల్ల చేనేత వస్త్రాలకు విక్రయాలు పెరిగి నేతన్నలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. చేనేత కార్మికుల కోసం రూ. 5 కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ (పొదుపు నిధి) ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఈ నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం నుంచి ఈ నిర్ణయాలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో చేనేత శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై

# భారత్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక



ఢిల్లీ: రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అదే సమయంలో తమ దేశం రష్యా నుంచి చేస్తున్న దిగుమతులపై మాత్రం ఆశ్చర్యకరమైన సమాధానం ఇచ్చారు. రష్యా నుంచి అమెరికా కూడా యురేనియం, ఎరువులు వంటివి కొనుగోలు చేస్తోందన్న భారత్ వాదనపై స్పందిస్తూ, "ఆ విషయం గురించి నాకు ఏమీ తెలియదు. దానిపై నేను ఒకసారి చెక్ చేయాలి" అని బదులిచ్చారు. ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని, లేదంటే భారత ఉత్పత్తులపై భారీగా టారిఫ్‌లు (సుంకాలు) పెంచుతామని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. "రాబోయే 24 గంటల్లోనే ఈ నిర్ణయం తీసుకోవచ్చు" అని ఆయన వ్యాఖ్యానించడం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచింది. రష్యా యుద్ధానికి భారత్ పరోక్షంగా నిధులు సమకూరుస్తోందని ఆయన ఆరోపించారు. అయితే, ట్రంప్ హెచ్చరికలపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. అమెరికా, ఐరోపా దేశాల ద్వంద్వ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టింది. ఒకవైపు భారత్‌ను విమర్శిస్తూనే, మరోవైపు అమెరికా స్వయంగా రష్యా నుంచి యురేనియం హెక్సాఫ్లోరైడ్, పల్లాడియం, ఎరువులు, రసాయనాలు వంటి కీలక ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోందని భారత్ ఎత్తి చూపింది. ఈ నేపథ్యంలోనే ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ పైవిధంగా స్పందించారు. తమ దేశ జాతీయ ప్రయోజనాలు, ఆర్థిక భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఉక్రెయిన్ సంక్షోభం తర్వాత పాశ్చాత్య దేశాలు విధించిన ఆంక్షల కారణంగానే తాము రష్యా నుంచి చమురు కొనాల్సి వస్తోందని గుర్తు చేసింది. ప్రపంచ ఇంధన మార్కెట్లను స్థిరీకరించేందుకు తొలుత అమెరికాయే తమను ప్రోత్సహించిందని కూడా భారత్ వాదించింది. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణల నడుమ ట్రంప్ వ్యాఖ్యలు వాణిజ్యం, ఇంధన భద్రత, భౌగోళిక రాజకీయాల మధ్య ఉన్న సంక్లిష్టతను మరోసారి వెలుగులోకి తెచ్చాయి.

# ఘనంగా మహాసంపర్క్ అభియాన్



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని పొత్తురు,నర్సక్క పేట గ్రామములో గురువారం ఇల్లు ఇల్లు తిరుగుతూ బిజెపి ప్రభుత్వం నరేంద్రమోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి బిజెపి కార్యకర్తలు వివరించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల తయారీలో భాగంగా మహాసంపర్క్ అభియాన్ ఇంటి ఇంటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకే పట్టం కట్టాలని అభ్యర్థించడం జరిగింది.కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజల మద్దతు కోరుతూ 9240015366 నంబర్ కి మిస్ కాల్ ఇప్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, మండల ఉపాధ్యక్షులు చిమ్మరగొట్టు శ్రీనివాస్,గుంటి మహేష్, బూత్ అధ్యక్షులు చక్రాల కార్తీక్ ,చక్రాల రమేష్, దూది సుధీర్,కార్యకర్తలు, పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలంలోని రేపాక గ్రామంలోని ఎస్సి అంగన్ వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్ వాడి టీచర్ మీసాల హంసలీల మాట్లాడుతూ బిడ్డకు తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమైనవని అందుకే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.డబ్బా పాలు వాడేవారు కొంచెం జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తల్లులకు, బాలింతలకు, గర్భవతులకు తల్లి పాల విశిష్టత గూర్చి అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ తో పాటు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు స్రవంతి, ఆయా అంజలి,తల్లులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# ఆదర్శ మోడల్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు







**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు రక్షాబంధన్ సందర్భంగా గణపురం గ్రామానికి చెందిన మాదాసు మొగిలి, యోగ గురువు కుమార్, కండే రవి పాల్గొని విద్యార్థులకు రక్షాబంధన్ యొక్క విశిష్టతను తెలుపుతూ సోదరి భావం తో పాటు దేశభక్తి, సాంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించుకొని నేటి సమాజంలో విద్యార్థిని, విద్యార్థులు ఏ విధంగా ఉండాలో వివరించారు. ఈ సందర్భంగా రాఖీలు ఒకరికి ఒకరు కట్టించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రక్షాబంధన్



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో నీకు నేను రక్షా నాకు నువ్వు రక్షా అని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఒకరికొకరు రాఖీ కట్టుకోవడం జరిగింది,అని ఈ వేడుకలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.గాంధారి ఉన్నత పాఠశాలలో వృక్షబంధన్ కార్యక్రమం

# గాంధారి ఉన్నత పాఠశాలలో వృక్షబంధన్ కార్యక్రమం



**అక్షరవిజేత,గాంధారి :** రక్షాబంధన్ సందర్భంగా గాంధారి ఉన్నత పాఠశాలలో సమస్త జీవకోటి మనుగడకు ప్రాణాధారమైన వృక్షాల ప్రాముఖ్యతను చాటుతూ వృక్ష బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు పర్యావరణ హితమైన పదార్థాలతో రాఖీలను తయారుచేసి వాటిపై పర్యావరణ సంరక్షణ నినాదాలు ప్రదర్శించారు నేను నీకు రక్షా, నువ్వు నాకు రక్షా, మనం ప్రకృతికి రక్ష అంటూ వృక్షాలకు రాఖీలు కట్టారు అడవులు భూమికి ఊపిరితిత్తులవంటివని వాటిని సంరక్షించినప్పుడే జీవులు మనుగడ సాగిస్తాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని జీవశాస్త్రం ఉపాధ్యాయులు శంకర్ గౌడ్ శరణ్య తెలిపారు. వృక్షబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థులు సైన్స్ ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు. రాజపండిత్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేష్ ,వనజ ,శ్రదేవి, బాల్ రెడ్డి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# ప్రతి ఊరిలో తల్లి పాల వారోత్సవాలు



**అక్షరవిజేత,గాంధారి :** మండల కేంద్రంలోని తిప్పారం తాండ గ్రామపంచాయతీలో గల అంగన్వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల ఆవశ్యకతపై తల్లులందరికీ అవగాహన కల్పించడం జరిగింది. పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు తల్లిపాలే అవశ్యకతని బిడ్డ ఎదగడానికి, ఆరోగ్యంగా ఉండడానికి తల్లిపాలు అమృతం లాగా ఉపయోగపడుతుందనీ అంగన్వాడీ టీచర్ శారద తెలిపారు. ఆరు నెలల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించాలి. చనువు పాలు ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ చనువు పాలు తల్లి బిడ్డల మధ్య అనుబంధాన్ని పెంచుతుంది. బిడ్డ పెరుగుదలకు చనువు పాలు సరియైన పోషకాహారాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సింధు, పి ఎ సి ఎస్ డైరెక్టర్ బిషన్ నాయక్ మరియు తల్లులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆకస్మిక తనిఖీ







జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పీఏసీఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా ఎంత ధరకు విక్రయిస్తున్నారో రైతులను వివరాలు అడిగితెలుసుకున్నారు. ఎరువులనిల్వ వివరాలు పరిశీలించి ఎరువుల విక్రయ నిర్వహణ ను తనిఖీ చేశారు. పట్టాలు లేని రైతులకు ఆధార్ కార్డ్ నంబర్ నమోదు చేస్తూ ఎరువులు ఇవ్వాలని సూచించారు.ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన పడొద్దని, అవసరం మేర కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కూడా పరిశీలించి వైద్యసౌకర్యాలు. ఔషధాల నిల్వలు,రోగులకు ఇచ్చే సేవల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు నాణ్యత పాటించాలని సూచించారు. ఎలాంటి వ్యాధులకు చికిత్స కు వస్తున్నారని వైద్యాధికారి ని అడిగి తెలుసుకున్నారు.జ్వరం ప్రబలిన ప్రాంతంలో వైద్య కేంద్రాలు నిర్వహించాలని, ఇంటింటి సర్వే నిర్వహించి వైద్య సేవలుఅందించాలనిసూచించారు.ఈ సందర్భంగా ల్యాబ్, మందుల గది,జనరల్ వార్డులను పరిశీలించారు.ప్రహరి గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, వ్యవసాయ శాఖ ఏఓ ఐలయ్య, వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన శంభీపూర్ క్రిష్ణ



**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.4,16,500/- సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 12 చెక్కులను లబ్ధిదారులు అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ బుచ్చి రెడ్డి, కొర్ర శంకర్ నాయక్, సాయి యాదవ్, సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, సీనియర్ నాయకులు పాల్వనూరి దర్శన్ రెడ్డి, ఆకుల బాబు, మల్లేష్, సాయి ముదిరాజ్, నిజాంపేట్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్ మరియు నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కీ.,శే చీకటిమర్ల విశ్వనాధం గుప్తా సేవలు మరవలేనివి

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ పట్టణానికి చీకటిమర్ల విశ్వనాధం గుప్తా చేసిన సేవలు మరవలేనివని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.గురువారం వికారాబాద్ పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ చీకటిమర్ల విశ్వనాధం గుప్తా ప్రథమ వర్ధంతి సంస్మరణ సభను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ద సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ప్రథమ వర్ధంతి సందర్భంగా చీకటిమర్ల విశ్వనాధం గుప్తా చిత్రపటానికి పులామాల వేసి నివాళ్ళులర్పించారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ,ఒక మనిషి ఎన్ని రోజులు బ్రతికమన్నది గొప్ప కాదని,వారు చేసిన మంచి ప్రజలకు గుర్తు ఉంటుందన్నారు. వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ గా ఆయన చేసిన సేవలు మరో 20 సంవత్సరాలు పట్టణ ప్రజలు గుర్తు ఉంటుందన్నారు.తన ప్రాంతానికి మేలు చేయాలనే లక్ష్యంతో ఆయన పని చేశారని అన్నారు. పేద విద్యార్థులకు విద్యను అందించాలనే ఉద్దేశంతో సరస్వతి శిశు మందిర్,ఎస్ఏపి కళాశాల ఏర్పాటులో ఆయన కృషి ఉందన్నారు.శివరాం నగర్ లోని కాలనీ ప్రజలకు పక్క ఇండ్లు కట్టించారని తెలిపారు.విలువలు, క్రమ శిక్షణతో కూడిన నాయకుల్లో విశ్వనాదం గుప్తా ముందు వరుసలో ఉంటారని ,నేటి యువత ఆయన అడుగు జాడల్లో నడుచుకోవాలని సూచించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ,రెడ్యా నాయక్,కిషన్ నాయక్,చందర్ నాయక్,గాయత్రి లక్ష్మణ్,రాం చందర్ రెడ్డి,సురేష్,మాన్ సింగ్,భాస్కర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,అనంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పీ.హెచ్.సీల ద్వారా అన్ని రకాల వైద్య సేవలు అందించాలి









కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

డొంకేశ్వర్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్

ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియా సందర్శన

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వైద్యాధికారులకు సూచించారు. సాధారణ చికిత్సలతో పాటు గర్భిణీలకు స్థానికంగానే సుఖ ప్రసవాలు (కాన్పులు) కూడా చేయాలని అన్నారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలో కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, సహకార సంఘం ఎరువుల గోడౌన్, ఎంపీడీఓ కార్యాలయాలను సందర్శించారు. ముందుగా, పీ.హెచ్.సీని తనిఖీ చేసిన కలెక్టర్, ఓపీ రిజిస్టర్, సిబ్బంది హాజరును పరిశీలించారు. పీ.హెచ్.సీ తో పాటు దీని పరిధిలోని ఆరు హెల్త్ సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సేకరించిన బ్లడ్ శాంపిల్స్ ను డీ.హబ్ కు పంపిస్తున్న తీరును పరిశీలించారు. వ్యాక్సినేషన్, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల అమలు, ఏ.ఎన్.సీ చెకప్ లు, గ్రామాలలో ఆరోగ్య శిబిరాల నిర్వహణ తదితర కార్యక్రమాల అమలు గురించి ఆరా తీశారు. సుశిక్షితులైన స్టాఫ్ నర్స్ ఉన్నప్పటికీ స్థానికంగా కాన్పులు ఎందుకు చేయడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రతీ నెల కనీసం రెండు కాన్పులు స్థానికంగా జరిగేలా కృషి చేయాలని, గర్భిణీలకు స్థానిక పీ.హెచ్.సీలో డెలివరీ చేసే సదుపాయం అందుబాటులో ఉందని ఏ.ఎన్.ఎంలు, ఆశాల ద్వారా వివిధ సమావేశాలలో మహిళలకు అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శుభాంకర్ కు సూచించారు. నార్మల్ డెలివరీలతో పాటు, అన్ని రకాల వైద్య సేవలు పీ.హెచ్.సీల ద్వారా అందినప్పుడే ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం పెంపొందుతుందని అన్నారు. కాగా, పీ.హెచ్.సీ పనితీరు చక్కగా ఉందని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, సాబేర బేగంలను ఆదేశించారు. విద్యార్థులు ముఖ హాజరు నమోదును పరిశీలించగా, పలువురు విద్యార్థులు హాజరును ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయకపోవడాన్ని గమనించారు. ఎం.ఈ.ఓ రామకృష్ణను ఫోన్ ద్వారా ఈ విషయమై కలెక్టర్ ప్రశ్నించారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానం అమలును ఎందుకు పర్యవేక్షించడం లేదని ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా సాంకేతిక ఇబ్బంది ఉంటే, సంబంధిత విభాగం వారిని సంప్రదించి పరిష్కరించుకోవాలని, బహుళ ప్రయోజనాలను ఆశిస్తూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ హాజరు విధానం నూటికి నూరు శాతం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఊరు %-% మన బడి కింద నూతనంగా నిర్మించిన తరగతి గదుల గోడలపై పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. ఇంకనూ ఏమైనా సదుపాయాలు అవసరం ఉంటే, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు అందుబాటులో ఉన్న క్రీడా పరికరాల గురించి ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ సహకార సంఘం ఎరువుల సేల్ పాయింట్ ను సందర్శించి, అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక అధికారులతో సమీక్ష జరిపారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియా సందర్శన చిన్నయానాం శివారులోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ఏరియాను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి పర్యాటకులు ఈ ప్రదేశానికి వస్తుండడాన్ని గమనించిన కలెక్టర్, ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ డీ.ఈ రవికి సూచించారు. బ్యాక్ వాటర్ ఏరియాలో నిలువ ఉన్న నీటిమట్టం, గోదావరి ప్రవాహాన్ని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు కురిసి, ఎగువన గల మహారాష్ట్ర నుండి గోదావరికి వరద ప్రవాహం పెరిగిన సమయాలలో గోదావరి తీర ప్రదేశాలకు ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. పరీవాహక ప్రాంతాల ప్రజలను కూడా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. బ్యాక్ వాటర్ ఏరియాను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దే ప్రతిపాదనల గురించి అడిగి తెలుసుకుని, అందుకు అనుకూలంగా ఉన్న పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శ్రీరాంసాగర్ పరీవాహక ప్రాంతంతో పాటు నదులు, వాగుల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ప్రజలకు సూచించారు. అవసరం అయితే తప్ప ఇళ్ల బయటకు ఎవరూ రాకూడదని హితవు పలికారు. చేపల వేట, ఈత సరదా కోసం చెరువులు, కాల్వలు, కుంటలు, ఇతర జలాశయాల వద్దకు వెళ్లకూడదని సూచించారు. ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, తక్షణ పర్యవేక్షణ చేపట్టాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా ప్రమాదం ఎదురైనా, లేక అత్యవసర పరిస్థితులు ఏర్పడి సహాయక చర్యలు అవసరమైన పక్షంలో కలెక్టరేట్ లో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08462 - 220183 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని సూచించారు.

# కుషాయిగూడ లో గోగిఖర్ శివకుమార్ ఆధ్వర్యంలో బాలాజీ మెడికల్ షాపు గ్రాండ్ ఓపెనింగ్

ముఖ్య అతిథి హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ నాయకులు తదితరులు..




**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని పాత కూరగాయల మార్కెట్ సమీపంలో బాలాజీ మెడికల్స్ షాపును ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.షాపు యజమాని సుజాత ని అభినందిస్తూ, మంచి సేవలతో ప్రజలకు అందుబాటులో ఉండాలనిఆకాంక్షించారు.ఈకార్యక్రమంలోనాచారం కార్పొరేటర్ సైజన్ శేఖర్ ,కాప్రా డివిజన్ టిఆర్ఎస్ యువ నాయకుడు గోగికార్ శివకుమార్ , డివిజన్-2కు చెందిన ప్రముఖ టిఆర్ఎస్ నాయకులుమైపాల్ రెడ్డి , కుమారస్వామి , రహీం , మురళి పంతులు ,ఆనంద్ , గోలిశీను ,గోవర్ధన్చారి ,సదాశివాచారి ,బద్రుద్దీన్ , మహేష్ గౌడ్ , రేగళ్ల సతీష్ రెడ్డి ,మల్లారెడ్డి , జయకృష్ణ , సంపత్ , కొండల్ గౌడ్ హాజరై అభినందనలు తెలిపారు.సుజాత కి కొత్త వ్యాపారానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నాం.

# డిక్లరేషన్ బీసీల పేరుతో డెసిషన్ మైనారిటీల కోసం

### బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** డిక్లరేషన్ బీసీల పేరుతో డెసిషన్ మైనారిటీల కోసం అని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి విమర్శించారు. బీజేపీ జిల్లా కార్యాలయం లో గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమే బీజేపీ లక్ష్యమన్నారు. సామాజిక న్యాయం బీజేపీ తోనే సాధ్యమని, బీసీలకు న్యాయం చేసింది బీజేపీ మాత్రమేనని బీసీ ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ప్రసుత రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము లాంటి సామాన్యులను గౌరవ స్థానాలకు చేర్చిన ఘనత బీజేపీదేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ఇచ్చి,మైనారిటీ రిజర్వేషన్ అమలు చేయడం మోసం కాదు అంటే మరేంటి అని, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీల కోసం ఏ పని చేశారో ఒక్కటైనా చెప్పగలరా అని, బీసీ ఓటుతో గెలిచి మైనారిటీ వర్గాలకే పదవులు ఇచ్చారని ఆరోపించారు. బీజేపీ బీసీలకు గౌరవం, అవకాశాలు, భవిష్యత్తు ఇస్తోందని కాంగ్రెస్ మాయ మాటలు మాత్రమేనని, బీసీలను ఓటు బ్యాంక్‌గానే కాదు,నాయకత్వ శక్తిగా చూస్తుందన్నారు. మోదీ పాలనలో బీసీకి గౌరవం ఉందని, కాంగ్రెస్ పాలనలో మోసం మాత్రమే ఉందని తెలిపారు. బీసీల పేరుతో పిక్నిక్‌లు చేస్తున్న వారిని ప్రజలు ఎప్పటికైనా గమనిస్తారని,బీసీల హక్కుల కోసం పోరాడేది బీజేపీ మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్మూర్ మాజీ మున్సిపల్ చేర్మెన్ కంచెట్టి గంగాధర్,జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,నిమ్మల శ్రీనివాస్,బీజేపీ నాయకులు డాక్టర్ కొండ



ఆశన్న,అమండ్ విజయ్,రాంచందర్,మాస్టర్ శంకర్, సంతోష్ ,ముత్యాలు, నారాయణ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి,జగన్ రెడ్డి,భూపాల్ రెడ్డి,మల్లేష్ గుప్తా,రాదా,మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ సభకు భారీగా తరలి రావాలి



**అక్షర విజేత ఎర్రుపాలెం:** వృద్ధుల వితంతుల వికలాంగుల పెన్షన్ పెంపు సాధనకై ఎనిమిదో తారీఖున మధిరలో మార్కెట్ యార్డు నందు నిర్వహించ తలపెట్టిన భారీ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని నియోజకవర్గ ఇన్చార్జి కూరపాటి ప్రభాకర్ మాదిగ పిలుపునిచ్చారు.ఆలుపెరగని సూర్యుడు, మడం తిప్పని మహనీయుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అందుకొని తొలిసారి మధిర పట్టణానికి విచ్చేయుచున్న శుభ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలకాలని అందులో భాగంగా ఏ హక్కుల సాధనకై సభ నిర్వహిస్తున్నారో దానికై మీరందరూ సన్నద్ధులై ఎర్రుపాలెం మండలం నుంచి వితంతులు,వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు సంఘీభావంతో కలిసి ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. దాని నిమిత్తం ప్రతి మండలంలో మైకుతో ప్రచారం చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు బైకులతో ర్యాలీగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కనకపుడి శ్రీను మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు తోటపల్లి నాగరాజు మాదిగ,పార్శపు ఏనుగు మాదిగ,పల్లె పోగు స్వామి మాదిగ,దోర్నాల ఆంజనేయులు మాదిగ,మేకల రాజా మాదిగ, రాజనత్నం మాదిగ,ఎస్.కె రంజాన్, గట్టుగొండు కిషోర్ మాదిగ, హనుమంతు,నాగరాజు మాదిగ,భద్రం మాదిగ, తాటికొండ వెంకటరత్నం మాదిగ,సైదులు మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# బొంతపల్లి ఆలయం అభివృద్ధి సంపూర్ణ సహకారం







### ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి

### నూతన రాజగోపురం నిర్మాణ పనులకు శంకుస్థాపన

### 142 అడుగులు.. 9 అంతస్తులు.. 8 కోట్ల నలభై లక్షలు

### ఎందుకు భారీ రాజగోపురం నిర్మాణం

**అక్షర విజేత పటాన్చెరు(గుమ్మడిదల) :** రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రంగా పేరొందిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. దేవాలయం ఆవరణలో 8 కోట్ల 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 142 అడుగుల పొడవుతో 9 అంతస్తులతో నిర్మించ తలపెట్టిన రాజ గోపురం పనులకు గురువారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ఘనమైన చరిత్ర కలిగిన బొంతపల్లి దేవస్థానం అభివృద్ధికి గత దశాబ్దికాలంగా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఆలయంలో రాజప్రకారంతోపాటు మూడు రాజగోపాలాలు సైతం నిర్మించడం జరిగిందని తెలిపారు. భక్తులు, దాతల సహకారంతో భవిష్యత్తు తరాలకు ఆలయ ప్రాశస్తిని తెలియజేసేలా రాజ గోపురం నిర్మించబోతున్నట్లు తెలిపారు.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజగోపురం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, ఆలయ చైర్మన్ ప్రతాప రెడ్డి, మాజీ చైర్మన్ భద్రప్ప, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పుర ప్రముఖులు, ఆలయ కమిటీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జల్ జీవన్ మిషన్ స్కీం పర్యవేక్షణ పట్ల శ్రద్ధ వహించాలి






### కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్

### దిశ సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహించాలి

### జల్ జీవన్ మిషన్ పై తెలంగాణ, ఝార?ండ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్.

**అక్షర విజేత ఖమ్మం:** జల్ జీవన్ మిషన్ పథకం క్రింద సృష్టించిన మౌళిక వసతుల కల్పన పనుల పురోగతి నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్ అన్నారు. జల్ జీవన్ మిషన్ పై తెలంగాణ, ఝార?ండ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల కలెక్టర్లతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ పథకాలను పర్యవేక్షించేందుకు డాష్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి సంబంధించిన లాగిన్ వివరాలను జిల్లా కలెక్టర్లు తీసుకుని వారి పరిధిలోని పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. దిశ సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహించి జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ పై సమీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశాల మినెట్స్ కాపీలను ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. త్రాగునీటి సరఫరా సోర్స్ బలోపేతం, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు త్రాగు నీటి సరఫరా వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్, జెడ్పీ సీఈఓ, ఈఈ మిషన్ భగీరథ లాగిన్ క్రియేట్ చేయడం జరిగిందని, గతి శక్తి క్రింద 2,571 కి.మీ. పనులు పూర్తి చేశామని అన్నారు. దిశ సమావేశాలు రెగ్యులర్ గా జరుగుతున్నాయని అన్నారు. త్రాగు నీటి బల్క్ సరఫరా పనులు పూర్తి అయ్యాయని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలో త్రాగు నీటి సరఫరా పనులు కాకపోతే కొత్తగా మంజూరు చేసేందుకు అవకాశం పరిశీలించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీటికి సంబంధించి ఎటువంటి పెండింగ్ పనులు ఉన్నా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఇ శేఖర్ రెడ్డి, ఇఇ పుష్పలత, వాణిశ్రీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకు ప్రభుత్వ సహాయ సహకారం

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిది :** వ్యాపార పరంగా చేనేత కార్మికులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుని ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రభుత్వం ద్వారా అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాలోని చేనేత కార్మికులందరికీ చేనేత దినోత్సవం శుభాకాంక్షలు అందజేసిన జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఉత్తమ చేనేత కార్మికులకు శాలువ, మెమొంటోలతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేతన్న భీమా, లక్ష రూపాయల రుణ మాఫీ, నేతన్న పొదుపు వంటి పథకాల ద్వారా చేనేత కార్మికులను ఆదుకోవడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం ద్వారా ఇటీవలే లక్ష రూపాయల వరకు ఉన్న చేనేత రుణాలను మాఫీ చేయడం జరిగిందని, చేనేత భరోసా కొరకు ప్రభుత్వం ఆన్లైన్ దరఖాస్తులు సైతం ఆహ్వానించిందని గుర్తుచేసారు.చేనేత కార్మికులు తమ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకునేందుందుకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా శిక్షణ సైతం ఇప్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి స్వయం ఉపాధి పథకం ద్వారా కూడా రుణాలు ఇవ్వడం జరుగుతుందని, వీటన్నింటినీ చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకొని మెరుగైన వస్త్ర ఉత్పత్తులు చేసి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలని సూచించారు.జిల్లాలోని చేనేత కార్మికులు తయారు చేసిన వస్తువులు, వస్త్రాలు ఇస్తే వాటికి డబ్బులు ఇవ్వటమే కాకుండా వాటిని కలెక్టరేట్ లో ప్రచార నిమిత్తం నమూనా గా పెట్టడం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వ అధికారులు ప్రతి సోమవారం చేనేత దుస్తులు వేసుకొని విధులకు హాజరు అయ్యే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా చేనేత కార్మికులు సైతం ఆధునిక సాంకేతికత సహాయంతో నాణ్యమైన కొంగొత్త వస్త్రాలు ఉత్పత్తి చేసి పోటీ ప్రపంచంలో నిలబడాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకారం అందిస్తుందన్నారు. జిల్లాలో 590 మంది చేనేత కార్మికులకు చేనేత పింఛన్లు ఇస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ లింకేజి రుణాలు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు మాధవి, హితస్విని, ఫజియ సుల్తానా, ఉపన్యాస పోటీలో ఎస్. నవ్య, సౌమ్య, గౌతమి లకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెమెంటో లు బహూకరించారు. అనంతరం కలెక్టర్, అధికారులు చేనేత స్టాళ్లు తిలకించారు.కార్యక్రమంలో చేనేత శాఖ అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రియాంక, వెల్టూరు చేనేత సొసైటీ అధ్యక్షుడు వెంకటయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, జిల్లా అధికారులు, చేనేత కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తేనే మిల్లర్లకు అనుమతి

### చట్ట ప్రకారం అన్ని నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తేనే మిల్లులకు అనుమతి మంజూరు

### అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్య నాయక్.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి గురువారం అదనపు కలెక్టర్ పెద్దమందడి మండలములో పర్యటిస్తూ మోజర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బాయిల్డ్ రాయిస్ మిల్లును పరిశీలించారు. మిల్లు స్థాపనకు అనుమతి మంజూరు చేసే ప్రక్రియలో భాగంగా, ఆయన మిల్లు యజమానులతో మాట్లాడి, అన్ని భద్రతా ప్రమాణాలు మరియు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ ఉత్పత్తులకు రైతులకు సరైన ధర లభించడంలో ఇటువంటి మిల్లులు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. అయితే పర్యావరణ పరిరక్షణకు సైతం ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం పెద్దమందడి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, భూభారతి రెవెన్యూ సదస్సుల పురోగతిని సమీక్షించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల పురోగతిపై అధికారులతో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వ సేవలను మరింత మెరుగుపరచవచ్చని ఆయన అన్నారు.

**రికార్డు రూమ్ పరిశీలన మరియు సూచనలు:**

అనంతరం అదనపు కలెక్టర్ రికార్డు రూమ్‌ను సందర్శించి, అక్కడ ఉన్న రికార్డుల నిర్వహణను పరిశీలించారు. అన్ని రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని, రికార్డుల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పౌర సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించి, పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ సరస్వతి తదితరులు ఉన్నారు.

# చంద్రుగొండ మండలాన్ని హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలి.తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంబళ్ల రవి

### ప్రతి గ్రామానికి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి



**అక్షర విజేత చంద్రుగొండ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో పలు గ్రామాల్లో విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,మంగళవారం బెండలపాడు గ్రామంలో ఒక బాబు జ్వరంతో మరణించడం జరిగినది.హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు స్పందించి ప్రతి గ్రామానికి హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి.పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామాలలోనీ బజార్లలో చెత్త పేరుకుపోయి దోమల తీవ్రత ఎక్కువగా ఉంది,వర్షా కాలం వచ్చి చాలా రోజులు అయినా కూడా ఇప్పటివరకు చాలా గ్రామాలలో బ్లీచింగ్ చల్లింది లేదు.అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని. అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

# కొంటాం దీపిక నేతృత్వంలో విద్యుత్ సమస్యల పరిష్కారం, మారేడ్పల్లిలో రోడ్ల ప్యాచ్ వర్క్ ప్రారంభం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** 150 డివిజన్ కార్పొరేటర్ కొంటాం దీపిక చొరవతో చాపల బావి, రెజిమెంటల్ బజార్, శివాజీ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి గురువారం బంచ్ కేబుల్స్ వేయడం ప్రారంభించారు. విద్యుత్ అంతరాయాన్ని నివారించడానికి తీసుకున్న ఈ చర్యపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే, మారేడ్పల్లి ప్రాంతంలో రోడ్ల దుస్థితిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు కొన్నిచోట్ల బీటీ ప్యాచ్ వర్క్ పనులు వేగంగా ప్రారంభమయ్యాయి. రాకపోకలకు అంతరాయం లేకుండా చూసేందుకు, ప్రమాదాలను నివారించేందుకు దీపిక సూచనలతో జిహెచ్ఎంసి అధికారులు పనులను ప్రారంభించారు. ప్రజల అవసరాలను తొందరగా గుర్తించి స్పందించడంలో కార్పొరేటర్ కొంటాం దీపిక నిరంతరం ముందుండి పనిచేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఆమె ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో డివిజన్ అధ్యక్షులు జీతూ, ప్రశాంత్ మరియు కమిటీ సభ్యులు గణేష్, రాహుల్, నర్సింగ్, విశాల్ పాల్గొని సమస్యలపై స్పందించారు.

# ఫారెస్ట్ లో రోడ్ల నిర్మాణం కొరకు స్థల పరిశీలన





**అక్షర విజేత ఎర్రుపాలెం:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం నుండి కాచవరం, అయ్యవారిగూడెం నుండి బుచ్చిరెడ్డిపాలెం మీదుగా రోడ్ల నిర్మాణం పనులు చేయుటకు అవి అటవీ మార్గంలో ఉండటం వలన అటవీ శాఖ అధికారులు అనుమతి తప్పనిసరి. అందు నిమిత్తం వారి అనుమతితో పంచాయతీరాజ్ అధికారులతో కలసి గురువారం డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమసింగ్ జాయింట్ సర్వేస్ నిర్వహించారు. ఫారెస్టు రోడ్ల నిర్మాణం కొరకు అనుమతులు వెలువడిన వెంటనే రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు.కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ వెంకన్న,ఎఫ్డిఓ శ్రీనివాసరెడ్డి, జేఈ నరేష్, స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ చేసిన..బొగ్గుల గోవర్ధన్ రెడ్డి



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సాయం అందించాలని తలంపుతో 20 వేల రూపాయలు విలువ చేసేనోటు పుస్తకాలను గురువారం విద్యార్థులకు బొగ్గులు గోవర్ధన్ రెడ్డి అందజేశారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలను అందించడం చాలా ఆనందదాయకమని ప్రభుత్వ పాఠశాల చదువుకునే పేద విద్యార్థులు ఎక్కువ మంది ఉంటారని వారి స్థితిగతులను గమనించి ప్రతి ఒక్కరు తమ వంతుగా చేయూత నందించేందుకు ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షుడు కర్నాటి సుధాకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ బూస్పల్లి వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రమేష్,గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు బూసిపల్లి జగన్మోహన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు

### జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని,విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు.గురువారం వికారాబాద్ సంగం లక్ష్మి బాయి ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ అసిస్టెంట్ కలెక్టర్ హార్ష్ చౌదరి ల తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులకు విద్యా బోధన ఎలా చెప్తున్నారని టీచర్ ని అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్ లో విద్యార్థులతో ముచ్చటించారు. ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట గది, టైలెట్స్, బియ్యం నాణ్యత మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పరిశుభ్రమైన మంచినీటిని వాడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ముందస్తుగా ఘనంగా రక్షబంధన్ వేడుకలు



**అక్షర విజేత ఇల్లంతకుంట :** ఏబీవీపీ ఇల్లంతకుంట మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా వక్తగా తాటిపెల్లి మహేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రక్షాబంధన్ వేడుకలు నిర్వహిస్తాం అని విద్యార్థుల్లో సోదర భావం, సామాజిక సమరసత ,జాతీయత, స్వదేశీ భావన ,ఆధ్యాత్మిక చింతన,క్రమశిక్షణ పెంపొందించడం, దేశభక్తిని నింపడం, ప్రతి విద్యార్థి సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి అని సమాజంలో జరుగుతున్న అసంఘీక శక్తులను ఎదురుకోవాలి అని, ధర్మ మార్గాన్ని ఎంచుకోవాలి, మంచిని చేరదియాలి అని చెడుకు దూరంగా ఉండాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అక్కెం నాగరాజు, మంద వంశీకృష్ణ,ఆయా పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దేవరాజం,పాల్గొన్నారు.

# తాజామాజీ ఎంపిటిసి కారుకూరి నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించిన జువ్వడి కృష్ణారావు





**అక్షరవిజేత,కోరుట్ల ప్రతినిధి :** కోరుట్ల మండల మోహన్ రావుపేట గ్రామం లో తాజా మాజీ ఎంపీటీసీ కారుకూరి నర్సయ్య, తల్లి అనారోగ్యం తో మరణించగా గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సరికేల్ల నరేష్, జాగర్ల మహేష్, దుంపేట రమేష్, పూదరి నర్సయ్య, గుండవేణి రాజలింగం, బోయినపల్లి భూమయ్య తదితరులు పాల్గొన్నారు...

# మామడ మండల పాఠశాలలో రక్షాబంధన పండగ వేడుకలు



**అక్షరవిజేత మామడ :** మండలం లోని అన్ని పాఠశాలల్లో ముందస్తుగా ఘనంగా రాఖీ పండగ వేడుకలు రాఖీ పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ముందస్తుగా విద్యార్థినులు అందరు కూడా బాలురకు రాఖీలు కట్టి రాఖీ పండుగను జరుపుకున్నారు నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనమిద్దరం దేశానికి రక్ష అనే నినాదంతో సోదర భావంతో కలిసి ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవింద్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ చేనేతన్నలను సన్మానించిన రామకోటి సంస్థ

సేవలను కొనియాడిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

చేతులతో ఎన్నో అద్భుతాలను సృష్టించే అతనే నేతన్న

చేనేత వస్త్రాలు భారతీయ సాంప్రదాయ కళకు ప్రతిబింబాలు

చేనేత వస్త్రాలను ధరించి నేతన్న జీవితాల్లో వెలుగు నింపుదాం

మన అస్థిత్వానికి అసలైన గుర్తింపునిచ్చేదే చేనేత



**అక్షర విజేత గజ్వేల్:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం రోజు సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో నేత నేస్తున్న 10 మంది చేనేత నేతన్నలను మార్కండేయ స్వామి దేవాలయంలో శాలువా కప్పి జ్ఞాపిక అందజేసిన ఘనంగా సన్మానించించారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతులతో ఎన్నో అద్భుతాలను తనదైన శైలిలో సృష్టించే వారే చేనేత నేతన్నలె అన్నారు. నిండైనా భారతీయతకు నిజమైన అందాన్నిచ్చే చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ధరించి నేతన్నలకు అండగా ఉండాలన్నారు.చేనేత రంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం పునరంకితమవుదాం అన్నారు. మన అస్థిత్వానికి అసలైన గుర్తింపునిచ్చే చేనేత వస్త్రాలను అందరూ ధరించాలన్నారు. చేనేత రంగ పరిరక్షణ కోసం నేతన్నకు ప్రభుత్వం కృషి చేసి అండగా ఉండాలని కోరారు. రామకోటి సన్మానం పొందిన నేతన్నలు వీరబత్తిని ఉప్పలయ్య, గుజ్జ సిద్ధిరాములు, హనుమాండ్ల మల్లయ్య, సిరిసిల్ల యాదగిరి, గుజ్జ కనకయ్య, కొంక బాలరాజ్, వీరబత్తిని కుమార్, కోట కిష్టయ్య, దేవసాని పోచయ్య,తలకొక్కుల సత్యనారాయణ, దేవసాని నరేందర్.ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన 2002-03 బ్యాచ్ విద్యార్థులు



**అక్షరవిజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల గ్రామానికి చెందిన బాల్య మిత్రుడు అయినటువంటి 'చిమ్మెన పండరి' గత పదిహేను రోజుల క్రితం అనారోగ్య కారణాల వలన కుభీర్ గ్రామంలో అకాల మరణం చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తోటి చిన్ననాటి మిత్రులు, భాధ్యతగా భావించి పండరి కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో 2002-03 బ్యాచ్ పదవతరగతి స్నేహితులందరు తలా కొన్ని డబ్బులు వేసి,ప్రస్తుతం కుభీర్ గ్రామంలో ఉంటున్న వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని ఓదార్చి,వాళ్లకు మనో ధైర్యాన్ని కలిగించి 51,000/- రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

# దోంచంద గ్రామంలో రైతు అవగాహన సదస్సు



**అక్షరవిజేత, ఏర్గట్ల :** మండలంలోని దోంచంద గ్రామంలో వ్యవసాయ ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ముఖ్య%శీ%గా ఆయిల్ పామ్ సాగు లాభాలు, రైతులకి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలు చెప్పడం జరిగింది. అలాగే పసుపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అధిక ఎరువులు వాడడం వల్ల జరిగే నష్టాలు, పాటించవలసిన మెళుకువలు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్, ఉద్యాన అధికారి రుద్రవినాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగారెడ్డి , సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి సాయి సచిన్, ప్రియునిక్ కంపెనీ ప్రతినిధి ప్రేమ్ సింగ్, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# చేనేత రంగానికి ప్రభుత్వం చేయూతనివ్వాలి







అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నప్పటికీ చేనేత కార్మికుల వలసలు మాత్రం ఆగడం లేదు వారి బతుకులు మారడం లేదని, చేనేత రంగానికి రాష్ట్ర ప్రభుత్వం చేయూనిత్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవం ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరాలను పోగులుగా చేసి తమ రక్తాన్ని రంగులుగా అద్ది గుండెలను కండెలుగా మార్చి,చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. పేగులను వస్త్రాలుగా అందించి, మనిషికి నాగరికతను అందించిన ఘనత చేనేత కార్మికులది అన్నారు. భారత స్వతంత్ర ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించి అహింసా ఉద్యమానికి నాంది పలికింది చేనేత రంగం అన్నారు. ఆనాడు విదేశీ వస్త్రాల బహిష్కరించాలనే లక్ష్యంతో స్వదేశీ ఉద్యమాన్ని ఉదృతం చేయడంలో కీలక పాత్ర వహించరాని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నప్పటికీ చేనేత కార్మికుల వలసలు మాత్రం ఆగడం లేదు వారి బతుకులు మారడం లేదని అన్నారు. అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీరలు నేసిన ఘనత మన నేతన్నలది అలాంటి నేతన్నలు ఈరోజు అన్నమో రామచంద్రా అంటూ బతుకు జీవనం కోసం గుజరాత్, మహారాష్ట్ర లకు వలసలు వెళ్లాల్సిన దుస్థితి ఆగడం లేదన్నారు. నేడు చేనేత కార్మికులు బీడీ కార్మికులుగా మారుతున్న దుస్థితిని మనం చూస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బతుకమ్మ చీరల పంపిణీలో దోపిడీకి తెరలేపి మన చేనేత కార్మికులకు మొండి చేయి చూపెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ చేనేత కార్మికుల బతుకు జీవనం మాత్రం మారడం లేదు కారణం వారికి ప్రభుత్వం చేయూతను అందించడంలో విఫలం చెందుతుందని. వడ్డీ లేని రుణాలు లేవని,రుణమాఫీ లేదని,చేనేత యంత్రాలకు సబ్సిడీ ఇవ్వడం లేదని,చివరికి చేనేత కార్మికులు నూలు పోగులతో ఉరేసుకోవాల్సిన దుస్థితి నేడు తెలంగాణలో ఉందని మండిపడ్డారు.చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తూ వారికి ఉపాధి కల్పిస్తూ వారికి అండగా నిలవాలని డిమాండ్ చేసారు. అనంతరం చేనేత కార్మికులను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు స్వామి యాదవ్,గిరిబాబు,చేనేత సాకార సంఘం అధ్యక్షులు రామకృష్ణ, సత్యపాల్, ప్రసాద్, విజయలక్ష్మి బిజెపి నాయకులు కిషోర్, నాగరాజు, బొట్టు వెంకటేష్, పల్నాటి కార్తీక్, వేరేందర్, రవి, లక్ష్మణ్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# రెబ్బెన మండల ఆటో నూతన యూనియన్ నాయకులకు సన్మానం చేసిన ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇంచార్జీ అజ్మీరా శ్యామ్ నాయక్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం రెబ్బెన మండల కేంద్రంలో పర్యటన లో భాగంగా రెబ్బెన మండల నూతనంగా ఏర్పాటు చేసుకున్నా ఆటో యూనియన్ నాయకులను సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియ చేసిన అజ్మీరా శ్యామ్ నాయక్ ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు వారి సమస్య ల పై వినతి పత్రం సమర్పించారు చాలా మంది ఆటో డ్రైవర్లు నిరుపేదలు ఉన్నారు మాకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని అలాగే ఇంటి స్థలలు కూడా చాలా మంది కి లేవని చాలా మంది అద్దె ఇళ్లలో ఉన్నారని తెలియ చేశారు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఇంటి స్థలం కూడా ఇవ్వాలని ఆటో యూనియన్ నాయకులు విన్నవించారు అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఇంచార్జీ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణా రావు దృష్టి కి ఈ యొక్క సమస్యలు తీసుక వెళ్తాను అని తెలియ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆటో యూనియన్ మండల అధ్యక్షులు బొంగు నరసింగా రావ్ గొడిసెల వెంకటేశ్వర్ గౌడ్ ఉమేష్ గౌడ్ విజయ్ సతీష్ బాబా చోటు వడ్లూరి తిరుపతి కొడె పాల్గొన్నారు నాయకులు చిట్యాల శంకర్ బబ్బూ రాజు లతీఫ్ శ్రీకాంత్ మరియు ఆటో యూనియన్ నాయకులు ఉన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌడ సంఘం జిల్లా అద్యక్షులు మోడెం సుదర్శన్ గౌడ్ గాజుల రవీంధర్ గుగ్లోత్ రవి నాయక్ ఎమ్ శ్రీనివాస్ గౌడ్ జాకీర్ ఉస్మాని గోగర్ల రాజేష్ అజ్మీరా తిరుపతి జర్పుల తిరుపతి అజ్మీరా లోకేష్ అజ్మీరా దుర్గా భార్గవ్ గౌడ జాహీర్ బాబా రొడ్డ తిరుపతి నాసిర్ ఉస్మాని దుర్గం రాజేష్ సంతోష్ కోటేష్ తధితర నాయకులు

# జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేత కార్మికులకు ఘన సన్మానం

జిల్లా అభ్యుదయ పద్మశాలి సంక్షేమ సంఘం ఖమ్మం.





**అక్షర విజేత ఖమ్మం:-** జిల్లా అభ్యుదయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయ నర్సింగ్ హోమ్ దగ్గర కార్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవము సందర్భంగా చేనేత కార్మికులను ఘనంగా సన్మానీచుకోవడం జరిగింది. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ చేనేత పుట్టుపూర్వోత్తరాలు గురించి మాట్లాడారు. అలాగే సంఘ గౌరవ అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్ మాట్లాడుతూ చేనేత కార్మికులు పడుతున్న ఇబ్బందులు గురించి వివరించారు. అలాగే ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారం జిల్లాలో ఎవరికి లభించలేదని ఈ జిల్లా నుండి ఎంతోమంది రాష్ట్ర పదవులు పొంది ఇక్కడున్న కార్మికులను గుర్తించలేదని ఈ కులంలో అందరూ ఐక్యమత్యంగా ఉండాలని మన సంఘ సభ్యులను మన కుల బాంధవులను కాపాడుకోవాలని కోరారు ఈ కార్యక్రమానికి జెల్లా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించి ఈ సమావేశాన్ని విజయవంతం చేసారు. అనంతరం చేనేత కార్మికులను సన్మానించుకోవడం జరిగింది. సన్మానం పొందిన చేనేత కార్మికులు పాతర్లపాడు గ్రామానికి చెందిన కాటబత్తిని నాగేశ్వరరావు,కోరట్ల నారాయణ.ఈ కార్యక్రమంలో జి. సూర్య ప్రకాష్ రావు, గడదాసు రవిందర్, గజేంద్రుల నాగేశ్వరరావు, అనాసి రాధాకృష్ణ, రచ్చ రామారావు, ఊరుకొండ సైదులు, పంతంగి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మల్లికార్జునఖర్గేతో పలు అంశాలపై చర్చ





**అక్షర విజేత ఖమ్మం:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజులపాటు కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు ఢిల్లీలో తెలంగాణ ఓబీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్రపతి ని కలవాలని పార్లమెంట్ కు చేరుకొని అక్కడి నుంచి కేంద్ర నాయకత్వం, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్, నాయుడు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ రాష్ట్రపతి భవన్కుబయలుదేరారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఆవరణంలో ఖర్గే గారితో పలు అంశాలపై చర్చించడం జరిగింది.

# భద్రత కోసం ముందడుగు సీసీ కెమెరాలు

ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు.

తక్కళ్లపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభం.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం తక్కళ్లపల్లి గ్రామంలో సీసీ గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో సిసి కెమెరాల ఇబ్రహీంపట్నం ఎసిపి కేవీపీ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎసిపి కెపివి రాజు మాట్లాడుతూ "గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాలు శ్రేష్ట ఆయుధం అని ఇవి స్థిరంగా పనిచేస్తూ, నేరాలను ముందే నివారించగలవు. సీసీ కెమెరాల సమక్షం నేరస్తులను భయపెడుతుంది. ప్రజలు, పోలీసులు కలిసి పనిచేస్తేనే లా అండ్ ఆర్డర్ కాపాడగలమన్నారు. యువత చెడు దారులు తొలగించాలని పిలుపునిచ్చారు. రానున్న వినాయక చవితిని శాంతియుతంగా నిర్వహించాలని సూచించారు. నేర నివారణపై పలు అంశాలు సూచించి సీసీ కెమెరాల ప్రాముఖ్యత వివరించారు. పగడాల శ్రీశైలం మాట్లాడుతూ ఎసిపి, సిఐ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. సహకరించిన ఎస్.ఆర్.ఎహ్ హేటచెరేస్ కి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంతోష, మాజీ ఉపసర్పంచ్ పగడాల శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి గోపాల్, గడల మల్లేష్, కోరే జగదీష్ రావు, రామాచారి, దొర్నాల జనార్దన్ రావు, పడకంటి నితిన్, కృష్ణ, శంకరయ్య, ఎస్.ఆర్ హచరి ప్రతినిధి సుమన్ రెడ్డి, బుచ్చయ్య, సంజీవ, తులసి, ఎస్ఐ మధు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓబీసీ మహాసభలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభకు జిల్లా నుండి పెద్ద ఎత్తున బీసీ నాయకులు హాజరయినట్లు బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బగ్గలి అజయ్ రజక తెలిపారు. దేశంలో మొదటిసారి మండల కమీషన్ సిఫార్సులైన ఓబీసీలకు ఉద్యోగ రంగంలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ సింగ్ ప్రకటించిన ఆగస్ట్ 7న ప్రతీ సంవత్సరం దేశంలోని అన్ని ఉద్యమ శక్తులు ఈ మహాసభను పెద్ద ఎత్తున జరుపుకోవడం జరిగిందన్నారు. అలాగే బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వంచే చట్టపరంగా అమలు చేసే వరకు ఉద్యమించి సాధించుకుంటామని తెలిపారు. చట్టసభల్లో బీసీ మహిళలకు ప్రత్యేక కోట ద్వారా బేషరతుగా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ హన్స్రాజ్ గంగారామ్, మానిక్ రావ్ ఠాక్రే,కేంద్ర,రాష్ట్ర మంత్రులు హాజరయ్యారన్నారు.

# లక్ష్మీపూర్ గ్రామంలో పిడుగుపాటు 4 ఆవులు 3 దూడలు మృతి





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీం తిర్యానీ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో గురువారం భారీ వర్షం కురిసినప్పుడు పిడుగుపాటు సంభవించింది ఈ దుర్ఘటనలో స్థానిక రైతులకు చెందిన 4 ఆవులు 3 దూడలు మరణించాయి అకస్మాత్తుగా మేఘాలు కమ్ముకుని పిడుగుపాటుకు గురై పశువులు చనిపోవడంతో రైతులు తీవ్ర దిగ్భ్రాంతి చెందారు అధికారులు వెంటనే నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు

# న్యాయవాది నరహరిపై దాడి న్యాయవాదులు విధులు బహిష్కరణ



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** న్యాయవాది నరహరిపై దుండగులు దాడి చేయడాన్ని నిరసిస్తూ ఆసిఫాబాద్ సిర్పూర్ న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించారు కోర్టు విధులు ముగించుకొని ఇంటికి వెళుతున్న నరహరిపై రెబ్బెన మండలం నంబాల సమీపంలో ఈ దాడి జరిగింది దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు

# నులిపురుగు నివారణ అవగాహన సదస్సు



**అక్షరవిజేత, ఏర్గట్ల :** జాతీయ నులి పురుగు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం ఏర్గట్ల లోని రైతు వేదిక భవనంలో మండలంలోని అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లకు మండల వైద్యాధికారిని రక్షిత రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూలి పురుగు వలన పిల్లల బరువు తగ్గడం, ఆజీర్తి లోపం, కడుపులో మంట, పోషకాహారాలు లోపం దీని యొక్క లక్షణం అని ఆగస్టు 11న నిర్వహించే ఈ కార్యక్రమంలో పిల్లలకు ఆల్బెండా జోల్ మాత్రలు ఇచ్చి నూలి పురుగు నివారణ చేయొచ్చని దీనితో పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దవచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆర్మూర్ డి ఎల్ పి ఓ శివకృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎం పి ఓ శివ చరణ్,మండల విద్యాధికారి ఆనందరావు,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, తదితరులు,పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎస్సీ హాస్టల్

# తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి







**అక్షరవిజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల మండల ప్రత్యేక అధికారి శివకృష్ణ (డి ఎల్ పి ఓఆర్మూర్) మండల కేంద్రంలోని ఎస్.సి హాస్టల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించారు, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు అందిస్తున్నచికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్. సి హాస్టల్ లోని శానిటేషన్ ను మెరుగు పరచాలని, పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయించాలని వార్డెన్ నవీన్ కు సూచించారు. ఇందులోఎంపిడివో, ఎంపీఓ, పి హెచ్ సి వైద్యాధికారి రక్షిత రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్పల్లిలో “సూపర్ స్టార్ ఫోన్ వాష్ కార్ డిటైలింగ్ ప్రారంభం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 1 లో “సూపర్ స్టార్ ఫోన్ వాష్ %-% కార్ డిటైలింగ్ సెంటర్ కారు డెకార్స్” కేంద్రాన్ని షేక్ సద్దాం బాయ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై రిబ్బన్ కట్ చేసి సెంటర్‌ను ప్రారంభించారు. స్థానిక యువతకు ఉపాధిని కల్పించేలా ఈ కేంద్రం నిలవాలని, నాణ్యతతో సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, బుర్రి యాదగిరి, ఇలియాజ్ భాయ్, డాక్టర్ వజిత్ సాబ్, బాబు బాయ్, మాధవరావు యాదవ్, హైమద్ భాయ్, జావిద్ భాయ్, నసీర్ బాయ్ తదితరులు పాల్గొన్నారు. ప్రాంతీయ ప్రజలకు తక్కువ సమయంలో నాణ్యమైన కారు క్లీనింగ్, డెకరేషన్ సేవలు అందించేందుకు ఈ కేంద్రం ఓ అద్భుత పరిష్కారంగా నిలవనుంది.

# బావా బ్రోస్ బిస్త్రో ఘనంగా ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి

**అక్షర విజేత, కాప్రా:** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం పరిధిలోని సైనిక్ పూరి లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా బావా బ్రోస్ బిస్త్రో ప్రారంభించారు.బావా బ్రోస్ బిస్త్రో నిర్వాహకులు ప్రీతమ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ - వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సేవలందిస్తూ బావా బ్రోస్ బిస్త్రో మంచి వృద్ధి సాధించాలన్నారు. నిర్వాహకులు ప్రీతమ్కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకారపు అరుణ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలెపాక అంజయ్య , రాయని ఉదయ్ కిరణ్, సురేష్, జెమిని, మల్లేష్, రాజు, అనిల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలి



**అక్షర విజేత, మోర్తాడ్ :** కమ్మర్పల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఎంపీడీవో రాజా శ్రీనివాస్ గురువారం ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు లబ్ధిదారులు త్వరలో ఇండ్లలోకి వెళ్లాలనీ, పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ, కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు ఇండ్ల నిర్మాణంలో ఏలాంటి లోపాలు ఉండకూడదని నాణ్యతతో పాటు సమయపాలన పాటించాలని ఎంపీడీవో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ పథకం లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అన్న జ్ఞాపకార్థం వైకుంఠ రథం విరాళం..




**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని వర్గల్ మండలం తుంకి ఖల్సా గ్రామంలో గంగుమల్ల కొండల్ రెడ్డి తన అన్నా కీర్తిశేషులు సురేందర్ రెడ్డి జ్ఞాపకార్థం ఉచిత వైకుంఠ రథాన్ని బుధవారం గ్రామపంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తన అన్న జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనిషి బతికున్నన్ని రోజుల కంటే చనిపోయినప్పుడు చివరి మజిలీ కార్యక్రమాలకు సహాయపడాలనుకుని వైకుంఠ రథాన్ని మండల మరియు గ్రామ ప్రత్యేక అధికారుల సమక్షంలో విరాళంగా అందజేసినట్లు తెలిపారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో

# విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

ఒక మార్పు - అభివృద్ధికి మలుపు

మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్






**అక్షరవిజేత. దేవరకొండ :** 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ మాట్లాడుతూ 20వ వార్డు లో ప్రభుత్వ జూనియర్ గర్ల్స్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త నీ వేరు చేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని, వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వీధి కుక్కల ప్రవర్తన వాటి నుంచి తీసుకోవాల్సిన రక్షణ చర్యల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వచ్ఛ సర్వేక్షన్ 2024 25 లో భాగంగా మన దేవరకొండ పట్టణానికి ఉమ్మడి నల్గొండలో ప్రథమ ఉత్తమ ర్యాంకు రావడం జరిగింది తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉన్న 143 మున్సిపాలిటీలలో మన దేవరకొండ మున్సిపాలిటీకి 21వ ర్యాంకు రావడం జరిగింది.... ఇట్టి కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రు నాయక్, మున్సిపల్ స్టాఫ్ సిబ్బంది పాల్గొన్నారు

# సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మార్వో కు వినతిపత్రం



**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలంలోని పలు సమస్యలు పరిష్కరించాలంటూ బిజెపి మండలం శాఖ గాజుల మల్లేశం ఆధ్వర్యంలో గురువారం ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఎస్సారెస్పీకెనాల్లో నీళ్లు విడుదల చేసి రైతులని ఆదుకోవాలని,వర్షాకాలం దృష్ట్యా మండల కేంద్రంలోని జగ్గనిఒర్రె మరమ్మత్తులు చేపట్టాలని,సర్వపూర్ గ్రామంలోని క్రీడా ప్రాంగణం,వరద కలుపక్కన డంపింగ్ యార్డ్ లోని అక్రమాలను ఆపాలని,గొల్లపల్లి గ్రామంలో హనుమాన్ గుడి ప్రాంతంలో గొర్రెల ఆక్రమించడం వలన వరద నీరు ఇళ్లల్లోకి చేరి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, సంఘని రవి,కొల్లూరి గంగాధర్,కిల్లేటి రమేష్,బోట్ల ప్రసాద్,కొణిదెల రాజన్న,పిల్లి రాజశేఖర్,నక్కా ఆనందం,సామ మైపాల్,గడ్డం మల్లేశం,జనగాం రాములు,కోన శ్రీనివాస్,శ్రీకాంత్ రెడ్డి,రాఘవేంద్ర,నీలం రవి,రుత్త కిషన్,గంగరాజన్,గంగాధర్,సందీప్,రవి, గుగ్గిల గంగారాజం,రాజశేఖర్,హరీష్,సంఘ శంకర్, సునాకుల శ్రీనివాస్,జిల్లెల రమేష్,మధు,జలపతి రెడ్డి, సంకుర్తి తిరుపతి,బండారి రాజు,మౌర్య,సంతోష్, నాగరాజు,గంగయ్య,గంగిశెట్టి రాజేశంబిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బియ్యం పంపిణీతోపాటు, ప్రజా సమస్యలు పరిష్కరించాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటియుసీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్.




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** జిల్లాలో కొత్త రేషన్ కార్డులకు బియ్యం పంపిణీ తో పాటు పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎఐటియుసీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి సిపిఐ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జూన్ జూలై ఆగస్టు మూడు నెలల సన్నబియ్యాన్ని జూన్ 30 వరకు పంపిణీ చేశారన్నారు. పంపిణీ అనంతరం జిల్లాలోని 325 రేషన్ షాప్ లో బియ్యం మిగిలిపోయాయి అన్నారు. ఇటీవల జిల్లా అంతట 7005 ఉత్తరేషన్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. వారు బియ్యం కోసం ఎదురుచూస్తున్నారని షాపూర్ లో ఉన్న బియ్యం నిల్వలను కొత్త రేషన్ కార్డులకు పంపిణీ చేయాలన్నారు. మళ్లీ సెప్టెంబర్ లో బియ్యం పంపిణీ చేస్తామని చెబుతున్నారని అంతవరకు షాపుల్లో ఉన్న బియ్యం పురుగు పట్టి పోతాయన్నారు. ఖరీఫ్ సాగు మొదలైందని కేఎల్ఐ భీమా జూరాల కాల్వలకు నీళ్లు వదిలినా పూడిక వల్ల చివరి ఆయకట్టుకు నీరు అందటం లేదన్నారు. డిమార్ట్ 27 ప్యాకేజీ డిస్ట్రిబ్యూషన్ కాలువలకు, డి 28 కాల్వకు మీరు రావడం లేదన్నారు. పూడిక తొలగించి నీళ్లు ఇవ్వాలన్నారు. 35 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని వారికి బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదని, రుణమాఫీ చేయాలన్నారు. ఆగస్టు నెల వచ్చిన రైతులకు బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదని ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా నిధులు సైతం చాలామంది ఖాతాల్లో పడలేదన్నారు. ఎకరాకు 6000 పడాల్సి ఉండగా 1400 కూడా పడ్డాయి అన్నారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ,పట్టణ కార్యదర్శి రమేష్,సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ,జయమ్మ,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పృథ్వి నాదం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం





**అక్షర విజేత ,మహదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హాదేవపూర్ శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విభాగ్ ప్రచారక్ విఘ్నేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా సోదర భావంతో ముందుకు పోవాలని మరియు ప్రతి ఒక్కరూ సహాయం చేస్తే ముందుకు పోవాలి అదే విధంగా నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మన ఇద్దరం ఈ దేశానికి రక్ష అంటూ విద్యార్థులు అందరు కూడా దేశం మీద ప్రేమతో సభాజం పట్ల గౌరవంతో ముందుకు వెళ్లాలి రక్షాబంధన్ అనే కార్యక్రమం అనేది కేవలం ఒక రోజుతో చేసేది కాదు జీవితాంతం ఒకరికొకరు తోడుగా ఉంటూ వెళ్లే గొప్ప సాంప్రదాయం మన భారతదేశంలో ఉంది భారతీయులందరూ కూడా మన యొక్క సాంప్రదాయాలను పాటిస్తూ సమాజం పట్ల ఈ దేశం పట్ల బాధ్యతగా ముందు ముందుకు పోవాలని తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పేట సాయి, వినయ్, సాయిరాం, భారత్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలు



**అక్షరవిజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల మండలంలోని తడపాకల్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ పండుగను పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టడంతో పాఠశాలలో సోదర, సోదరీ భావనను ప్రతిబింబించే ప్రాముఖ్యతను మన పురాణాల నుండి మనకు వచ్చిన రాఖీ సంప్రదాయాన్ని ఉపాధ్యాయురాలు స్వప్న తెలియజేస్తూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. అలాగే రాఖీ పండుగ ద్వారా భారతీయ సాంప్రదాయాల్లోని సోదరభావాన్ని మహిళల రక్షణకు ఇచ్చే ప్రాముఖ్యతను విద్యార్థులకు బయో సైన్స్ ఉపాధ్యాయులు నవీన్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు గంగాధర్, రాములు, రవి, చక్రపాణి ,దేవానంద్ గౌడ్, ఆనంద్ ,భూపతి ,విజయ, కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.

# బిజెపి హర్ ఘర్ తిరంగా కార్యశాల





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండల కేంద్రంలోని మహలక్ష్మీ ఫంక్షన్ హాల్ లో గురువారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యశాల నిర్వహించారు.మండల అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ ఆగస్టు 9 వ తేదీ నుండి నుండి 12వ తేదీ వరకు ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేసే విధంగా కార్యచరణ,12వ తేదీన మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా నుండి అంగడి బజార్ వరకు ప్రజలందరిని కలుపుకొని తిరంగా యాత్ర చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, సంఘని రవి,కొల్లూరి గంగాధర్,కిల్లేటి రమేష్,బోట్ల ప్రసాద్,కొణిదెల రాజన్న,పిల్లి రాజశేఖర్,నక్కా ఆనందం బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఢిల్లీ ధర్నా



**అక్షరవిజేత. దేవరకొండ :** తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నక్క సంజీవ్ కుమార్ యాదవ్ నల్లగొండ జిల్లా చందంపేట మండలం గాగిలాపురం గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నక్క సంజీవ్ కుమార్ యాదవ్ అన్నారు బీసీ బిల్లును ఆమోదించే వరకు మా పోరాటం ఆగదు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో మేమంతా బీసీ రిజర్వేషన్ సాధనకు ఢిల్లీ జంతర్ మంతర్ లో తెలంగాణ కాంగ్రెస్ ధర్నా చేపట్టింది బీసీ ధర్నాలో పాల్గొని . మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం ధర్నా చేస్తున్నారు.బీసీ రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేక మన విషయం అర్థమవుతుందన్నారు పార్లమెంటులో బీసీ బిల్లు పై చర్చ జరగాలని డిమాండ్ చేశారు లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హామీ బీసీ బిల్లు పై తీర్మానం చేశారు అన్నారు బీసీ బిల్లులో ప్రవేశపెట్టేటప్పుడు బిజెపి ఎమ్మెల్యేలు మద్దతు తెలపాలని గుర్తు చేశారు కేంద్రం నుంచి మూడు నెలలుగా ఎలాంటి స్పందన లేదని విమర్శించారు బీసీ రిజర్వేషన్లపై సాధనకై ఢిల్లీ దీక్షలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ బట్టి విక్రమార్క పాటు ఎంపీలు ఎమ్మెల్యేలు నా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ వైద్యులపై టీజీఎంసీ దాడులను ఖండించండి

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు

ఉమ్మడి జిల్లా జనరల్ బాడీ సమావేశంలో సీజనల్ వ్యాధులపై అవగాహన.



**అక్షర విజేత ఖమ్మం:-** నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాటుపడుతున్న గ్రామీణ వైద్యులపై టీజీఎంసీ చేస్తున్న దాడులను ఖండించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని మారెమ్మ గుడి వద్ద, దుశ్యంతరెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు పిట్టల నాగేశ్వరరావు, అనంతారపు వెంకటాచారి లు మాట్లాడుతూ... వైద్యాన్ని ప్రజల దగ్గరకు తీసుకువెళ్లి, ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు, సూచనలు చేసి ఫస్ట్ ఎయిడ్ పరీక్షలు నిర్వహించి వారికి వెన్నుదన్నుగా, అండగా ఉంటున్న గ్రామీణ వైద్యులు నేడు సమాజానికి ఎంతో అవసరం అన్నారు. అందుకే దేశంలో అన్ని ఉద్యమాలు వచ్చాయి కానీ వైద్య ఉద్యమం రాకపోవడానికి కారణం గ్రామీణ వైద్యులే అన్నారు. ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఈ సందర్భంగా నిర్వహించారు. గ్రామీణ వైద్యులకు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన జీవో 429, 428, 1273 లను పునరుద్ధరించాలని, గ్రామీణ వైద్యులకు పారామెడికల్ శిక్షణను ఇప్పించి చట్టబద్ధత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా గ్రామీణ వైద్యులపై టిజిఎంసి దాడులను ఖండిస్తూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ మణికుమార్, ఎన్ సుదర్శన్, జి వెంకటరామయ్య, కార్యదర్శి ఇంటూరి నాగరాజు, ప్రచార కార్యదర్శి బి కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శులు చంద్రారెడ్డి, టి రాము, కె. రాములు, యల్. శ్రీనివాసరావు, జి. వెంకటేశ్వర్లు, దాసరి శ్రీనివాసరావు, షేక్ హుస్సేన్ మియా, రాయల శ్రీనివాసరావు, ఎండి మహమ్మద్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ స్కూలును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మైనార్టీ రెసిడెన్షియల్ స్కూలును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శివ రెడ్డి పేట పరిధిలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించిన క్రమంలో భవనంలోని డార్మెంటరీ, భోజనశాల, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. వర్షాలతో భవన లీకేజీలను చూసి విద్యార్థుల సౌకర్యార్థ కావలసిన మరమత్తు పనులను చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల యోగక్షేమాలను, వారి కావలసిన అవసరాలపై అడిగి తెలుసుకున్నారు.ఆకస్మిక పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ , అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఎండబ్ల్యూఓ రాజేశ్వరి, ప్రిన్సిపాల్ డి. ప్రకాష్ లు ఉన్నారు.

# ముత్యాలమ్మ తల్లి ఆలయం నిర్మాణ పనులు పున ప్రారంభం



**అక్షరవిజేత. దేవరకొండ :** నల్గొండ జిల్లా చందంపేట మండలం ధర్మతండాలో ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులు పునః ప్రారంభమయ్యాయి. గతంలో కొన్ని అనివార్య కారణాల వల్ల నిలిచిపోయిన పనులు గురువారం ప్రారంభించినట్లు ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ రామావత్ లాలు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామావత్ దశరథ్ రామావత్ రాజు నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా సమృద్ధిగా జరుగుతుంది,మండల రైతులు ఆందోళన చెందవద్దు

## చిగురుమామిడి మండల వ్యవసాయ అధికారి రమ్యశ్రీ



**అక్షర విజేత: చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లో రైతులకు అవసరమైన యూరియ సమృద్ధిగా అందుబాటులో ఉండేలా ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో మండలంలోని ప్యాక్స్, డీసీఎంఎస్,ప్రైవేట్ డీలర్లు,మార్క్స్ ,ఎఫ్‌సీఓలు వంటి అన్ని అధికృత పంపిణీ కేంద్రాలకు సరఫరా సజావుగా సాగుతోందనీ మండల వ్యవసాయ అధికారి రమ్యశ్రీ తెలిపారు.ఈ నేపథ్యంలో రైతులు భయంతో క్యూ కట్టాల్సిన అవసరం లేదన్నారు. భవిష్యత్‌లో కొరత వస్తుందని తప్పుగా అంచనా వేసి అవసరానికి మించి యూరియా కొనుగోలు చేసి నిల్వ పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు.ప్రభుత్వం యూరియా నిల్వలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ,సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటోందన్నారు.రైతులు తమ పంటల అవసరాన్ని బట్టి మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని కోరారు.అదే విధంగా నానో యూరియా వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలన్నారు.ఇది భవిష్యత్‌లో చైతన్యవంతమైన, శాస్త్రీయమైన రైతుబాధ్యతగా మారుతోందన్నారు.రైతులు ఇతర వివరాలకు తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను వ్యవసాయ అధికారిని, ప్యాక్స్,డీలర్,డిసీఎంఎస్ కేంద్రాలను సంప్రదించలన్నారు

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమం గురించి ఆసిఫాబాద్ కలెక్టర్ కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగింది ఈ సమావేశానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఖుష్బూ గుప్తా అదనపు కలెక్టర్ దీపక్ తివారి టీటీడీఓ రమాదేవి అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు వీరితో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మర్సకోల సరస్వతి కూడా పాల్గొన్నారు అనంతరం ఆదివాసీ కుల సంఘాల నాయకులతో కరపత్రం రిలీజ్ చేశారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆదివాసుల హక్కులు సంక్షేమం గురించి మాట్లాడుతూ ఆదివాసీ సమాజం తరతరాలుగా వారి సంస్కృతి సంప్రదాయాలు అటవీ హక్కుల కోసం పోరాడుతోందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి గుర్తు చేశారు ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టబద్ధమైన రక్షణల గురించి ఆమె వివరించారు పోడు భూముల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రస్తావించారు ఆదివాసీల హక్కులను కాపాడటానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఈ విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు సంక్షేమ పథకాలు అభివృద్ధి ఆదివాసీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కుడా చేస్తుందని తెలిపారు విద్య వైద్యం ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం ద్వారా ఆదివాసీ యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారుప్రపంచ ఆదివాసీ దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని ఆదివాసీ సమాజం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుని వారి సమస్యలను పరిష్కరించేందుకు పునరంకితం కావడానికి ఇది ఒక అవకాశం అని వివరించారు ఆదివాసీ సంఘాల నాయకులు అందరూ కలిసికట్టుగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని ఆమె పిలుపునిచ్చారుఒకరికొకరు సహకరించుకుంటూ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లడం వల్లనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని ఆమె సూచించారు ఆగస్టు 9న జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసుల ఐక్యతను చాటి చెప్పాలని ఆమె ఆకాంక్షించారు ఈ సమావేశం ద్వారా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ప్రాముఖ్యత ఆదివాసుల హక్కులు ప్రభుత్వ సహాయం గురించి ప్రజల్లో అవగాహన పెంచే ప్రయత్నం జరిగింది ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ ఆదివాసీ సంఘాల పెద్దలు,నాయకులు, సభ్యులు పాల్గొన్నారు

# గీత కార్మికుల హక్కులకై సమిష్టిగా పోరాడుదాం...

## అమరుల త్యాగాలను స్మరించుకుందాం..



**అక్షర విజేత: చిగురుమామిడి:** అమరుల త్యాగాలను స్మరించుకుంటూ,గీత కార్మికుల హక్కుల సాధనకై పోరాడుదామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.అమరుల యాదిలో చైతన్య యాత్ర కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చేరుకున్న యాత్రకు గౌడ సంఘం నాయకులు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున హాజరై గురువారం ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్యతోపాటు అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆగస్టు 2నుండి 18వరకు అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర వివిధ మండలాల మీదుగా కొనసాగుతుందని చెప్పారు.కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లాలో చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కల్లుగీత కార్మికుల కొరకు ప్రజల కొరకు అహర్నిశలు పనిచేసి ఈ ప్రాంతంలో కల్లు గీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరుడైన దేశిని చిన్నమల్లయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.బైకు ర్యాలీ ప్రారంభం చేసి జిల్లా నలుమూలల్లో అమరులైన అమరులను యాది చేసుకుంటూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా 18న కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈ యాత్ర ముగుస్తుందన్నారు.కల్లుగీత కార్మికులను సంఘటితం చేసేందుకు 1957లో 67సంవత్సరాల క్రితమే సంఘం ఏర్పాటు చేసుకున్నామన్నారు.కామ్రేడ్ ధర్మ బిక్షం,తొట్ల మల్సూర్,బైరు మల్లయ్య,దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ,టిఎఫ్ టీల ఏర్పాటు,చెట్టుపై గీత కార్మికునికె హక్కు,ఎక్స్ గ్రేషియా,పెన్షన్ తదితర హక్కులను సాధించుకోవడం జరిగిందన్నారు.కల్లుగీత వృత్తిపై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తుంటే కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమ లాభాల కోసం లిక్కర్,థమ్స్ అప్ కోకో కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటుందనీ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఖజానా నింపుకోవడానికి వీరికే ప్రోత్సాహం కల్పిస్తున్నారన్నారు. ఫలితంగా గీత కార్మికులు ఉపాధి కోల్పోయి రోజు కూలీలుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రంలో తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌనిసాంబయ్య,బుర్ర శ్రీనివాస్,కక్కెర్ల లక్ష్మీనారాయణ,తాళ్లపల్లి చిన్నరాజయ్య గౌడ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,మండల సంఘం ఉపాధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్,గుడాల సంపత్ గౌడ్,తాళ్లపల్లి చిన్నచంద్రయ్య గౌడ్, కక్కెర్ల అనుమానులు గౌడ్,కక్కెర్ల చంద్రయ్య గౌడ్,మిడ్డి మల్లేష్ గౌడ్,బుర్ర సంపత్ గౌడ్,తాళ్లపల్లి భాస్కర్ గౌడ్,కక్కెర్ల వెంకటస్వామి గౌడ్,కక్కెర్ల రాజయ్య గౌడ్,ముంజల అచ్చయ్య గౌడ్,కక్కెర్ల నారాయణ గౌడ్,పచ్చిమట్ల లింగమూర్తి గౌడ్,బుర్ర తిరుపతి గౌడ్,కక్కెర్ల చంద్రయ్య గౌడ్,బొమ్మగాని రాజు గౌడ్ ,కక్కెర్ల రాజు గౌడ్,బొమ్మగానీ కృష్ణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# "నిరసన ఓ బాధ్యతుమౌనం ఓ నేరం "











## పాలస్తీనా సంఘీభావ కమిటీ ఖమ్మం.

## పాలస్తీనా పై ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ సంఘీభావ ర్యాలీ.

**అక్షర విజేత ఖమ్మం :** పాలస్తీనా సంఘీభావ కమిటీ పిలుపు మేరకు ఖమ్మం పట్టణంలో ఇజ్రాయెల్ గాజాలో చేస్తున్న జాతి హనన చర్యలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ వేలాది మందితో జరిగింది. ప్రైవేట్ స్కూళ్ళు, కాలేజీల పిలుపు మేరకు వేలాది మంది విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నా సిపిఐ, సిపిఎం, మాస్ లైన్, న్యూ డెమోక్రసీ, కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రదర్శనలో అగ్రభాగాన నడిచారు. వివిధ మైనారిటీ సంస్థలకు చెందిన మహిళలు, యువకులు జాతీయ జెండాలు, పాలస్తీనా జెండాలతో సంఘీభావం ప్రదర్శిస్తూ 'సేవ్ గాజా' అనే నినాదంతో హోరెత్తించారు. వివిధ ప్రజాసంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు పెద్ద ఎత్తున ఇజ్రాయెల్ యుద్ధోన్మాదాన్ని ఖండిస్తూ ర్యాలీలో నడిచారు. మార్చ్ ఫర్ హ్యూమానిటీ పేరుతో గాజాలో పాలస్తీనా జాతి హననానికి ఇజ్రాయెల్ చేస్తున్న దుశ్చర్యలను ఖండించారు. నెతన్యాహుని యునైటెడ్ నేషన్స్ యుద్ధ నేరస్తునిగా ప్రకటించిందనీ, ఇజ్రాయెల్ సైన్యాలు గాజాలో మానవతా సాయాన్ని కూడా అందకుండా చేస్తుందనీ, ఆహార పదార్థాలు, మందులు అందకుండా చేసి ఆకలి చావులకు గురిచేస్తుందనీ వివరించారు.ఆసుపత్రులు, స్కూళ్ళు నివాస స్థలాలపై బాంబులు కురిపించి వందలాది మంది డాక్టర్లను, వేలాది మంది పసిపిల్లలను చంపిన ఇజ్రాయెల్ చర్యలను ర్యాలీలో ఖండించారు. తక్షణమే యుద్ధాన్ని ఆపివేయాలనీ, గాజాలో ఆహార పదార్థాలు, మందులు, మానవతా సాయాన్ని పునరుద్ధరించాలనీ ఈ ప్రదర్శన డిమాండ్ చేసింది. ఈ ర్యాలీలో ప్రైవేట్ స్కూళ్ళు, కాలేజీల నాయకులు మువ్వా శ్రీనివాసరావు, కాంతారావు, వీరారెడ్డి, శేషగిరి, మతీన్, రవిమారుత్, రమణారావు, ప్రసాద్, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఐ ఎం ఏ అధ్యక్షులు కంబంపాటి నారాయణ రావు, జి.వి.జగదీష్, రవీందర్, నాగమణి, గోపీనాథ్, రహానా, కృష్ణరావు, భారవి లు పాల్గొన్నారు. లాయర్లు జక్కంపూడి నాగేశ్వర రావు, తిరుమల రావు, శేషగిరి, విప్లవ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు. ఈ ర్యాలీని ఉద్దేశించి సిపిఐ కేంద్ర నాయకులు అజీజ్ పాషాగా, జిల్లా కార్యదర్శి దండి సురేష్ , సిపిఎం పార్టీ నున్నా నాగేశ్వర రావు డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, కాంగ్రెస్ పార్టీ మొక్కా శేఖర్ గౌడ్, బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి పి.నాగరాజు , గ్రంథాలయ మాజీ చైర్మన్ ఖమర్ , మాస్ లైన్ రాష్ట్రనాయకులు పోటు రంగారావు , జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు , న్యూడెమోక్రసీ రాష్ట్రనాయకులు ఆవునూరి మధు , జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ , జమాతే ఇస్లాం జిల్లా అధ్యక్షులు జైనుల్ పాష, మహ్మద్ ఇలియాస్ , కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్ ఇంకా అనేక మంది ప్రసంగించారు.ఈ ర్యాలీ నిర్వహణలో విద్యార్థి సంఘ నాయకులు రామకృష్ణ, వెంకటేష్, ప్రవీణ్, మస్తాన్లు యువజన సంఘాల నాయకులు బషీర్, శివరామ కృష్ణ, పుల్లయ్య, రాకేష్ మహిళా సంఘాల నాయకులు బండి పద్మ, పోటు కళావతి, ఝాన్సీ, లక్ష్మి పౌర హక్కుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, జర్నలిస్ట్ నాయకులు ఏనుగు వెంకటేశ్వర్లు, ఆది నారాయణ, ఖదీర్, జాలాలుద్దీన్, చిర్రా రవి సంఘీభావ కమిటీ సభ్యులు కాకి భాస్కర్, విజయ్, బండారు రమేష్, ప్రసేన్, సీతారాం లు పాల్గొన్నారు.

# గిరిజన జర్నలిస్టులను ఆదుకోవాలి



**అక్షరవిజేత,మహబూబాబాద్ :** గిరిజన జర్నలిస్టులను ప్రభుత్వం,తెలంగాణ ప్రెస్ అకాడమీ ద్వారా ఆదుకోవాలని తెలంగాణ ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుపతి నాయక్ విజ్ఞప్తి చేశారు.రాష్ట్రం వేల మంది గిరిజన యువకులు వివిధ పత్రికల్లో,టీవీ ఛానల్ లో జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రభుత్వం నుండి అందవలసిన కనీస గుర్తింపు సహకారం వారికి లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంగా గత మూడు దశాబ్దాలుగా వివిధ ప్రముఖ ఛానల్లో పనిచేసిన సీనియర్ పాత్రికేయులు చందు విధినిర్వాహణలో భాగంగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ప్రెస్ అకాడమీ నుండి కనీస సహాయం అందలేదని అన్నారు.గత ఆరు నెలలుగా ఇంటికే పరిమితమైన చందుకు గురువారం తెలంగాణ ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ తరపున 20 వేల ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతి నాయక్ మాట్లాడుతూ..చందు కు ఆర్థిక సహాయం కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రెస్ కాడమీను పలుమార్లు విజ్ఞప్తి చేశామని తెలిపారు.అయినా ప్రెస్ అకాడమీ నుండి సరైన స్పందన లేకపోవడంతో తమ సంఘం తరఫున ఆర్థిక సహాయం చేసినట్లు ప్రకటించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని అన్నారు. రాష్ట్రంలో గిరిజన జర్నలిస్టుల సమస్యలపై తెలంగాణ ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ నిరంతరం పోరాటం చేస్తుందని ప్రకటించారు. కొంతమంది గిరిజన జర్నలిస్ట్ పేర్లు చెప్పుకొని తమ స్వప్రయోజనాల కోసం పని చేస్తున్నారని అటువంటి వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర నాయకులు వెంకట్,వినోద్,అశోక్,రాధా కృష్ణ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలు తెలంగాణ ట్రైబల్ జర్నలిస్టు మహబూబాబాద్ జిల్లా కోశాధికారి నరేందర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహబూబాబాద్ తెలంగాణ ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడి నీ పరామర్శించిన రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ తెలంగాణ ట్రైబల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లావుడియా మనోహర్ తల్లి స్వర్గస్తులై పెద్దకర్మ సందర్భంగా తెలంగాణ ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ తిరుపతి నాయక్ రాష్ట్ర నాయకులు డాక్టర్ వెంకట్,చందు,వినోద్,లాలు,నరేందర్ పలువురు జర్నలిస్ట్ లు మనోహర్ ను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.ఈ సందర్భంగా మనోహర్ కు అసోసియేషన్ తరపున ఆర్థిక సహాయం అందజేశారు.

# సీజనల్ వ్యాధులపట్ల ప్రజలకు అవగాహన కల్పించిన వైద్య అధికారులు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్





**అక్షర విజేత గజ్వేల్:** ప్రజలకు వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ అన్నారు.ఆగస్టు 11వ తారీఖున నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం గురించి మరియు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని డిఎంహెచ్ ఓ తెలిపారు.గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ గజ్వేల్ లోని బస్తీ దవాఖాన ప్యాలేటివ్ కేర్ యూనిట్ గజ్వేల్ ఆసుపత్రిలో ఎంపిహెచ్ ఎఫ్ అభ్యర్థులకు నిర్వహిస్తున్న ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణను డిప్యూటీ డిఎంహెచ్ ఓ లు డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ రేవతి లతో కలిసి పర్యవేక్షించారు.అనంతరం పాలిటివ్ కేర్ యూనిట్ గజ్వేల్ నీ సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి వారి యొక్క ఆరోగ్య క్షేమ సమాచారాలు తెలుసుకొని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.అక్కడి వైద్య అధికారులు,మరియు ఫిజియోథెరపీ తో మాట్లాడి ఇక్కడ చికిత్స పొందుతున్న వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఫాలో అప్ నిర్వహించాలని సూచించారు.బస్తి దవాఖాన సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పనితీరును రికార్డులను పరిశీలించడం జరిగింది.మాత శిశు సంక్షేమ కార్యక్రమాల పనితీరును మెరుగుపరుచుకోవాలని గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,బర్త్ ప్లానింగ్ ఆధారంగా ప్రసవాలు జరిగేటట్లు పెంచుకోవాలని క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్య కార్యక్రమాల పై అవగాహన కల్పించాలని,ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ వో డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ రేవతి,డాక్టర్ తులసి డాక్టర్ గీత,డాక్టర్ పల్లవి,సిహెచ్‌ఓ.రవీందర్ రెడ్డి,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి చక్రవర్తులు కాంగ్రెస్ పార్టీ నేతలు... అవినీతి భూకబ్జాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్..

## కాంగ్రెస్ పార్టీ అవినీతి చిట్టా త్వరలో ప్రజలకు వివరిస్తాం....

## స్టేషన్ఘన్పూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వై.కుమార్ గౌడ్..



**అక్షర విజేత:రఘునాథపల్లి :** అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అధికారులను తమ మాటలు వినకపోతే మీ సంగతి ఎమ్మెల్యే కు చెప్తామని బెదిరింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతిపై త్వరలో చిట్టా విప్పుతామని స్టేషన్ఘన్పూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ .. మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్ అన్నారు.. గురువారం రఘునాథపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ... జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలో జరిగినంత అవినీతి ఎక్కడ జరగలేదని భూకబ్జాలు అవినీతికి పాల్పడుతూ తాసిల్దార్ తో తమ పనులు చేపించుకొని చివరికి అతని బదిలీకి వారి కారణమయ్యారు... ప్రతి పనికి డబ్బులు తీసుకుంటూ పనులు చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పేదలకు ఇవ్వవలసి ఉండగా డబ్బులు తీసుకొని అన్వారులకు ఇచ్చారని వారు ఆరోపించారు... ఓ ప్రజా ప్రతినిధి మాజీ ప్రజాప్రతినిధి ఇష్టారాజ్యంగా మండలంలో రాజకీయాలు చేస్తూ భూకబ్జాలు అక్రమాలకు అంతులేకుండా పోయిందని వాటిపై విచారణ జరిపితే అన్ని తెలుస్తాయని ఆయన అన్నారు.. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ లో చేరడం అందరికీ తెలిసిందే.. గతంలో టిడిపి.. టిఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి పదవులు పొంది పేద ప్రజలను కాంగ్రెస్ కార్యకర్తలను అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు... బీసీల మీద ప్రేమ ఉన్నట్లు నటిస్తూ రెడ్డి రాజకీయం చేస్తున్నారని ఆయన విమర్శించారు.. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న పేద ప్రజలకు ఇప్పటివరకు బిల్లులు రావడం లేదని ఆయన అన్నారు.. తాసిల్దార్ ఎంపీడీవో పోలీస్ అధికారులను తమ మాట ప్రకారమే వినాలని లేకపోతే బదిలీ చేస్తామని బెదిరింపులు చేస్తున్నారని ఆయన విమర్శించారు.. ఒక ప్రజాప్రతినిధి చెబితేనే పనిచేస్తామని అధికారులు అంటూ ఉండడం అందరు తెలిసిందే.. కడియం శ్రీహరి ఊసరవెల్లి అని ప్రజలు తరిమికొడతారని వారన్నారు టిడిపిలో ఉన్నప్పుడు ఎన్టీ రామారావును టిఆర్ఎస్ లో ఉన్నప్పుడు కెసిఆర్ ను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కడియం శ్రీహరి దాని అన్నారు.శ్రీహరి అనుచరులు జాగ్రత్తగా ఉండకపోతే ప్రజలు మిమ్మల్ని తరిమి కొడతారన్నారు .. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ కన్వీనర్ ముసిపట్లవిజయ్.. జిల్లా నాయకులు గూడ కిరణ్ కుమార్ .. కుర్ర రాజేందర్ నాయక్.. దుబ్బాక హరీష్ గౌడ్... పరశురాం గౌడ్.. ముప్పిడి సాంబ... దుబ్బాక నర్సింలు... మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోవుల అక్రమ రవాణాను అడ్డుకున్న బీజేపీ కార్యకర్తలు



**అక్షర విజేత గజ్వేల్ :** గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వ పరంగా పోలీస్ చెకోపోస్టులను ఏర్పాటు చేసినా గోవుల అక్రమ రవాణాకు అడ్డుకట్టపడటం లేదు. రాత్రి వేళల్లో ట్రక్కులు డీసీఎంలు,ఐచర్ వాహనాల్లో గోవులను గోవధశాలలకు తరలిస్తున్నారు. ములుగు మండలం వంటిమామిడి పెట్రోల్ బంక్ వద్ద గురువారం మధ్యానం టాటాఏసీ వాహనంలో గోవులను అక్రమంగా తరలిస్తుండగా జిల్లా బీజేపీ నాయకుడు పల్లె రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. సదరు వాహనాన్ని బీజేపీ కార్యకర్తలు ద్విచక్రవాహనాలతో వెంబడించి వాహనాన్ని పట్టుకున్నారు. సదరు వాహనంలో 13 ఆవులు ఉండటంతో పోలీసులకు బీజేపీ కార్యకర్తలు సమాచారం అందించారు. వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 13 ఆవులను రాజపేట గోశాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేష్, నవీన్, రాజు,శ్రీకాంత్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులుగా రెండవసారిగా ఎన్నుకోబడిన కట్టకం గణేష్..



**అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి:** కోరుట్ల గణేశ నవదుర్గ మండలి ఎన్నికల కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, భోగ రాజగోపాల్ లు తెలిపారు. అధ్యక్షులుగా కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కటుకం గణేష్ మాట్లాడుతూ తనను రెండవసారి అధ్యక్షులుగా ఎన్నుకున్న శాశ్వత సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి నిర్మాణాత్మక పనులను చేపట్టి సభ్యుల అభిమానాన్ని పొందుతానని ఆయన అన్నారు. సంఘ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగాఎస్ఆర్‌సీ 6వ వార్షికోత్సవ వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరైన పరమేశ్వర్‌రెడ్డి..







**అక్షర విజేత,ఉప్పల్ కాప్రా :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం లో కాప్రా మునిసిపాలిటీ పరిధిలోని కమల నగర్ లో సైన్టిఫిక్ రీసెర్చ్ అండ్ కంమ్యూనిటీ 6వ వార్షికోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుక ప్రారంభించారు. ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ- కాంగ్రెస్ యువనాయకులు- సైన్టిఫిక్ రీసెర్చ్ అండ్ కంమ్యూనిటీ వ్యవస్థాపకులు తన్నీరు శ్రీహరి ఒక్కరుగా ప్రారంభించి కార్పొరేట్ స్థాయిలో సంస్థను అభివృద్ధికి తీసుకొచ్చి 6వ వార్షికోత్సవ వేడుకను నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు . స్టార్టప్ సంస్థను స్థాపించాలనే నేటి తరం యువతకు శ్రీహరి మార్గదర్శకులు అని అభినందించారు .విద్యావంతులైన యువత ప్రభుత్వ ఉద్యోగాలకై ప్రయత్నిస్తూనే స్టార్టప్ కంపెనీలు , స్వయం ఉపాధి సంస్థలను స్థాపించాలని కోరారు .కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ- ఎస్ ఆర్ సి సీఈఓ తన్నీరు శ్రీహరి స్థానిక విద్యావంతులు ఎస్ ఆర్ సి సంస్థను స్థాపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించడం యువతకు స్ఫూర్తిదాయకులని అభినందించారు. తాను ఉపాధి కల్పిస్తూ 70మంది ఉద్యోగుల కుటుంబాలకు బాసటగా నిలవడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు బి శివరామ కృష్ణ, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు-ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు కొత్త అంజిరెడ్డి,సిపిఎం నాయకులు కురునెల్లి వెంకట్, ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్, ఎం పి యు పి ఎస్కాప్రాప్రధానోపాధ్యాయులు వి రామ్ రెడ్డి అతిథులుగా హాజరై ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమం లో కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, బాబురావు,కొబ్బనూరి నాగరాజు శ్రీధర్ రెడ్డి,సంతోష్ చారి, జి సత్యనారాయణ, తోట కూర శ్రీకాంత్, మూర్తూజా,బాలయ్య, ప్రదీప్ ,అహ్మద్,ఆకుల సంతోష్, మనోజ్ కుమార్, కనకరాజు ,హరి , విజయ్, దయ తదితరులు స్థానిక నాయకులు ఎన్ మహేష్, సత్తయ్య, సత్యనారాయణ, కుమార్, రామకృష్ణ తదితరులు మరియు ఎస్ ఆర్ సి ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు శిక్షణ,సర్టిఫికెట్లు అందించి చట్ట బద్ధంగా రక్షణ కల్పించాలి

సి.పి.యం.పార్టీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

గ్రామీణ వైద్యులపై రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న టీజీఎంసీ దాడులను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలి.

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు.







**అక్షర విజేత ఖమ్మం రూరల్:** ఖమ్మం రూరల్ మండలం మారెమ్మగుడి వద్ద ఉన్న దుశ్యంత్ రెడ్డి ఫంక్షన్ హాలు నందు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జనరల్ బాడీ సమావేశము నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా సి.పి.యం. పార్టీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు , ఖమ్మం నగర బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు , జిల్లా నాయకులు పగడాల నాగరాజు , స్వర్ణ సామాజిక అధ్యయన వేదిక అధ్యక్షులు %c% తెలంగాణ ఉద్యమనేత కాకి భాస్కర్ , ప్రముఖ సీనియర్ అడ్వకేట్ , తెలంగాణ ఉద్యమనేత మేకల సుగుణారావు , ఐ.యన్.టి.యు.సి. వర్కింగ్ ప్రసిడెంట్ యం.డి. వై. పాషా లు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యో నారాయణ అంటూ గ్రామీణ వైద్యులు పేదలకు సేవలు అందిస్తూ వారి మనలను పొందుతూ వస్తుంటే గ్రామీణ వైద్యులపై టి.జి.యం.సి దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . ఎవరో ఒకరు ఇద్దరు చేసిన తప్పులకు గ్రామీణ వైద్యులు అందరూ ఆ నిందను మోస్తున్నారని దీనిపై దృష్టి చారించి సమగ్ర విచారణ జరిపించి అసలైన నికాసైనా గ్రామీణ వైద్యులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు . నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాటుపడుతున్న గ్రామీణ వైద్యులపై టీజీఎంసీ చేస్తున్న దాడులను ఖండించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు , కార్యనిర్వహణ సభ్యుడు అనంతారపు వెంకటాచారి లు పిలుపునిచ్చారు . వైద్యాన్ని ప్రజల దగ్గరకు తీసుకువెళ్లి , ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు, సూచనలు చేసి ఫస్ట్ ఎయిడ్ పరీక్షలు నిర్వహించి వారికి వెన్నుదన్నుగా , అండగా ఉంటున్న గ్రామీణ వైద్యులు నేడు సమాజానికి ఎంతో అవసరం అన్నారు . అందుకే దేశంలో అన్ని ఉద్యమాలు వచ్చాయి కానీ వైద్య ఉద్యమం రాకపోవడానికి కారణం గ్రామీణ వైద్యులే . ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై ప్రత్యేక అవగాహనను తెలియజేశారు . గ్రామీణ వైద్యులకు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన జీవో 429 , 428 , 1273 లను పునరుద్ధరించాలని , గ్రామీణ వైద్యులకు పారామెడికల్ శిక్షణను ఇప్పించి చట్టబద్ధత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు . అదేవిధంగా గ్రామీణ వైద్యులపై టిజిఎంసి దాడులను ఖండిస్తూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తీర్మానం చేశారు . ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ మణికుమార్ , ఎన్ సుదర్శన్ , జి వెంకటరామయ్య , కార్యదర్శి ఇంటూరి నాగరాజు , ప్రచార కార్యదర్శి బి కృష్ణమూర్తి , సహాయ కార్యదర్శులు చంద్రారెడ్డి , టి రాము , కె. రాములు , యల్. శ్రీనివాసరావు , జి. వెంకటేశ్వర్లు , దాసరి శ్రీనివాసరావు , షేక్ హుస్సేన్ మియా , రాయల శ్రీనివాసరావు , ఎండి మహమ్మద్ , సత్యం తదితరులు పాల్గొన్నారు

# గిరిజన జర్నలిస్టులను ఆదుకోవాలి



**అక్షరవిజేత,మహబూబాబాద్ :** గిరిజన జర్నలిస్టులను ప్రభుత్వం,తెలంగాణ ప్రెస్ అకాడమీ ద్వారా ఆదుకోవాలని తెలంగాణ ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుపతి నాయక్ విజ్ఞప్తి చేశారు.రాష్ట్రం వేల మంది గిరిజన యువకులు వివిధ పత్రికల్లో,టీవీ ఛానల్ లో జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రభుత్వం నుండి అందవలసిన కనీస గుర్తింపు సహకారం వారికి లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంగా గత మూడు దశాబ్దాలుగా వివిధ ప్రముఖ ఛానల్లో పనిచేసిన సీనియర్ పాత్రికేయులు చందు విధినిర్వాహణలో భాగంగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ప్రెస్ అకాడమీ నుండి కనీస సహాయం అందలేదని అన్నారు.గత ఆరు నెలలుగా ఇంటికే పరిమితమైన చందుకు గురువారం తెలంగాణ ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ తరపున 20 వేల ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతి నాయక్ మాట్లాడుతూ..చందు కు ఆర్థిక సహాయం కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రస్ కాడమీను పలుమార్లు విజ్ఞప్తి చేశామని తెలిపారు.అయినా ప్రెస్ అకాడమీ నుండి సరైన స్పందన లేకపోవడంతో తమ సంఘం తరపున ఆర్థిక సహాయం చేసినట్లు ప్రకటించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని అన్నారు. రాష్ట్రంలో గిరిజన జర్నలిస్టుల సమస్యలపై తెలంగాణ ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ నిరంతరం పోరాటం చేస్తుందని ప్రకటించారు. కొంతమంది గిరిజన జర్నలిస్ట్ పేర్లు చెప్పుకొని తమ స్వప్రయోజనాల కోసం పని చేస్తున్నారని అటువంటి వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర నాయకులు వెంకట్,వినోద్,అశోక్,రాధా కృష్ణ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలు తెలంగాణ ట్రైబల్ జర్నలిస్టు మహబూబాబాద్ జిల్లా కోశాధికారి నరేందర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహబూబాబాద్ తెలంగాణ ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడి నీ పరామర్శించిన రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ తెలంగాణ ట్రైబల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లావుడియా మనోహర్ తల్లి స్వర్గస్తులై పెద్దకర్మ సందర్భంగా తెలంగాణ ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ తిరుపతి నాయక్ రాష్ట్ర నాయకులు డాక్టర్ వెంకట్,చందు,వినోద్,లాలు,నరేందర్ పలువురు జర్నలిస్ట్ లు మనోహర్ ను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.ఈ సందర్భంగా మనోహర్ కు అసోసియేషన్ తరపున ఆర్థిక సహాయం అందజేశారు.

# ఉపాధి హామీ తనిఖీలో అధికారుల దౌర్జన్యం

ప్రశ్నించిన జర్నలిస్టులపై బెదిరింపులు.






**అక్షర విజేత నేలకొండపల్లి :** మండలంలో ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీలో భారీ అవినీతి జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అవినీతిపై ప్రశ్నించిన విలేకరులను మండల అధికారులు బెదిరింపులకు గురిచేసి, కేసులు పెట్టి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఈ ఘటన జిల్లావ్యాప్తంగా కలకలం రేపింది. అవినీతి ఆరోపణలు, అధికారుల దురుసు ప్రవర్తన. మండలంలో ఉన్న 32 గ్రామాలలో ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాయిగూడెం గ్రామంలో సామాజిక తనిఖీ జరుగుతుండగా, అక్కడికి వెళ్లిన విలేకరులు డిఆర్పి (డైలీ రిజిస్టర్ ఆఫ్ పేమెంట్స్) వివరాలను కోరారు. ఎంపీడీవో, ఎంపీవో సహ ఇతర అధికారులు వివరాలు ఇవ్వడానికి నిరాకరించడమే కాకుండా, “మా విధులకు ఆటంకం కలిగిస్తున్నారంటూ” ఆగ్రహం వ్యక్తం చేశారు. “మీరు మమ్మల్ని ప్రశ్నించే హక్కు ఎవరిచ్చారు? మా పంతమే నెగ్గుతుంది” అంటూ విలేకరులపై తీవ్రంగా దురుసుగా ప్రవర్తించారు. కేసులు పెట్టి జైలుకు పంపుతామని హెచ్చరికలు.అవినీతి ఆరోపణల గురించి ప్రశ్నించినందుకు విలేకరులపై లేనిపోని ఆరోపణలు చేసి, “మీపై కేసులు పెట్టి జైలుకు పంపుతాం” అని అధికారులు బెదిరించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా పోలీసులను పిలిపించి విలేకరులను అక్కడి నుండి పంపించేశారు. గతేడాది కూడా ఉపాధి హామీ పనుల్లో ఇలాంటి అవినీతి ఆరోపణలే వచ్చాయని, కానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు అంటున్నారు. జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి.అధికారుల అండతోనే ఇదంతా జరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “ఇదెక్కడి చోద్యం, ఇదెక్కడి రాజకీయం” అంటూ అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, జర్నలిస్టుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# కాంగ్రెస్ బీసీ42 శాతం రిజర్వేషన్ల పెంపు ఒక నాటకం-జూపల్లి నరేష్ నాగారం బిజెపి సీనియర్ నాయకులు




**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సీనియర్ బిజెపి నాయకుడు జూపల్లి నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కుల గణన పూర్తి చేసి 6 నెలలు అవుతోంది కానీ ఇప్పటికీ ఏ ఒక బీసీ కులం జనాభా వివరాలు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టలేదు, అలాగే ఇప్పుడు పెంచుతామని చెబుతున్న 42 శాతం బీసీ రిజర్వేషన్లలో వర్గాలకు ఎంత కేటాయిస్తారు అనేది ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్ణయం తీసుకోలేదు అలాగే అంటే ఇప్పుడు ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 27 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి కనుక బీసీ జాబితాలో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు పెంచి కేవలం 5 శాతం రిజర్వేషన్లను మాత్రం బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ పన్నాగం పన్నుతోంది,ఈ కుట్రలను సామాన్య బీసీ ప్రజానికం తిప్పి కొడుతుంది,వీలైతే రాష్ట్ర ప్రభుత్వం పరిదిలో ఉన్న విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచవచ్చు కదా, ముస్లింలకు మైనార్టీ హెూదాలో 4 శాతం రిజర్వేషన్ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం జరిగింది, తర్వాత ఈ డబ్ల్యూ ఎస్ కోటాలో 10% రిజర్వేషన్లు కూడా ముస్లింలు పోటీపడి ఉద్యోగాలు సంపాదిస్తున్నారు రాజకీయంగా అవకాశాలు పొందుతున్నారు, ముస్లింలు 12 శాతం ఉంటే 24% రిజర్వేషన్ అమలవుతుంది మరి బీసీలు రాష్ట్రవ్యాప్తంగా 56% ఉంటే వీళ్లకు 42 శాతం లో 10 శాతం ముస్లింలకు పోతే 32 శాతం రిజర్వేషన్ ఉంటుంది, కావున ఇది కేవలం కేంద్ర ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసేదేమి లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కి గనుక చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లు బీసీలు గా ఉన్న ఉత్పత్తి కులాలకు మాత్రమే రాజ్యాంగపరంగా రిజర్వేషన్ అమలుపరచాలి మతాలకు అనుగుణంగా రిజర్వేషన్ అనేది రాజ్యాంగంలో లేదు.

# అతివేగంతో చెట్టును ఢీకొట్టిన కారు ఇద్దరూ మృతి





**అక్షర విజేత ,శివంపేట :** మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కుల పంచాయతీ పరిధిలోని చాకరిమెట్ల సమీపంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేటకు చెందిన కొడకంచి బాలమణి, నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ ఆంజనేయులు కారులో నర్సాపూర్ నుండి శివ్వంపేట వైపు వెళుతున్నారు. ఈ క్రమంలోనే చాకరి మెట్ల సమీపంలో మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో కొడకంచి బాలమణి(70), డ్రైవర్ ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.

# నూతన ఏపీఎం శేఖర్ కు ఘన సన్మానం




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :** – రంగారెడ్డి జిల్లా మంచాల మండల నూతన ఏపీఎం నరాని శేఖర్ గౌడ్ ను మంచాల గ్రామ వికలాంగులు కలిసి ఘనంగా సన్మానించారు. ఏపీఎం శేఖర్ మేడ్చల్ నుండి మంచాలకు బదిలీపై రావడం జరిగింది. మంచాల ఏపిఎం శోభ మాడుగుల మండలం బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా మంచాల గ్రామ మాజీ కో ఆప్షన్ సభ్యులు అశ్వాల బాల్ రాజ్ మాట్లాడుతూ మహిళల సంఘుల అభివృద్ధికి, డ్వాక్రా సంఘాల పురోగతి కృషి చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచాల గ్రామ వికలాంగుల సంఘం అధ్యక్షులు కల్లె మల్లయ్య, సంఘం సభ్యులు చీర సత్తయ్య, కొనల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడి చెత్త అక్కడే... కంపు కొడుతున్న పారిశుధ్యం...

ఎక్కువైన దోమల బెడద విషజ్వరాలు వచ్చే అవకాశం

మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి





**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలో చెత్త చెదారంతో కంపు కొడుతున్న కాలనీలు దోమలు విపరీతంగా పెరిగి జ్వరాల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. పారిశుద్ధ్య లోపంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. పారిశుద్ధ్య పనులు పై నిర్లక్ష్యం చేయవద్దని ఉన్నత జిల్లా అధికారులు హెచ్చరిస్తున్న స్థానిక అధికారులు పెడచెవున పెడుతున్నారు. మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. పలు కాలనీలో రోజు సేకరించే చెత్త సేకరించే వాహనాలు రాకపోవడంతో కాలనీలో ఎక్కడి చెత్త అక్కడే కుప్పలుగా పడి ఉంటుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలా సమీపంలో గల ఖాళీ స్థలాలు వర్షపు నీరు మురుగునీరు చేరడంతో పాటు చెత్త కుప్పలతో దోమల బాధ, పందులు స్వైర విహారం చేస్తున్నాయి.ఆయా కాలనీలో చెత్త సేకరించే వాహనాలు రాకపోవడంతో కాలనీవాసులు ఒక ప్రదేశం లోనే చెత్తను వేస్తున్నారు. కాలనీ మధ్యలోనే చెత్త వేయడంతో దుర్వాసన వేదజల్లుతోంది. దానికి తోడు విపరీతంగా దోమలు పెరిగాయి పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదు. జిల్లా అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో దోమల బెడద పెరుగుతోంది. రోడ్డు పక్కనే చెత్త చెదారం. గుంతల్లో నిలిచిన నీరు కంప కొడుతున్నాయి.దీంతో పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. కాలనీలో పేరుకుపోయిన చెత్తను తొలగించి తరలించి దుర్వాసన వెదజల్లకుండా బ్లీచింగ్ పౌడర్ చెల్లితే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు మోడీ కానుక సైకిళ్ల పంపిణీ








**అక్షర విజేత: చిగురుమామిడి :** కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని మోడీ కానుక పేరుతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో విద్యార్థులకు గురువారం ఉచిత సైకిళ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని నరేంద్ర మోడీ కానుకగా, ముదిమాణిక్యం,రామంచ, ఇందుర్తి గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని – విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు దోహదపడుతుందన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్,జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళి మనోహర్, ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య ,మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, ముదిమాణిక్యం పాల డైరీ అధ్యక్షులు బండి ఆదిరెడ్డి, నాయకులు గునుకుల మధుసూదన్ ,రఘు చారి,కిరణ్ నడిగొట్టు, ఆకుల అజయ్,గర్దాస్ సతీష్, కంటే శ్రీను,పులి రమేష్,లోకిని ఆంజనేయులు,కొంకటి లక్ష్మి,కాశవేణి రజిత,జూపాక రాకేష్,పోతరాజు భాస్కర్,కట్ల సంపత్, జేరిపోతుల కుమార్,దుస్స మోహన్ దాస్, పూదరి లింగం,చింతం వెంకటేష్,కొయ్యడ రాజు, పెటం కళ్యాణ్,ముసపురి రాజేశ్,రవి,వరికోలు బాలరాజు,యమ రాము,బరిగేల మోహన్, గట్టు ఎల్లయ్య భీమర లక్ష్మణ్, కొంకటి లక్ష్మణ్,ములుపల నాగరాజు,సిద్దెంకి అనీల్, ప్రనయ్,గట్టు అజయ్,సందీప్,పైసా అనిల్, కూన సంతోష్,ఉపాధ్యాయులు జయప్రద,వెంకటరమణ, మునిప్రసాద్, తిరుపతి రెడ్డి ,బీజేపీ కార్యకర్తలు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# గురుకులాలు ఎవరెస్ట్ స్థాయికి ఎదిగాయి

ఆరు లక్షల మంది విద్యార్థులకు ఆశ్రమం

పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోషియేషన్

రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్






**అక్షర విజేత ఖమ్మం :** ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో వెయ్యికి పైగాగురుకులపాఠశాలలు,ఇంటర్,డిగ్రీ కళాశాల లు ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం ,నేడు గురుకులాలు ఎవరెస్ట్ స్థాయికి చేరుకున్నాయని , దాదాపు 6 లక్షల మంది విద్యార్థులకు ఆశ్రమం కల్పిస్తూ బావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నాయని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి కేవలం 293 గురుకుల పాఠశాలలు ఉండగా, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో 709 కి పైగా కొత్త గురుకుల పాఠశాలలు కొన్ని ఇంటర్,డిగ్రీ కాలేజీలు ప్రారంభించడం జరిగింది అన్నారు.మొత్తం వెయ్యికి పైగా గురుకులాల్లో సుమారు ఆరు లక్షల మంది విద్యార్థులకు అధునాతన సౌకర్యాలతో నాణ్యమైన ఉచిత విద్యా బోధనతో పాటు భోజన, వసతి సదుపాయలు కల్పిస్తుదని,ఐఐటీ,ఐఐఎం,నీట్,దేశ విదేశాలలో క్యాట్,మ్యాట్,సాయుధబలగల పరీక్షలలో శిక్షణ నిస్తూ,కంప్యూటింగ్ కోడింగ్, డేటా సైన్స్, మేషన్ లెర్నింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి వాటిలో గురుకులాలు ప్రత్యేక శిక్షణనిస్తున్నాయని అన్నారు. టి జి పి ఎ వ్యవస్థాపక అధ్యక్షులు మోతుకూరి యాదయ్య ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్సారథ్యంలో అసోసియేషన్ కొనసాగుతున్నాయని, అందులో భాగంగాతెలంగాణ గురుకులాలు పేరెంట్స్ అసోషియేషన్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందిస్తూ వారికి నియమక పత్రాలను ఈ సందర్భంగా అందజేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జీ వరకాల విజయ కుమారి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మతంగి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు ముత్యాల.రాజు,సహాయ కార్యదర్శి కొల్లి.వర్మ, ప్రచార కార్యదర్శి దర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కందుకూరు నగర కార్యదర్శిగా గంగవరం వినయ్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజక వర్గం కందుకూరు నగర ముఖ్య కార్యకర్తల కార్యకర్తల సమావేశం కందుకూరు మండల కేంద్రం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రీయ కలాంమంచ్ మణికంఠ పాల్గొన్నారు. మాట్లాడుతూ జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా జ్ఞానం, శీలం, ఏకత, సిద్ధాంతాలతొ జాతీయ భావాలు నింపుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949జూలై 9న ఏర్పడి 75సంవత్సరాలకాలంగా దేశంలో విద్యార్థుల మధ్య ఉన్నదని అన్నరు విద్యారంగ సమస్యల పరిష్కారమే కాకుండా దేశభక్తిని పెంచే మరెన్నో ఉద్యమాలు చేస్తూ ప్రపంచం లోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా నిలిచిందని అన్నారు. అనంతరం నూతన కార్యదర్శి గా పులిమామిడి గ్రామానికి చెందిన గంగవరం వినయ్ ను ప్రకటించరు,ఉపాధ్యక్షులుగా అమరేందర్, ధరణి, సంయుక్త కార్యదర్శి లుగా కిరణ్, వరుణ్,ఎ. శివ,దినేష్,రాంచరణ్, కార్యవర్గ సభ్యులుగా నందు, మహేష్, విశ్వనాధ్, ఆకాష్, అచూత్, ప్రణీత్, జశ్వంత్, వినయ్, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ గా మణికంఠ, కళామంచ్ కన్వీనర్ గా కార్తీక్, ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ గా సాయి తేజ, క్రీడా కన్వీనర్ గా మని. లను ప్రకటించారు. ఈ కార్యక్రమం లో జిల్లా హాస్టల్ కన్వీనర్ జ్యోతిప్రసాద్ ,నగర అధ్యక్షులు వెంకటేశ్ సార్ కందుకూరు నగర పూర్వ కార్యదర్శి భాను ప్రసాద్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే-కాంగ్రెస్ ఇన్చార్జ్ మధ్య వాగ్వాదం





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జనకాపూర్ రైతు వేదికలో గురువారం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్ మధ్య వాగ్వాదం జరిగింది బీఆర్ఎస్ ప్రభుత్వ పనులను ఎమ్మెల్యే ప్రస్తావించగా శ్యాం నాయక్ అభ్యంతరం తెలిపారు ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటలు పెరిగి ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, శ్యాం నాయక్ను వాటర్ బాటిల్తో కొట్టేందుకు ప్రయత్నించారు

# ఉపాధి హామీ తనిఖీలో అధికారుల దౌర్జన్యం

ప్రశ్నించిన జర్నలిస్టులపై బెదిరింపులు.






**అక్షర విజేత నేలకొండపల్లి:-** మండలంలో ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీలో భారీ అవినీతి జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అవినీతిపై ప్రశ్నించిన విలేకరులను మండల అధికారులు బెదిరింపులకు గురిచేసి, కేసులు పెట్టి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఈ ఘటన జిల్లావ్యాప్తంగా కలకలం రేపింది. అవినీతి ఆరోపణలు, అధికారుల దురుసు ప్రవర్తన. మండలంలో ఉన్న 32 గ్రామాలలో ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాయిగూడెం గ్రామంలో సామాజిక తనిఖీ జరుగుతుండగా, అక్కడికి వెళ్లిన విలేకరులు డిఆర్పి (డైలీ రిజిస్టర్ ఆఫ్ పేమెంట్స్) వివరాలను కోరారు. ఎంపీడీవో, ఎంపీవో సహా ఇతర అధికారులు వివరాలు ఇవ్వడానికి నిరాకరించడమే కాకుండా, "మా విధులకు ఆటంకం కలిగిస్తున్నారంటూ" ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీరు మమ్మల్ని ప్రశ్నించే హక్కు ఎవరిచ్చారు? మా పంతమే నెగ్గుతుంది" అంటూ విలేకరులపై తీవ్రంగా దురుసుగా ప్రవర్తించారు. కేసులు పెట్టి జైలుకు పంపుతామని హెచ్చరికలు. అవినీతి ఆరోపణల గురించి ప్రశ్నించినందుకు విలేకరులపై లేనిపోని ఆరోపణలు చేసి, "మీపై కేసులు పెట్టి జైలుకు పంపుతాం" అని అధికారులు బెదిరించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా పోలీసులను పిలిపించి విలేకరులను అక్కడి నుండి పంపించేశారు. గతేడాది కూడా ఉపాధి హామీ పనుల్లో ఇలాంటి అవినీతి ఆరోపణలే వచ్చాయని, కానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు అంటున్నారు. జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి. అధికారుల అండతోనే ఇదంతా జరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఇదెక్కడి చోద్యం, ఇదెక్కడి రాజకీయం" అంటూ అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, జర్నలిస్టుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం మల్లన్న సాగర్ ఎర్రవల్లి గ్రామంలో అంగన్వాడి తొమ్మిదో సెంటర్ అంగన్వాడీ ఉపాధ్యాయులు నవనీత ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు సామూహిక శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజ్వేల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సిడిపిఓ సరిత, సూపర్వైజర్ శ్రీలక్ష్మి, భవాని పాల్గొని వారు మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందని, పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు తాగించాలని సూచించారు. శిశువుకు దివ్య ఔషధంగా పనిచేస్తాయని చెప్పారు స్థానిక అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు బాలింతలకు ప్రతిరోజూ పాలు, ప్రతి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, ఏఎన్ఎం సంతోష, ఆశా శ్యామల, అంగన్వాడీ సిబ్బంది స్వరూప, సుకన్య, పుష్ప, జగదాంబ, నాగమణి,గర్భిణీలు స్త్రీలు పాల్గొన్నారు.

# వరలక్ష్మి దేవిని ప్రీతిగా కొలిచే స్త్రీల ఏకైక పండుగ 'వరలక్ష్మి వ్రతం'











తమ కుటుంబాలకు లక్ష్మీదేవి అనుగ్రహం కలగడానికి జరుగుకునే పండుగ

తెలిసి తెలియక చేసే పొరపాట్ల వలన వ్యతిరేక ఫలితాలు లభించే అవకాశం ఉంది

అక్షర విజేత,మహాదేవ్ పూర్ : ఎవరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుచే స్త్రీల ఏకైక పండుగ. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు జరుపుకుంటారు. స్త్రీలు తమ భర్తలతో కలిసి సుఖసంతోషాలతో జీవించడానికి, వారి కుటుంబాలకు లక్ష్మీదేవి అనుగ్రహం కలగడానికి జరుపుకునే పండుగ. తెలుగు పంచాంగం ప్రకారం శ్రావణ మాసం వ్రతాలకు, నోములకు విశిష్టమైనది. స్త్రీలు తమ సుమంగళితనం కోసం ఈ మాసంలో ఎన్నో నోములు చేస్తుంటారు. వాటిల్లో వరలక్ష్మి వ్రతం ముఖ్యమైనది. తెలుగు రాష్ట్రాల్లో దాదాపుగా అందరు మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా చేసుకుంటారు. అయితే లక్ష్మీదేవి అనుగ్రహం కోసం చేసే వరలక్ష్మి వ్రతంలో తెలిసి తెలియక చేసే పొరపాట్ల వలన వ్యతిరేక ఫలితాలు చోటు చేసుకునే ప్రమాదముంది. వరలక్ష్మీ వ్రతంలో ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అనే విషయాలు తెలుసుకుందాం. ముందే అన్ని సిద్ధంచేసుకోవాలిఅమ్మవారి మండపానికి అవసరమైన అరటి పిలకలు, మామిడాకులు, అమ్మవారి రూపు, పళ్ళు, పూలు, కొబ్బరికాయ, పసుపు, కుంకుమ, గంధం, ఇతర పూజ సామాగ్రి ముందురోజే సిద్ధం చేసుకుంటే సమయం కలిసి వస్తుంది.ఇది చేయవద్దు..ఇక పండుగ రోజు వ్రతం చేసుకునే మహిళలు తలంటు స్నానం చేయకూడదు. అంటే తలారా స్నానం చేయాలి కానీ తలకు నూనె అంటుకుని స్నానం చేయరాదు. ఈ విషయాన్ని తప్పకుండా గుర్తుంచుకోవాలి.నూతన వస్త్రధారణవ్రతం చేసేటప్పుడు నూతన వస్త్రాలు ధరించి చేస్తే మంచిది. నూతన వస్త్రాలు లేకపోతే పట్టు వస్త్రాలు ధరించి పూజ చేసుకోవచ్చు. కొంతమంది పూజ పూర్తయ్యేవరకు మడి వస్త్రాలతోనే ఉంటారు. ఇది కూడా మంచిదే! పూజా సమయంలో ఎట్టి పరిస్థితుల్లో నలుపు రంగు వస్త్రాలు మాత్రం ధరించకూడదు.నైవేద్యం తయారీవరలక్ష్మీ వ్రతం రోజు అమ్మవారికి 5 నుంచి 21 వరకు వారి వారి ఇంటి ఆనవాయితీని అనుసరించి ప్రసాదాలను నివేదించాల్సి ఉంటుంది. ఇలాంటప్పుడు ప్రసాదాలను ముందుగానే తయారు చేసి పూజ సమయానికి సిద్ధంగా ఉంచుకుంటే మంచిది. వీలైనంత వరకు ఇంట్లో శుచిగా, శ్రద్ధగా తయారు చేసిన ప్రసాదాలను నివేదిస్తే మంచిది.వరలక్ష్మిపూజలో ఈ పొరపాట్లు వద్దు! అన్ని సిద్ధం చేసుకుని పూజ చేసుకోవడం మొదలు పెట్టిన తర్వాత 'అది మర్చి పోయాం, ఇది మర్చి పోయాం' అని తరచుగా పూజ దగ్గర నుంచి లేవకూడదు. ఒకసారి ఆచమనం చేసి పూజ మొదలు పెట్టిన తర్వాత ఇక మధ్యలో లేవకూడదు. నివేదన, మంత్రపుష్పం, మంగళ హారతి పూర్తయ్యాక మాత్రమే పూజ నుంచి పైకి లేవాలి.

# యుద్ధ ప్రాతిపదికన ఉప్పల్ చిల్కానగర్ ప్రధాన రహదారి కల్వర్టు పనులు పూర్తి చేస్తాం -కార్పొరేటర్ బన్నాల





**అక్షర విజేత,ఉప్పల్:** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం పరిధిలోని ఉప్పల్ చిల్కానగర్ ప్రధాన రహదారి లో 17 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టు పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యవేక్షించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారుల పర్యవేక్షణ ఉండాలని, బాక్స్ డ్రైన్ పనులను త్వరతగతిన పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఉప్పల్ నుండి చిల్కానగర్ నుండి ఎక్కువ మంది ప్రజలు ఉపయోగించే రోడ్డు కాబట్టి మరియు వేరే ప్రాంతాలకు వెళ్లడానికి కూడా ఇది ప్రధాన రహదారి కాబట్టి అధికారులు దీనిపై అధిక చొరవ చూపి వీలైనంత తొందరలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, షఫీ, గడ్డ బాలు ,బంటి గౌడ్ వర్క్ ఇన్స్పెక్టర్ కేదార మొదలగు వారు పాల్గొన్నారు.

# భారత యువతను చిగురుటాకులా వణికిస్తున్న మత్తు ముప్పు



**అక్షర విజేత,** (సి.హెచ్. ప్రతాప్) భారతదేశం ప్రస్తుతం ఓ తీవ్ర సంక్షోభ పరిస్థితిని ఎదుర్కొంటోంది. దేశ యువత భారీగా మత్తు పదార్థాల ప్రభావానికి లోనవుతున్నారు. అభివృద్ధిపథంలో పరుగులు తీస్తున్న దేశం లోపలతనమే క్షీణించే స్థితిలో ఉంది. డ్రగ్స్ రూపంలో ఈ విఘాతం మౌనంగా సమాజాన్ని ముక్కలు చేస్తోంది. డ్రగ్స్ వినియోగం చాలా సందర్భాల్లో స్నేహితుల మధ్య సరదా ప్రయోగంగా మొదలవుతుంది. ఒక సందర్భంలో సరదాగా వాడిన మత్తు పదార్థం, కొన్నాళ్లలో దాని అవసరంగా మారుతుంది. ముఖ్యంగా ఒపియాయిడ్లు వంటివి, వైద్యుల సలహాతో తీసుకున్నప్పటికీ, ఎక్కువ మందికి అతి తక్కువ సమయంలో వ్యసన స్థితికి చేరుస్తున్నాయి. అలాగే ఇతరుల ప్రిస్క్రిప్షన్ ల ద్వారా తీసుకున్న మందుల ద్వారా కూడా శారీరక, మానసిక అవసరంగా మారుతుంది. యెయింస్ 2020 నివేదిక ప్రకారం, భారత్లో సుమారు 2.6 కోట్ల మందికి పైగా వ్యక్తులు మత్తు పదార్థాలకు బానిసలై ఉన్నారు, వీరిలో 77 లక్షల మంది ఓపియాయిడ్ వినియోగదారులు. ఇది ప్రపంచ స్థాయిలో అత్యధిక ఓపియాయిడ్ వినియోగం గల దేశాల్లో భారత్ను ఒకటిగా నిలిపింది. ఈ గణాంకాలు దారుణంగా ఆలోచింపజేస్తున్నాయి. భారతదేశ భౌగోళికత కూడా ఈ ముప్పును పెంచే వేదికగా మారింది. పశ్చిమాన గోల్డెన్ క్రెసెంట్ (అఫ్ఘానిస్తాన్, పాకిస్తాన్, ఇరాన్), తూర్పున గోల్డెన్ ట్రయాంగిల్ (మయన్మార్, థాయిలాండ్, లావోస్) మధ్యలో ఉన్న భారత్, డ్రగ్స్ అక్రమ రవాణాకు కీలక మార్గంగా మారింది. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ మాఫియా ముఠాలు దేశంలోకి మత్తు పదార్థాలను చొప్పిస్తున్నాయి. పట్టణాల నుంచి గ్రామాల వరకూ డ్రగ్స్ అందుబాటులోకి రావడం, మానసిక ఒత్తిడులు, మిత్రుల ప్రభావం, నిరాశ వంటి పరిస్థితుల్లో యువత వలలో పడిపోతున్నారు. దీని వల్ల గుండె జబ్బులు, ఊపిరితిత్తుల సమస్యలు, మానసిక రుగ్మతలు, హెపటైటిస్, ఎయిడ్స్ వంటి తీవ్రమైన వ్యాధులు పెరుగుతున్నాయి. కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి. విద్యార్థులు చదువు మానేస్తున్నారు. నేరాలు, హింస, ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ఈ పాముకాటు లాంటి మత్తు ముప్పును నిర్మూలించేందుకు ప్రభుత్వం మరింత గట్టిగా అడుగులు వేయాలి. ఇప్పటికే అమలులో ఉన్న ఎన్ డి పి ఎస్ చట్టానికి మరింత బలమిచ్చి, డ్రగ్ డీలర్లపై కఠిన శిక్షలు విధించాలి. జీవిత ఖైదు లేదా మరణదండన వంటి శిక్షలను చట్టపరంగా సమీక్షించాలి. అంతేగాక, డ్రగ్స్ కేసులకు ప్రత్యేక ఫాస్ట్ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి, త్వరిత న్యాయం అందించాలి. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు, తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ, బాధితుల పునరావాస కేంద్రాలు, మానసిక చికిత్సలు వంటి అంశాలపై సమగ్ర చర్యలు తీసుకోవాలి. డ్రగ్స్ ఒక వ్యక్తిని మాత్రమే కాదు %-% ఒక తరం భవిష్యత్తును నాశనం చేస్తాయి. దేశ భద్రత, అభివృద్ధికి అవి పెద్ద అడ్డంకి. అందుకే ఈ సమస్యపై సమాజం మొత్తం మేల్కొని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో స్పందించాల్సిన అవసరం ఉంది. నేటి చర్యలే రేపటి రక్షణగా నిలుస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

# మామడ మండలంలో ఎమ్మెల్యే ఏలేటి పర్యటన...



**అక్షరవిజేతమామడ:**మండలంలోని పొన్కల్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం సందర్శించారు .ఈ సందర్భంగా పాఠశాలలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే గ్రామంలోని పాత చెరువు, కొత్తచెరువు తూములను పరిశీలించారు .అవి చెడిపోవడంతో నూతన తూములు నిర్మించడానికి నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కమల్ కోట్ గ్రామంలో రూ.అయిదు లక్షలతో యాదవ సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేసారు. అనంతరం సంఘ సభ్యులు ఎమ్మెల్యే నీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మండల నాయకులు బాపు రెడ్డి , రాజారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుధీర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జాలం సింగ్, రమణ,సూరి, తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ గింజల గురించి మీకు తెలుసా..? రోజూ తింటే అనేక లాభాలను అందిస్తాయి..!



ప్రస్తుతం చాలా మంది ఆరోగ్యంగా ఉండాలని చెప్పి ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకుంటున్నారు. పోషకాలు కలిగిన ఆహారాలను తింటున్నారు. అయితే వాస్తవానికి మనం తింటున్న పోషకాహారాలు కొన్నే. ఇంకా మనకు తెలియని ఎన్నో పోషకాహారాలు ఉన్నాయి. వాటిల్లో తోటకూర గింజలు కూడా ఒకటి. వీటినే అమరాంథ్ గింజలు లేదా రాజ్ గిరా విత్తనాలు అని కూడా పిలుస్తారు. ఈ గింజల గురించి చాలా మందికి తెలియదు. కానీ ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. తరచూ ఈ గింజలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. మధ్య, దక్షిణ అమెరికాలలో కొన్ని వందల సంవత్సరాల నుంచి ఈ గింజలను ఆహారంలో భాగంగా ఉపయోగిస్తున్నారు. ఇవి మన ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. అనేక పోషకాలను అందిస్తాయి. పలు వ్యాధులు నయం అయ్యేలా చేస్తాయి. ఈ గింజలను రోజూ తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# గూడు చెదిరింది గుండె పగిలింది



మూసీ ప్రక్షాళన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఆ నది ఒడ్డున నివసిస్తున్న వేల మంది బడుగు జీవుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నవి. గత్యంతరం లేని అట్టడుగువర్గాల ప్రజలు, ఇండ్లలో పాచి పనులు, చిత్తు కాగితాలు ఏరుకునేవాళ్లు, పూలమ్ముకునేవారు, పారిశుద్ధ్య కార్మికులు, వీధి వ్యాపారులు తదితరులు ఎక్కువగా మూసీ ఒడ్డున నివసిస్తున్నారు. అత్యంత అపరిశుభ్రమైన, దుర్గంధభరితమైన పరిసరాల్లో వారు ఉంటున్నారు. పైసా పైసా కూడబెట్టుకున్న తమ కష్టార్జితంతో చిన్నపాటి స్థలాన్ని కొనుగోలు చేసి అందులో రేకుల షెడ్డు నిర్మించుకుని గత 30-40 ఏండ్లుగా అక్కడే బతుకుతున్నారు. ప్రభుత్వానికి అన్నిరకాల పన్నులు కడుతున్నప్పటికీ, కనీస మౌలిక వసతులకు కూడా నోచుకోని నిరుపేదల గూళ్లను రాత్రికిరాత్రే కూల్చివేయడం బాధాకరం. ఒకప్పటి తాగునీటి వనరైన మూసీ నది కాలుష్య కాసారంగా మారడానికి ఉమ్మడి ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం. ఇండ్లు, పరిశ్రమలు, ఆసుపత్రుల నుంచి విడుదలయ్యే వ్యర్థాలు, రసాయనాలు యథేచ్ఛగా మూసీలో కలుస్తున్నా నాటి పాలకులు పట్టించుకోలేదు. అందుకే మూసీ మురికికూపంగా మారింది. వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లోంచి మూసీ, దామగుండం అడవుల్లో నుంచి ఈసా, కొండకోనల్లో నుంచి పారే చిన్నచిన్న వాగులు, వంకలు ఏకమై మూసీ నదిగా రూపాంతరం చెందాయి. హైదరాబాద్‌లో మురికికూపంలా కనిపించే మూసీ నది రంగారెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నది. 240 కిలోమీటర్లు ప్రయాణించే ఈ నది నల్లగొండ జిల్లాలోని వాడపల్లిలో కృష్ణా నదిలో కలుస్తుంది. మూసీ నీటితో పండించే కూరగాయలు, పండ్లు, ఆహారధాన్యాలు కూడా విషపూరిత రసాయనాలను కలిగి ఉన్నట్టు శాస్త్రవేత్తలు చెప్తుండటం ఆందోళనకరం. ప్రజల సంక్షేమం, ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి శ్రద్ధ, చిత్తశుద్ధి ఉంటే కాలుష్యానికి కారణమవుతున్న డ్రైన్లు, పారిశ్రామిక రసాయనాలు, జీవ వ్యర్థాలు మూసీలో కలవకుండా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. నాలుగు దశాబ్దాల నుంచి మూసీ ఒడ్డున నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ప్రత్యామ్నాయ నివాసాలను ఏర్పాటు చేయవచ్చు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం అలా చేయడం లేదు. మలక్‌పేట నుంచి హయత్‌నగర్ వరకు నిజాం కాలంలో గడ్డి పెంచుకోవటానికి గొల్లలకు ఇచ్చిన గడ్డి భూములను కబ్జా చేసి లేఔట్లుగా మార్చి రియల్ ఎస్టేట్ మాఫియా సొమ్ము చేసుకున్నది. పేద ప్రజల ఓట్ల కోసం 'మేమున్నాం.. మీకేం కాదు, ఇల్లు కట్టుకోండి' అంటూ రాజకీయ నాయకులు వారికి భరోసా ఇచ్చారు. దాంతో రెక్కలు ముక్కలు చేసుకొని సంపాదించిన సొమ్ముతో పాటు ఊర్లలో ఉన్న అరెకరం, ఎకరం అమ్ముకొని, అప్పోసొప్పో చేసి చాలా మంది నిరుపేదలు స్థలాలు కొని దశాబ్దాల క్రితం మూసీ ఒడ్డున ఇండ్లు కట్టుకున్నారు. ఇప్పుడు సుందరీకరణ పేరిట వారి గూడు చెదరగొట్టి, రెక్కలు విరగొట్టి, తరిమికొడితే వారి గుండె పగలదా? ప్రజా సంఘాల నిజనిర్ధారణ బృందానికి ఎదురైన కన్నీటి గాథలివీ. మనిషి ఆశాజీవి. కొందరు ఉన్న 53, 83 గజాల స్థలంలోనే లక్షలు ఖర్చు చేసి 2, 3 అంతస్తులు కట్టుకున్నారు. ఇద్దరు ముగ్గురు అన్నదమ్ములు ఒక్క ఇంట్లోనే వేర్వేరు పోర్షన్లలో ఉంటున్నవాళ్లు కూడా ఉన్నారు. వాళ్లెవరూ తమ ఇళ్లను వదిలి పోవడానికి సిద్ధంగా లేరు. ఎలాంటి సంప్రదింపులు, ముందస్తు నోటీసులు లేకుండా, ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా ఇండ్లను కూల్చడం నియంతృత్వం కాదా? 'మేం కూల్చితీరుతాం, మూసీ ప్రక్షాళన చేసి తీరుతా'మంటూ పాలకులు ప్రకటనలు చేయడం.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం కాదా? ఐదేండ్లు గ్యారెంటీ లేని తమకే అంత అహంకారముంటే ప్రభుత్వాలను మార్చే శక్తి ఉన్న ప్రజలకి ఎంత ధైర్యం ఉండాలి? ప్రభుత్వాలు మారుతుంటాయి, ప్రజలు మాత్రమే శాశ్వతం. ప్రజల ఉసురుపోసుకున్న ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవన్న తెలివి పాలకవర్గాలకు ఉండాలి. అసలు మూసీ ప్రక్షాళన చేయాల్సిన తీరు ఇది కాదు. మూసీ సుందరీకరణకు ముందే తొలుత ప్రభుత్వం చేయాల్సిన పనులు తక్షణ కర్తవ్యాలు కొన్ని ఉన్నాయి. ఆర్‌బీ-ఎక్స్, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లు అంటూ మార్క్ చేసిన ఇళ్లకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఆయా బస్తీలు, కాలనీల్లో ముందుగా ప్రకటించాలి. ఇళ్లను కూల్చి, మూసీ ప్రక్షాళన చేసిన తర్వాత ఆ స్థలాలను ఏం చేస్తారన్న ప్రణాళిక, డీపీఆర్‌లను ప్రజల ముందుంచాలి. ఇది కదా ప్రభుత్వం మొదటగా చేయాల్సింది. మూసీ ఒడ్డున ఉన్న తాత్కాలిక నివాసాలు, పక్కా ఇండ్లు, పట్టాదారులు, కిరాయిదారులను వివిధ క్యాటగిరీలుగా విభజించి న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలి. నగరం నడిబొడ్డున సొంత ఇళ్లను కోల్పోతున్న బాధితులకు ఏ రకమైన న్యాయం చేయనున్నారు? వాళ్లకు అదే ప్రాంతంలో ఇంటి స్థలాలను కేటాయిస్తారా? లేదా కేటాయించని పక్షంలో ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరాలు ఏమిటి? అన్నది స్పష్టం చేయాలి. చెరువులు, కుంటలను కబళించి వ్యాపార, విద్యా కేంద్రాలు, విల్లాలు నిర్మిస్తున్న బడాబాబుల కట్టడాలకు, పేదల ఇళ్లకు అసలు పోలికే లేదు. తమ దృష్టిలో అందరూ సమానమేనని ప్రభుత్వం చెప్తుండటం ఒక బూటకం. ఈ విషయం పాలకులతో పాటు ప్రజలకు కూడా బాగా తెలుసు. రాజ్యాంగబద్ధమైన నివాస హక్కు, జీవించే హక్కులకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్న విషయాన్ని ఈ సందర్భంగా పాలకులు గుర్తుంచుకోవాలి. 1946 డిసెంబర్ 3న భారత రాజ్యాంగ పరిషత్తులో లక్ష్యాల తీర్మానం ప్రవేశపెడుతూ దేశ ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డ అందించడమే రాజ్యాంగ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న విషయం విదితమే. అయితే, ఆ మాటలు నేటికీ అమలుకు, ఆచరణకు నోచుకోకపోవడం విచారకరం.

# పాల్కుర్కి ఎప్పటివాడు..?




తెలుగు సాహిత్య ఆకాశాన ఉజ్జ్వలమణి పాల్కుర్కి సోమన. దీప్తిమంతమైన విశిష్ఠ వైవిధ్య కవిత్వాన్ని అందించిన మహాకవి. తల్లి శ్రీరమాదేవి, తండ్రి విష్ణురామ దేవుడు. తుముకూరు జిల్లా (కర్ణాటక రాష్ట్రం)లో హాల్కుర్కె, తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాల్లో పాల్కుర్కి గ్రామాలున్నాయి. ఈతని సమాధి ఇక్కడ తెలంగాణలో ఉన్నది. సోమన ఉభయ భాషలలో రచనలు చేసినాడు. ఉభయ రాష్ట్ర వీర శైవులకు పూజ్యుడే. పాల్కుర్కి సోమనాథుడు ఏ కాలము వాడన్న విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. ప్రధానంగా రెండు వాదాలున్నాయి. కాకతీయ వంశమున రుద్రుని కాలము వాడన్న భావనల నుంచి పుట్టినవి ఇవి. ఈ రాజవంశాన రుద్రులిద్దరున్నారు. గణపతిదేవ చక్రవర్తి పెదనాన్న మొదటి రుద్రుడు. రుద్రమదేవి మనుమడు రెండవ ప్రతాపరుద్రుడు. వీరి కాలములు 12వ శ.(1132-1198), 14వ శ.(1292-1326) కనుక ఈ ద్వైవిధ్యము ఏర్పడినది. ఈ విషయమున అనేకులైన పండితులు పలు విధాలుగా చెప్పినారు. సీపీ బ్రౌ న్, కిట్టేల్, కందుకూరి వంటివారు చెప్పిన కాలానికి కొంత భిన్నత్వాలున్నా వారు ఆధారాలు ఏమీ ఇవ్వలేదు. వేటూరి ప్రభాకరశాస్త్రి గారు బసవ పురాణ పీఠిక (1926)లో సోమన క్రీ.శ.1132-1198 అని, మల్లంపల్లి సోమశేఖర శర్మ ఒక వ్యాసంలో (1945) అంబదేవుని శాసనం ప్రకారం 1290-1320 అని, నేలటూరి వేంకటరమణయ్య 'పాల్కుర్కి ఎప్పటివాడు' అన్న గ్రంథం (1955)లో 1280-1340 అని, బండారు తమ్మయ్య తన బసవ పురాణ పీఠికలో (తొలి రుద్రునికాలంగా) 1160-1240 అని రాశారు. కొమర్రాజు వారు చేసిన మొదటి రుద్రుని కాలము వాడన్న నిర్ణయంలో కొంత హేతువున్నది. పాల్కుర్కి సోమనాథుని తెలుగు కవులు (బహుశా వీరశైవ కాఠిన్యత వల్ల) స్మరింపకున్నను, కన్నడ కవి సోమరాజు తన ఉద్భట కావ్యంలో స్మరించినాడు. 'వృషభ స్తవామర మహీజారామనం సోమనం' (అనగా వృషభ శతకం రాసిన సోమనను) అని పేర్కొన్నాడు. ఈతను తన గ్రంథం శా.శ.1144లో రాసినానని చెప్పుకొన్నాడు. ఇది క్రీ.శ.1222. అంటే ఈ కావ్య నిర్మాణానికి ముందే సోమన ప్రసిద్ధుడై ఉన్నాడనేది నిర్వివాదాంశం. ఇది కాల నిర్ణయానికి ప్రధాన సాక్ష్యం. పండితారాధ్యుడికి (1110-1190) సమకాలికుడైన బెలిదేవి వేమ (1120-1190). (పండితుని సందర్శించిన సమకాలికుడు)నకు కుమారుడు (1140-1200) 20 సంవత్సరాలకు జన్మించినచో. మనుమడు(1160-1220) తర్వాత 20 సంవత్సరాలకు మూడో తరం) వాడగును. ఇతని శిష్యుడు పాల్కుర్కి (3 తరాలు) (గురువునకు పుత్ర సమానం అంటే మరో తరంగా శిష్యుడు) వేమన మనుమడు ఇవటూరి సోమనాథయ్య పాల్కుర్కి సోమనకు గురువు. అనగా సోమునికి పండితారాధ్యుడు, (తరమునకు 20 సంవత్సరాలు %శ% మూడు తరములు) 60 ఏండ్ల ముందువాడు. పండితారాధ్యుని కాలము (మృతి 1170) క్రీ.శ.1100-70 ప్రాంతం కనుక పాల్కుర్కి (1170) పండితారాధ్యుని కాలము అగుటకు అవకాశం ఉన్నది. బండారు తమ్మయ్య, నిడుదవోలు, వంగూరి సుబ్బారావు, వేటూరి వంటివారు దీన్ని తమ పీఠికల్లో బలపరిచినారు. చిలుకూరి నారాయణరావు పండితారాధ్య పీఠికలో సోమన రెండవ రుద్రుని కాలము వాడని వాదము చేసినాడు. మల్లంపల్లి సోమశేఖర శర్మ గారు మాత్రం (పై నలుగురిని వ్యతిరేకించి) అతనిని ద్వితీయ రుద్రుని కాలమువానిగా నిర్ణయించినాడు. అతడిచ్చిన ఆధారాలలో ఒకటి పిడుపర్తి సోమనాథుని బసవపురాణ కథనాలు. రెండవది నీలగంగవర శాసనం.

**పండితారాధ్యుడు క్రీ.శ.1169-70లో**
**శివైక్యం చెందినప్పుడు ఆ పీఠమును అతని శిష్యుడు దోనయ్య కుమారుడు కేదారయ్య ఎక్కినాడు. ఇతని కుమారులు నలుగురు.**
**1) మనుమ పండితుడు, 2)భీమనయ్య పండితుడు, 3) మహదేవయ్య,**
**4) చెన్నవిభుడు. వీరు నలుగురు.**

'తదీయ కేదార దీశికు గీత చరితు గాదిలి సుత చతుష్కము' అని తమ సంతానాలతో లోకాలను పునీతం చేస్తున్నారని పాల్కుర్కి చెప్పినాడు. ఇక్కడ పరిశీలించగా 'మనుమ' శబ్దం పౌత్రుడని గాక వ్యక్తి పేరుగా తోస్తోంది. ఇది పేరుగా గలవారు (నెల్లూరి 'మనుమ' సిద్ధి మొదలగువారు) తెలుగునాట ఉన్నారు. అలాగే ముదిగొండ వీరభద్రుని (నూతన కవి సూరన గురువు) వంశంలో 'మనుమ' ఆరాధ్యుడు ఉన్నాడు. కనుక మూడవ తరం అనడం కూడా సమంజసమే. శ్రీశైలానికి ఎక్కలేని మల్లికార్జున పండితుడు (క్రీ.శ.1120-1190) వృద్ధుడిగా 80 సంవత్సరాల వయస్సు గలవానిగా భావిస్తే అతని శిష్యుడు సమకాలికుడు అనంతర పీఠాధిపతి ఐన దోనయ్య (1150-1230) కేదారయ్య (1150-1230) (దోనయ్య కుమారుడు, పండితారాధ్యుల పీఠం ఎక్కినవాడు) మనుమ శిష్యుడు పాల్కుర్కి సోమన. గణపతి దేవ చక్రవర్తి 'పండితారాధ్యులు కొడ్కులకు' (పేరు పేర్కొనకుండా) గ్రామ దానము చేసిన గణపతి దేవుని అమాత్యుడు మల్లన వేయించిన ధర్మసాగరం (వరంగల్ జిల్లా) శాసనం లభిస్తోంది. శాసనకాలం దాంట్లో లేకున్నా నెల్లూరి విజయం (క్రీ.శ.1248 తరువాతది) శాసనం ఉంది. కేదారయ్యకు (1198-1262) బహుశా ఈ దానము చేసినాడు. బహువచనం గౌరవవాచకం. కనుక పాల్కుర్కి సోమనాథుడు అనేక తరముల తర్వాతివాడు కాక చాలా దగ్గరగా రెండు తరముల తర్వాతి వాడే అగును. అనగా సోమన 12వ శతాబ్దం వాడే అగుచున్నాడు. మొదటి రుద్రుని కాలమున జన్మించి గణపతి దేవుని కాలములో శివైక్యం చెందినాడనవచ్చు.


# అణచివేతపై మేధావుల మౌనం



పోయిన డిసెంబర్‌లో తెలంగాణకు కాంగ్రెస్ రూపంలో గ్రహణం పట్టింది. అయితే, దానికంటే ఒకటి రెండేండ్లకు ముందే తెలంగాణ మేధావులు అనబడేవారు కేసీఆర్ పాలన మీద ఉన్నవీ, లేనివీ ప్రచారం చేయడం మొదలైంది. 'వారికి అధికారం ఇచ్చి, మన మీద అంధకారపు నీడలు పరిచే అవకాశం ఇవ్వడానికి బాధ్యు లం మనమే కదా. మన చేతల ద్వారా, చేతల లేమి ద్వారా కూడా!'.. రాష్ట్ర పరిస్థితి గురించి చర్చ సందర్భంగా ఓ ఢిల్లీ జర్నలిస్టు అన్న మాటలివీ. కేసీఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదనో, పదవులు ఇవ్వలేదనో, ఇంకా ఏవేవో కారణాలతో ఆయన మీద కోపం పెంచుకొని పచ్చగా కళకళలాడుతున్న తెలంగాణపై కాయతొలిచే పురుగుల్లా ఆ మధ్య మేధావి వర్గం విరుచుకుపడ్డది. కాబట్టే, ఈ రోజు వారు రేవంత్ ప్రభుత్వపు అరాచకాలను మౌనంగా భరిస్తున్నరు, పదవుల ఆశకో, బెదిరింపుల భయానికో! నిజానికి వీరిలో ఎందరికో రేవంత్ వ్యక్తిత్వం వశపడుతలేదు. అట్లా అని నోరు తెరిచే పరిస్థితి లేదు. ఎందుకంటే, అవతల ఉన్నది బోళాశంకర చంద్రశేఖర్‌రావు కాదు, తేడా వస్తే అంతుచూసే రేవంత్‌రెడ్డి. ఎవరైనా ఊహించారా ఇంత పతనం? కోదండరాం అనుకున్నారా హైదరాబాద్‌కు కర్ఫ్యూ రోజులు రాబోతాయని? హరగోపాల్ సంతోషించే విషయమా హక్కులు అడుగుతున్న పోలీసులను శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తారని? ఆకునూరి మురళి శాంతిస్తారా ట్యాంక్‌బండ్‌పైన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అడ్డుగోడ కట్టడాన్ని చూసి? పది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్టత చెందింది. పదేండ్ల కేసీఆర్ పాలన ప్రతిరోజూ గుర్తుకువస్తున్నది జనానికి. ఇది బీఆర్‌ఎస్‌కు కరెక్షన్ కాలం అయితే, కాంగ్రెస్‌కు పోయే కాలం! ఎంత గొప్ప నాయకులైనా, ప్రభుత్వాలైనా ప్రజాగ్రహానికి గురవుతాయి. అయితే అందుకు ఐదేండ్లో, పదేండ్లో పడుతుంది. కానీ, నవమాసాలు కూడా నిండకుండానే కాంగ్రెస్ భ్రష్టుపట్టడానికి ఏకైక కారణం రేవంత్‌రెడ్డి. రెండో ఏకైక కారణం రాహుల్‌గాంధీ! 'తెలంగాణ లోగో మార్చడం పిచ్చి ఆలోచన' అని ఆంధ్రజ్యోతి రాధాకృష్ణే అన్నాడే? మరి రేవంత్‌కు అర్థం కాదా? ఆయనను సహిస్తున్న రాహుల్ గ్రహించలేడా? తన అసమర్థ పాలన, అమానవీయ స్పందన వల్ల ఎంత ప్రజాగ్రహం మూటగట్టుకున్నడో రేవంత్ ఇంటి దగ్గర పెంచిన సెక్యూరిటీయే తార్కాణం! సీఎం గురించి వాట్సాప్ వీడియోలలో బాధిత మహిళలు మాట్లాడుతున్న భాష ఇక్కడ రాయలేం కానీ, వారిది ధర్మాగ్రహం. కాసులు, కేసులకు అలవాటు పడి రాష్ట్రంలో జనాల గోడు పట్టించుకునే మూడ్‌లో లేదు రాహుల్‌గాంధీ! మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల కోసం మూసీ జనాన్ని ముంచో, అదానీని ప్రాధేయపడో డబ్బులు తెమ్మన్న రాహుల్ ఏ మొహం పెట్టుకొని నిలదీయగలడు? ఒకవైపు కాంగ్రెస్ అధిష్ఠానానికి కప్పం కడుతూ, మరోవైపు బీజేపీ అధిష్ఠానంతో టచ్‌లో ఉన్నడు రేవంత్. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రుల ప్రవర్తన ఇదే చెప్తున్నది. హైడ్రా అంశంలో, కొండా సురేఖ విషయంలో ప్రభుత్వంపై కోర్టులు సహా జన బాహుళ్యం దుమ్మెత్తి పోసినా రేవంత్ పట్టించుకోవడం లేదు సరికదా, ఎవరు అడ్డొచ్చినా తాను మారనంటూ పబ్లిక్‌గానే చెప్తున్నడు. విదేశాల్లోనూ, దేశంలోనూ ఫేక్ కంపెనీలు, మోసపు చరిత్ర ఉన్న కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టులు ఇవ్వజూపుతున్నాబీ రాష్ట్ర బీజేపీ నాయకులు అడపాదడపా విమర్శలకు పరిమితం అవుతున్నరు తప్ప, ఒక్కదానిపై విచారణ కోరడం లేదు, హెచ్చరికా లేదు. మోదీ అనుగ్రహం రేవంత్‌కు పుష్కలంగా ఉన్నదని ఢిల్లీ వర్గాలు బల్లగుద్ది చెప్తున్నయి. 'కాంగ్రెస్ అంటే నాకెందుకో ఓ మూల కొంత గౌరవం ఉండేది. ఎంత కాదనుకున్నా, చాలా అసంతృప్తి ఉన్నా, కొంత లౌకికవాదం, కొంత సోషలిజం దాంట్లో ఇంకా మిగిలి ఉన్నాయని. కానీ, ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు, పార్టీ, నేతలు, ప్రభుత్వాన్ని చూస్తుంటే అయ్యో ఇది కాదే నా ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ అనిపిస్తున్నది. ప్రభుత్వ నిర్వహణ పరంగా బీఆర్‌ఎస్ చేసిన ప్రత్యేకమైన, తీవ్రమైన తప్పిదాలు కనబడలేదు. కొత్త సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, రైతుబంధు ఇలా దాదాపు అన్ని వర్గాలను సంతోషపరిచినట్టే కనబడింది. పేదల పార్టీ అనుకున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా తన ఇమేజ్‌కు తగ్గ ఒక్క పనీ చేయలేదు. సరికదా పూర్తిగా వ్యతిరేకంగా ప్రవర్తించడం చాలా ఆశ్చర్యకరంగా ఉన్నది. ముఖ్యంగా హైడ్రా పేరుతో అది పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న తీరు, సినీ నటి వ్యవహారంలో ప్రవర్తించిన తీరు చూస్తుంటే అసలు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పుడు అధికారంలో ఉన్నది కాంగ్రెస్సేనా అనే అనుమానం వస్తున్నది.' అన్నరు సెంటర్ ఫర్ సోషల్ డైలాగ్ డైరెక్టర్ డాక్టర్ అవధానం రఘు కుమార్ అనే న్యాయవాది. అసలు తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు, టీడీపీ బీ టీం, లేదా బీజేపీ బీ టీం అని ఆయనను ఊరడిస్తున్నరు మిత్రులు! అంతిమంగా చెప్పేదేమంటే రేవంత్‌రెడ్డి రాబోయే రోజుల్లో మరిన్ని తప్పులు, మరింత విధ్వంసం, ఇంకింత అరాచకం చేస్తడు. కేటీఆర్, హరీశ్‌లే కాదుబీ ఎవరు తనను నిలదీసినా తట్టుకోలేడు. ఎంతటి దుర్మార్గానికైనా తెగబడతడు. అది సత్యం!

# మేధావులు ఇంత దివాంధులా?

దివాంధులైన మేధావులని అంటున్నప్పుడు వారెవరైనదీ ప్రత్యేకంగా పేర్లు రాయనక్కరలేదు. వారి పేర్లు తెలంగాణ ప్రజలకు ఇప్పటికే తెలిసిపోయాయి. నల్లనివాడు కమల నయనంబులవాడు అన్నట్లుగానన్నమాట. ఇప్పుడు సూటిగా విషయంలోకి వద్దాం. ప్రపంచ ప్రసిద్ధమైన జర్నల్ 'ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీ' (ఈపీడబ్ల్యూ) ఇటీవల దేశంలోని వివిధ రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులపై, అభివృద్ధిపై ఒక పరిశోధనా కథనాన్ని ప్రచురించింది. దానిని ఈ మేధావులు తప్పక చూసే ఉంటారు. అది వారికి ఆరాధనీయమైన జర్నల్ గనుక చూడకపోయే అవకాశమే లేదు. అందులో తమ వ్యాసాలు వస్తే ఎంతో గొప్ప అని వారు తహతహలాడుతుంటారు కూడా. అటువంటి జర్నల్‌లో, కేసీఆర్ నాయకత్వాన తెలంగాణ అభివృద్ధి గురించి ఏమని రాశారు? వీరు ఆ ప్రభుత్వంపై కక్ష గట్టి, నిరంతరం దుమ్మెత్తి పోసినట్టుగానా, లేక అందుకు భిన్నంగానా? బీఆర్‌ఎస్ పాలనలో తప్పులు ఎన్నలేమని కాదు. మేధావులు మంచి చెడులు రెండింటినీ మాట్లాడాలి. వారి దృష్టి సమాజ శ్రేయస్సు, తెలంగాణ అభివృద్ధి కావాలి గనుక. కానీ, పదేండ్లలో ఎన్నడూ, ఏ విషయంలోనూ వారట్లా వ్యవహరించలేదు. బీఆర్‌ఎస్‌పై,కేసీఆర్‌పై కక్షగట్టి దివాంధులుగా మారారు. వాస్తవానికి అప్పటి ప్రభుత్వపు అభివృద్ధి విజయాలు, ఆర్థిక విజయాలు, సంక్షేమ విజయాల గురించి ప్రభుత్వం స్వయంగా చెప్పుకున్న వాటిని స్వోత్కర్ష అంటూ తోసిపుచ్చజూసినా, తరచుగా ఎన్నెన్నో కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థలు, స్వతంత్ర సంస్థలు, ఈ దివాంధ మేధావులే మెచ్చే జాతీయస్థాయి నిపుణులు, మరొక వైపు అంతర్జాతీయ సంస్థలు, దేశీయ, అంతర్దేశీయ పారిశ్రామిక సంస్థలు గుర్తిస్తూనే ఉండటం తెలియనిది కాదు. కండ్లు తెరిచి ఓపెన్ మైండ్‌తో ఉంటే ఇక్కడి మేధావులు కూడా చూడగలదే. దేశంలోని వెనుకబడిన ప్రాంతాలలో ఒకటిగా పేరుబడిన తెలంగాణ ప్రాంతం, ఉమ్మడి రాష్ట్రపు ఘనమైన పరిపాలనకు దూరమైతే ఏమైపోగలదోనని ఘనత వహించిన ఆర్థిక శాస్త్రవేత్త అయిన అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌తో సహా తెలంగాణ 'శ్రేయోభిలాషులు' పలువురు చింతాక్రాంతులు కావటం తెలిసిందే. ఉమ్మడి పాలక మహాశయులైతే గుడ్లురుముతూ ఎన్నెన్నో భయాలు పెట్టారు. ఆ తరహా మాటలను, ప్రచారాలను జాతీయంగా, అంతర్జాతీయంగా ఎందరో నమ్మారు కూడా. కానీ, ఆచరణలో అందుకు పూర్తి విరుద్ధంగా జరుగుతుండటం, వివిధ రంగాలలో అభివృద్ధి అంతా కండ్ల ఎదుటనే కనిపిస్తుండటంతో అదే మన్మోహన్‌సింగ్‌తో సహా అందరూ నిరుత్తరులు కావటమో, ప్రశంసించటమో చూశాము. ఆయా గణాంకాలు, గ్రాఫ్‌లు ఉమ్మడి రాష్ట్ర కాలంతో, దేశంలోని ఇతర రాష్ట్రాలతో, 2000వ సంవత్సరంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలతో పోలికలూ అందుకు భిన్నంగా మాట్లాడలేని పరిస్థితిని సృష్టించాయి. అయితే ఇదంతా కండ్లూ, చెవులూ తెరుచుకొని ఉండిన ఇతరుల మాట. గమనార్హమైన విషయమేమంటే, ఆ ఇతరులలో తెలంగాణను నానా విధాలుగా శపించిన సీమాంధ్ర పాలకవర్గాలు, మేధావి వర్గాలు, కమ్యూనిస్టు కామ్రేడ్ మహాశయులు సైతం ఉన్నారు. వారు ఒకవేళ పైకి మాట్లాడకున్నా మనసులో గుర్తించారు. ఆ ప్రాంతపు సామాన్య ప్రజల సంగతి వేరు. వారు తెలంగాణ విడిపోతే ఎట్లా అని రకరకాల భయాలు పెట్టుకున్నారు గానీ ఈ ప్రాంతాన్ని ద్వేషించటం గాని, దీనిని కబళించటం ఎట్లాగా అని కుయుక్తులు పన్నటం గాని చేయలేదు. తెలంగాణ తాము ఊహించనిరీతిలో అభివృద్ధి చెందుతుండటం చూసి మెచ్చుకున్నారు, సంతోషించారు. తాము తెలంగాణకు వచ్చివేయాలని, లేదా తమ రాష్ట్రం కూడా తెలంగాణ వలె అభివృద్ధి చెందాలని ఆలోచనలు చేశారు. ఊరంతా ఒక దారైతే ఉలిపి కట్టెది మరో దారి అన్నట్లు వికారమైన రీతిలో ప్రవర్తించింది ఎవరు? సమాధానం తిరిగి అదే. ఇప్పుడు ఈపీడబ్ల్యూ వ్యాసానికి ఈ మేధావి బృందాల స్పందన ఏమిటో తెలియదు. అక్టోబర్ 19వ తేదీతో వెలువడిన ఆ వ్యాస రచయితలు గోవింద్ భట్టాచార్జీ, మేఘనా అగర్వాల్ తక్కువ స్థాయి వారేమీ కాదు. భట్టాచార్జీ కాగ్ మాజీ డైరెక్టర్ జనరల్. ప్రస్తుతం ఫరీదాబాద్‌లోని అరుణ్‌జైట్లీ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌లో పనిచేస్తున్నారు. మేఘనా అగర్వాల్ కూడా అక్కడే. కనుక వారినెవరూ బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అనుకూలంగా కావాలని రాశారనలేరు. పైగా వారి రచన అన్ని రాష్ట్రాల గురించిన విశ్లేషణ. అందులో భాగంగా తెలంగాణ విశేషాలు తేటతెల్లమయ్యాయి. ఆ విశేషాలు ఏమిటో ముందు క్లుప్తంగా చూద్దాము. ఆ వ్యాసం శీర్షిక 'ఏన్ ఇండెక్స్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌బై ఇండియన్ స్టేట్స్'. అందులో పేర్కొన్న దాని ప్రకారం, రుణ నిర్వహణలో దేశంలో ఒడిశాది మొదటిస్థానం కాగా, తెలంగాణ రెండవ స్థానంలో నిలిచింది. వనరుల నిర్వహణలో గోవా, తెలంగాణలవి మొదటి రెండు స్థానాలు. తెలంగాణది వ్యయ నిర్వహణ సూచీలో 13వ స్థానం, సబ్సిడీల కోసం వ్యయంలో 5 కాగా, ఓవరాల్ ర్యాంక్ 9. ఈ విశ్లేషణ కోసం దేశంలోని 28 రాష్ట్రాలను 18 జనరల్ రాష్ట్రాలుగా, 10 ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలుగా వర్గీకరించారు. జనరల్ రాష్ట్రాలలో మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్, తమిళనాడు, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, కేరళ, హర్యానా, పశ్చిమబెంగాల్, పంజాబ్, మధ్యప్రదేశ్, బీహార్ వంటివాటిని మించిపోయి తెలంగాణ ఈ ర్యాంకులను సాధించింది. నిజానికి బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ కొత్త రాష్ట్రం అయినప్పటికీ ఈ విధంగా ఆర్థిక పరిపుష్టిని పొందినట్లు ఈపీడబ్ల్యూ వ్యాసానికి ముందుకాలంలోనూ కాగ్‌తో పాటు రిజర్వ్ బ్యాంక్, ప్రధానమంత్రి ఆర్థిక సలహామండలి పేర్కొన్నాయి. అదంతా ఆయా సమయాలలో వార్తలలో వెలువడినటువంటిదే. అయినప్పటికీ అప్పులు అప్పులంటూ, అభివృద్ధి శూన్యమంటూ 365 రోజులూ కాంగ్రెస్, బీజేపీ, కమ్యూనిస్టులు ప్రచారాలు చేయటం షరామాములు రాజకీయమని అర్థం చేసుకోవచ్చు. కానీ, మేధావులనబడే వారు కూడా అదే పని చేయటాన్ని ఎట్లా పరిగణించాలి? బీఆర్‌ఎస్ పాలనలో తప్పులు ఎన్నలేమని కాదు. మేధావులు మంచి చెడులు రెండింటినీ మాట్లాడాలి. వారి దృష్టి సమాజ శ్రేయస్సు, తెలంగాణ అభివృద్ధి కావాలి గనుక. కానీ, పదేండ్లలో ఎన్నడూ, ఏ విషయంలోనూ వారట్లా వ్యవహరించలేదు. బీఆర్‌ఎస్‌పై, కేసీఆర్‌పై కక్షగట్టి దివాంధులుగా మారారు. అప్పటి పాలనలో ఒక్కటంటే ఒక్క మంచి అయినా వారికి కనిపించలేదు. రాత్రింబవళ్లు చెడు-చెడు అన్నదే వారి ప్రచారమైపోయింది. చివరికి గత ఎన్నికలలో కాంగ్రెస్ ప్రచార రథాలకు జెండాలూపే స్థాయికి పతనమయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక దశాబ్దాల పాటు తెలంగాణను ఎట్లా దోపిడీ చేశాయో, ఎట్లా సీమాంధ్ర ధనిక వర్గాలకు తాకట్టు పెట్టాయో, తెలంగాణ ప్రజల వివిధ ఉద్యమాలను ఏ విధంగా అణచివేశాయో, నక్సలైట్ల పేరిట వేలాది మంది యువతీ యువకులను, ఇతర తరగతుల ప్రజలను ఎట్లా కాల్చి చంపాయో అన్నీ మరిచిపోయి మరీ జెండాలు ఊపారు. సీమాంధ్ర ధనిక, పాలకవర్గాల మోచేతి నీళ్లను దశాబ్దాల పాటు తాగి తెలంగాణను దగా చేసిన వారికి బానిసకొక బానిస అన్నట్లు మారారు. తిరిగి ఇప్పుడు చేస్తున్నదేమిటి? కాంగ్రెస్ పాలనలో కండ్ల ఎదుట ఇన్నిన్ని వైఫల్యాలు, అన్యాయాలు, అణచివేతలు జరుగుతున్నా కిక్కురుమనరు. ఎక్కడైనా ప్రశ్నలు ఎదురైతే నేల చూపులు చూస్తారు. నూటొక్క సాకులు వెతుకుతారు. ఈ విధమైన నిన్నటి ప్రవర్తనను, ప్రస్తుత ప్రవర్తనను గమనించినపుడు, వీరిని ఈ రెండు ధోరణులలోనూ ఏవో స్వప్రయోజనాలు ఆశించినవారని ఎందుకు భావించకూడదు? దివాంధులని ఎందుకు పిలవరాదు? ఒకవిధంగా అది కూడా సరికాదు. ఎందుకంటే, గుడ్లగూబలకు దివాంధత్వం ప్రకృతిలో సహజమైన రీతిలో కలిగినటువంటిది. కానీ ఈ మేధావులు దివాంధత్వం వారు స్వప్రయోజనాలతో పాటు, మనకు తెలియని మరేవో కారణాలతో కావాలని తెచ్చి పెట్టుకున్నటువంటిది. అది ప్రస్తుతం చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు వైఫల్యంలో, సమస్యల పరిష్కార వైఫల్యంలో, వివిధ వర్గాల ప్రజల నిరసనల అణచివేతలో, నిరంతరం అబద్ధాలూ బుకాయింపులతో విషయాలను దాటవేయటంలో కనిపిస్తున్నది. అయినప్పటికీ దివాంధ మేధావులు తమ గాఢ నిద్రలను నటిస్తూనే ఉన్నారు. ఒక కమ్యూనిస్టు పార్టీ తమకు భిక్షగా లభించిన ఒక్క సీటుతో ఇంకా పరవశిస్తూనే ఉన్నది. మరొక కమ్యూనిస్టు పార్టీ అర్ధమనస్కపు కలవరింతలలో ఉన్నది. చివరగా మరొకసారి ఈ మేధావి మహాశయుల గురించి చెప్పుకోవాలంటే, వారు తాము నివసించే నగరాలలో గాని, గ్రామాలలో గాని ప్రజలను కలవక, ఓపెన్‌మైండ్‌తో మాట్లాడక, ఉష్ట్ర పక్షి జీవితాలలో ఆనందం పొందుతున్నారు.



## తెలంగాణకు మూడురోజులు వర్ష సూచన



తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతంలో ఉన్న దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఒడిశా ప్రాంత్రంలో సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతూ.. ఎత్తుకు వెళ్లేకొలది దక్షిణ దిశగా వంగి ఉందని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. అలాగే, శుక్రవారం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుపడే అవకాశాలున్నాయని వివరించింది.

Printed, editor publisher owned byMEDABOYINI PRASADH.NO-3-53, VENKATAPURAM, DHONE MANDALAM, KURNOOL, ANDHRA PRADESH 518225. Published by UTTEJITA PRINTERS46-801 U2, BUDHAW AR PETA, KURNOOL, ANDHRA PRADESH-518001,Gmail ID Prasadyadav0096@ gmail.com. APTEL/25/A1325- phone number-7569999947

# ఎఫ్టీసీసీఐ అధ్యక్షుడిగా రవికుమార్



హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): తెలంగాణ వాణిజ్య, పారిశ్రామిక సమాఖ్య (ఎఫ్టీసీసీఐ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను నూతన అధ్యక్షుడిగా ప్రముఖ టెక్నోక్రాట్ రాచకొండ రవికుమార్, ఉపాధ్యక్షుడిగా కేకే మహేశ్వరి ఎన్నికైనట్టు ఎఫ్టీసీసీఐ తెలిపింది. రవికుమార్ ప్రస్తుతం జెటాటెక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తుండగా, కేకే మహేశ్వరి సీఐఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ సీఎండీగా సేవలందిస్తున్నారని పేర్కొన్నది.

# బాలెనో, ఎర్టిగా వాహనాలు ప్రియం




మారుతి సుజుకీ..ఎర్టిగా, బాలెనో వాహన ధరలను 1.4 శాతం వరకు పెంచుతున్నట్టు ప్రకటించింది. ఈ రెండు మాడళ్లలో భద్రత ప్రమాణాలను మెరుగుపర్చడంలో భాగంగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను నెలకొల్పింది. దీంతో వీటి ధరలను పెంచాల్సి వచ్చిందని కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ బాలెనో రూ.6.7 లక్షల నుంచి రూ.9.92 లక్షల లోపు, ఎర్టిగా రూ.8.97 లక్షల నుంచి రూ.13.25 లక్షల లోపు లభించనున్నాయి.

# నిధుల సేకరణలో ఎస్బీఐ




దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)..ఈక్విటీ, డెబిట్ మార్కెట్ల నుంచి రూ.45 వేల కోట్ల నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. దీంట్లో క్యూఐపీ ద్వారా రూ.25 వేల కోట్ల నిధులు కూడా ఉన్నాయి. బుధవారం బ్యాంక్ క్యూఐపీల విక్రయాన్ని ప్రారంభించింది. దీంతోపాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా బాండ్లను విక్రయించడంతో మరో రూ.20 వేల కోట్లను సమీకరించాలని యోచిస్తున్నది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ రూ.15 వేల కోట్లను క్యూఐపీ ద్వారా సేకరించిన విషయం తెలిసిందే.

## చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం..

# సోషల్ మీడియా ద్వారా యూజర్లు ఫిర్యాదు




ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌బాట్ చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. చాట్‌బాట్‌ను ఓపెన్ చేస్తుంటే.. ఎర్రర్ మెసేజ్‌లు వస్తున్నాయి. చాట్ హిస్టరీ లోడ్ అవ్వట్లేదు. దీనిపై యూజర్లు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు. డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. భారత్ సహా ఉత్తర అమెరికా, ఐరోపా, ఆసియా దేశాల్లోని యూజర్లు ఈ సమస్యలు ఎదుర్కొన్నారు. దాదాపు 82 శాతం మంది యూజర్లు చాట్‌జీపీటీ సేవలు పొందలేకపోతున్నారు. మొబైల్ యాప్, వెబ్ రెండింటిలోనూ ఈ సమస్యను ఎదుర్కొన్నట్లు యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అంతేకాదు లాగిన్, నెట్‌వర్క్ ఎర్రర్, యాప్ సంబంధిత ఇతర సమస్యలు కూడా ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. తాజా సమస్యపై 'ఓపెన్‌ఏఐ సంస్థ స్పందించింది. సమస్యను గుర్తించామని, దాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. చాట్‌జీపీటీ రికార్డ్ మోడ్, సోరా, కోడెక్స్ వంటి సేవల్లో అంతరాయం ఉన్నట్లు తెలిపింది.

# హెచ్ఐవీకి అరబిందో ఔషధం




హైదరాబాద్, జూలై 15: అరబిందో ఫార్మా.. హెచ్ఐవీని నియంత్రించే ఔషధాన్ని విడుదల చేయబోతున్నది. ఇందుకు సంబంధించి మెడిసిన్స్ పెటెంట్ పూల్, వివ్ హెల్త్‌కేర్‌లతో వాలంటరీ లైసెన్సింగ్ అగ్రిమెంట్‌ను కుదుర్చుకున్నది. ఔషధాన్ని తయారు చేయడంతోపాటు 133 దేశాలకు ఎగుమతి చేయాలనుకుంటున్నది. ప్రస్తుతం హెచ్ఐవీ చికిత్స కోసం వినియోగిస్తున్న క్యాబోటెగ్రావీర్‌కు జనరిక్ వెర్షన్‌గా ఈ ఔషధాన్ని రూపొందిస్తున్నది.

# తల్లిదండ్రులకు బిగ్ అప్డేట్.. వెంటనే ఇలా చేయకపోతే మీ పిల్లల ఆధార్ రద్దవుతుంది..

చిన్నారుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్‌కు సంబంధించి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కీలక అలర్ట్ జారీ చేసింది. చిన్నారికి ఏడేళ్లు వచ్చినా బయోమెట్రిక్ వివరాలు అప్డేట్ చేయకపోయి ఉంటే.. ఆ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని తల్లిదండ్రులకు, సంరక్షకులకు సూచించింది. ఈ మేరకు కీలక ప్రకటన విడుదల చేసింది. 5 నుండి 7 సంవత్సరాల వయస్సు గల పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆధార్ బయోమెట్రిక్‌లను వీలైనంత త్వరగా అప్‌డేట్ చేయాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ రిమైండర్ లో పేర్కొంది. ఆధార్ నమోదు కేంద్రాలలో 7 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బయోమెట్రిక్ నవీకరణలు ఉచితం అని పేర్కొంది. అయితే, 7 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలకు అప్డేషన్ ప్రక్రియ ఆలస్యం అయితే.. ఆధార్ నంబర్‌ను రద్దు చేయవచ్చు లేదా.. ఆలస్యమైన అప్డేషన్లకు రూ.100 రుసుము వర్తిస్తుంది.




### ఈ అప్డేషన్ ఎందుకు ముఖ్యమైనది?

"నవీకరించబడిన బయోమెట్రిక్‌తో కూడిన ఆధార్ జీవన సౌలభ్యాన్ని సులభతరం చేస్తుంది.. పాఠశాల అడ్మిషన్లు, ప్రవేశ పరీక్షలకు నమోదు చేసుకోవడం, స్కాలర్‌షిప్‌ల ప్రయోజనాలను పొందడం, (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) పథకాలు లాంటి మొదలైన సేవలను పొందేందుకు ఆధార్ అప్డేట్ గా ఉండటం ముఖ్యం.. ఏడేళ్లు దాటిన బయోమెట్రిక్ వివరాలు అప్డేట్ చేయకపోతే.. ఆధారం నంబర్ డీయాక్టివేట్ అవుతుంది.." అని నొక్కి చెప్పింది. తల్లిదండ్రులు/సంరక్షకులు తమ పిల్లలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించింది.

### ఇది ముందుగా ఎందుకు చేయలేము?..

"ఐదేళ్ల లోపు పిల్లల ఆధార్ నమోదు కోసం వేలిముద్రలు.. ఐరిస్ బయోమెట్రిక్స్ సేకరించబడవు.. ఎందుకంటే అవి ఆ వయస్సులో పరిపక్వత చెందవు" అని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి, పిల్లల ఆధార్‌తో అనుసంధానించబడిన రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌లకు హెచ్చరికలను పంపడం ప్రారంభించింది.. తల్లిదండ్రులను తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ పూర్తి చేయాలని కోరింది.

పిల్లల ఆధార్ బయోమెట్రిక్‌ల అప్డేషన్ కోసం ఇలా చేయండి..

సమీపంలోని ఆధార్ సేవా కేంద్రాన్ని లేదా అధీకృత కేంద్రాన్ని సందర్శించండి.

అవసరమైన పత్రాలను సిద్ధం చేయండి

పిల్లల ఆధార్ కార్డును తీసుకెళ్లండి.

జనన ధృవీకరణ పత్రం లేదా పాఠశాల వంటి సహాయక పత్రాలు అవసరం కావచ్చు.

నవీకరణ ఫారమ్ నింపండి..

అవసరమైన వివరాలను అందించి, కొత్త వేలిముద్రలు, ఐరిస్ స్కాన్.. ఛాయాచిత్రాన్ని సమర్పించండి.

ప్రక్రియ పూర్తైన అనంతరం రసీదు పొందండి

సమర్పించిన తర్వాత, మీరు అప్‌డేట్ రిక్వెస్ట్ నంబర్ తో కూడిన రసీదు స్లిప్‌ను అందుకుంటారు.

ట్రాక్ అప్‌డేట్ స్థితి.. దీని ద్వారా ఆధార్ అప్డేషన్ ను తనిఖీ చేయొచ్చు..

వెబ్‌సైట్‌లోని ని ఉపయోగించి ఆన్‌లైన్‌లో నవీకరణ స్థితిని తనిఖీ చేయవచ్చు..

15 ఏళ్ల వయసులో రెండవ అప్‌డేట్ కూడా అవసరమే..

పిల్లలకి 15 ఏళ్లు నిండినప్పుడు మరొక బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరి అని తల్లిదండ్రులకు గుర్తు చేసింది.. ఎందుకంటే కౌమారదశలో శారీరక లక్షణాలు మారుతాయి. చివరి నిమిషంలో వచ్చే ఇబ్బందులను నివారించడానికి.. ఆధార్-లింక్డ్ సేవలకు అంతరాయం లేకుండా యాక్సెస్ ఉండేలా చూసుకోవడానికి తల్లిదండ్రులు వీలైనంత త్వరగా ప్రక్రియను పూర్తి చేయ ప్రకటనలో తెలిపింది.

# పన్నులు పిండేస్తున్నారు.. గత 11 ఏండ్లలో 274 శాతం పెరుగుదల




దేశంలో ఏటా ప్రత్యక్ష పన్ను వసూళ్లు పైపైకి.. వార్షిక వసూళు రూ.7 లక్షల కోట్ల నుంచి 27 లక్షల కోట్ల వరకు ఎగిసిన వైనం కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు పన్నులతో ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తున్నది. 11 ఏండ్ల క్రితం గద్దెనెక్కిన ఈ ప్రభుత్వ పెద్దలు.. పన్ను పోటును మరింత పదునెక్కించారు మరి. ఈ దశాబ్దానికిపైగా కాలంలో దేశంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఏకంగా 274 శాతం పెరిగిపోయాయంటే పన్నుల భారం ఏ స్థాయిలో ఎక్కువైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కాంగ్రెస్ నేతృత్వంలోని గత యూపీఏ సర్కారు హయాంలో చివరి ఆర్థిక సంవత్సరమైన 2013-14లో రూ.7.22 లక్షల కోట్లుగా ప్రత్యక్ష పన్నుల వసూళ్లుంటే.. గత ఆర్థిక సంవత్సరం (2024-25) రూ.27.03 లక్షల కోట్లుగా ఉన్నాయి.

### కొత్త పన్ను విధానంతో..

కొత్త ఆదాయ పన్ను విధానంతో పన్ను మినహాయింపులు, కోతలకు తావు లేకుండా చేశారని కేంద్ర ప్రభుత్వంపై పలువురు ఆర్థిక నిపుణులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాత పన్ను విధానంలో సేవింగ్స్‌కు, పెట్టుబడులకు ప్రాధాన్యత ఉండేదని, దీంతో దేశం పొదుపు దిశగా నిర్మాణాత్మకంగా అడుగులేసిందని పేర్కొంటున్నారు. అయితే ప్రతీ బడ్జెట్‌లో పాత పన్ను విధానానికి స్వస్తి పలికేలా.. కొత్త పన్ను విధానంలోనే మార్పులు చేస్తున్నారని, ఇది సరికాదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. ఖజానాను నింపుకోవడానికి ప్రజలపై పన్నుల భారాన్ని మోపడం తగదని చెప్తున్నారు. నిజానికి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు కూడా ఏటేటా పెరుగుతూపోతున్న సంగతి విదితమే. దీంతో అటు ప్రత్యక్ష, ఇటు పరోక్ష పన్నుల్ని ప్రజానీకం నుంచి సర్కారు పిండుకుంటున్నట్టవుతున్నది.

### రిఫండ్స్ విషయానికొస్తే..

ఈ 11 ఏండ్లలో రిఫండ్స్ కూడా 474 శాతం పెరిగినట్టు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు చెప్తున్నది. 2013-14లో రూ.83,008 కోట్లుగా ఉన్న రిఫండ్స్.. 2024-25లో రూ.4,76,743 కోట్లుగా ఉన్నట్టు తేలింది. 2014 నుంచి ఇప్పటిదాకా చూసినైట్టెతే ఐటీ రిటర్న్లు దాఖలుచేసేవారు 133 శాతం పెరిగారు. 2024-25లో 8.89 కోట్లకుపైగా ట్యాక్స్‌పేయర్స్ ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నులను దాఖలు చేశారు. 2013-14లో 3.8 కోట్లుగానే ఉన్నారు. కాగా, గత 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10 వరకు రిఫండ్స్ అనంతరం నికర ప్రత్యక్ష పన్నుల ఆదాయం రూ.73,893 కోట్లుగా ఉన్నది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10దాకా రూ.1.02 లక్షల కోట్లుగా నమోదైంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఈసారి రూ.6.65 లక్షల కోట్లుగా, పోయినసారి రూ.6.44 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏడాది క్రిందటితో పోల్చితే 3.17 శాతం పెరిగాయి.

## ఇండియన్ విద్యార్థులకు గూగుల్ బంపరాఫర్..

# ఏడాది పాటు అడ్వాన్స్‌డ్ ఏఐ టూల్స్ ఫ్రీ..ఫ్రీ..!

గూగుల్ అడ్వాన్స్‌డ్ ఏఐ టూల్స్ ఏడాది పాటు ఉచితంగా వినియోగించుకునేందుకు భారతీయ విద్యార్థులకు అవకాశం కల్పిస్తోంది. దాదాపు రూ. 19,500 ధరకు లభించే ఈ ప్లాన్, హోంవర్క్, రైటింగ్, వీడియో జనరేషన్ టూల్స్ భారతీయ విద్యార్థులకు మాత్రం ఉచితంగానే యాక్సెస్ అందిస్తుంది. జెమినీ ఫర్ స్టూడెంట్స్ పేరిట.. హైదరాబాద్, జులై 17: ఇండియన్ విద్యార్థులకు గూగుల్ అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. గూగుల్ అడ్వాన్స్‌డ్ ఏఐ టూల్స్ ఏడాది పాటు ఉచితంగా వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. దాదాపు రూ. 19,500 ధరకు లభించే ఈ ప్లాన్, హోంవర్క్, రైటింగ్, వీడియో జనరేషన్ టూల్స్ భారతీయ విద్యార్థులకు మాత్రం ఉచితంగానే యాక్సెస్ అందిస్తుంది. జెమినీ ఫర్ స్టూడెంట్స్ పేరిట ఈ అవకాశాన్ని అందిస్తుంది. 18 ఏళ్లు అంతకు పై వయసు కలిగిన విద్యార్థులు ఏడాది పాటు %+శీశీస్త్రశ్రీవ ూ× ْాతీశీ% ప్లాన్ ఉచిత సబ్‌స్క్రిప్షన్‌ను పొందొచ్చుట. ఇందులో 2 టీబీ క్లౌడ్ స్టోరేజీ కూడా ఉచితంగా లభిస్తుంది. జెమినీ సేవలను ఉపయోగించుకోవడానికి విద్యార్థులు ముందుగా గూగుల్ ఆఫర్ పేజీ ద్వారా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. నమోదుకు సెప్టెంబరు 15, 2025వ తేదీని చివరి తేదీగా గూగుల్ నిర్ణయించింది. ఒకసారి నమోదు చేసుకున్న తర్వాత గూగుల్లో పవర్‌ఫుల్ ఏఐ మోడల్ అయిన జెమినీ 2.5 ప్రోను ఉపయోగించుకోవచ్చు. సబ్‌స్క్రిప్షన్‌లో చేరిన తర్వాత జెమిని 2.5 ప్రో, దాని వీడియో జనరేషన్ మోడల్ అయిన 3 వంటి విస్తృత శ్రేణి ప్రీమియం ఫీచర్లు వినియోగించుకోవచ్చు. ఈ ప్లాన్‌లో డాక్స్, ఇతర యాప్‌లలో 2% క్లౌడ్ స్టోరేజ్, ఫీచర్లు కూడా ఉంటాయి. ఈ ప్లాన్‌లో చదువుకోవడానికి, రైటింగ్ రీసెర్చ్ ఉద్యోగానికి కావల్సిన టూల్స్ ఉన్నాయి. పరీక్షలు, హోంవర్కులు, వ్యాసరచన, కోడింగ్,




ముఖాముఖీలకు అన్‌లిమిటెడ్ అకడమిక్స్ పోర్ట్ ఉపయోగపడుతుంది. హోంవర్క్ హెల్ప్ పరీక్ష తయారీ.. సహాయంతో 1500 పేజీల వరకు ఉన్న పాఠ్యపుస్తకాలను విశ్లేషించవచ్చు. స్టడీ సపోర్ట్.. పొడవైన పాఠ్యపుస్తకాలను (1500 పేజీల వరకు) విశ్లేషించవచ్చు. పరీక్షల సమయంలో దీని సహాయం పొందవచ్చు. చిత్తుప్రతులను రూపొందించడానికి, ఎస్సేలను మెరుగుపరచడానికి, ఆలోచనలను నిర్వహించడానికి ఉపయోగపడుతుంది వీడియో క్రియేషన్.. లోని 3 వ్యవస్థ ద్వారా టెక్ట్, ఇమేజ్‌లను చిన్న వీడియోలుగా మార్చవచ్చు. నోట్‌బుక్ ఎల్ఎమ్.. మరిన్ని ఆడియో, డాక్యుమెంట్ సారాంశాలతో మెరుగైన పరిశోధన అంశాలు తోడ్పడతాయి. జెమిని ఇంటిగ్రేషన్.. డాక్స్, షీట్‌లు ఇతర యాప్‌లలో ప్రత్యక్ష సపోర్ట్ ఉంటుంది. క్లౌడ్ స్టోరేజ్.. అసైన్‌మెంట్‌లు, ప్రాజెక్ట్‌లు, మీడియా ఫైల్‌లను నిల్వ చేయడానికి డ్రైవ్, ఫోటోలకు 2 టీజీ వరకు స్టోరేజ్ ఉంటుంది.

## కష్టమర్లకు గుడ్‌న్యూస్.. ఇప్పుడు సూపర్ ఫాస్ట్ ఇంటర్నెట్.. సిమ్‌ని ఇలా చేయండి!




బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు క్రమంగా దేశవ్యాప్తంగా 4+ నెట్‌వర్క్‌ను అందిస్తోంది. పాత 2+/3+ సిమ్ కార్డులు 4+ నెట్‌వర్క్‌కు పూర్తిగా మద్దతు ఇవ్వవు. కొత్త 4+ సిమ్ కార్డులతో ఇంటర్నెట్ వేగం, కాల్ కనెక్టివిటీ, డేటా సేవలు మెరుగుపడతాయి. భవిష్యత్తులో బీఎస్ఎన్ఎల్.. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఇప్పుడు దేశవ్యాప్తంగా తన 4+ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది. అలాగే త్వరలో 5+ సేవలను ప్రారంభించాలని కూడా యోచిస్తోంది. బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు తమ పాత 2+ / 3+ సిమ్ కార్డును 4+ లేదా 5+ సిమ్‌కు అప్‌గ్రేడ్ చేయడం అవసరం అయింది. తద్వారా వారు మెరుగైన నెట్‌వర్క్ కవరేజ్, హై-స్పీడ్ ఇంటర్నెట్, మెరుగైన కాలింగ్ అనుభవాన్ని పొందవచ్చు. మీరు కూడా పాత సిమ్‌ను ఉపయోగిస్తుంటే మరియు ఇంటి నుండి ఆన్‌లైన్‌లో సిమ్‌ను ఎలా అప్‌గ్రేడ్ చేయాలో ఆలోచిస్తుంటే ఈ వార్త మీ కోసమే. మీ పాత సిమ్‌ను 4+ / 5+ సిమ్‌కు అప్‌గ్రేడ్ చేయడానికి దశల వారీ పద్ధతిని తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**BSNL 4G/5G సిమ్‌కి అప్‌గ్రేడ్ చేయడం ఎందుకు అవసరం?**

బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు క్రమంగా దేశవ్యాప్తంగా 4+ నెట్‌వర్క్‌ను అందిస్తోంది. పాత 2+/3+ సిమ్ కార్డులు 4+ నెట్‌వర్క్‌కు పూర్తిగా మద్దతు ఇవ్వవు. కొత్త 4+ సిమ్ కార్డులతో ఇంటర్నెట్ వేగం, కాల్ కనెక్టివిటీ, డేటా సేవలు మెరుగుపడతాయి. భవిష్యత్తులో బీఎస్ఎన్ఎల్5+ సేవను ప్రారంభించినప్పుడు 4+ అప్‌గ్రేడ్ ఉన్న సిమ్‌లు మాత్రమే దీనికి మద్దతు ఇస్తాయి.

## ఫ్లైట్ కిటికీలు గుండ్రంగా ఎందుకు ఉంటాయో తెలుసా..? అసలు కారణాలు ఇవే!



విమానాలు తక్కువ వేగంతో నడిచేవి. దాని కారణంగా ఇంధనం ఖరీదైనది. ఖర్చు కూడా ఎక్కువ. విమానంలో ప్రయాణించే ట్రెండ్ పెరగడంతో విమానయాన సంస్థలు ఇంధనం కారణంగా ఖర్చును తగ్గించుకునేందుకు వేగాన్ని పెంచాయి. వేగం పెరిగినప్పుడు పెరిగిన ఒత్తిడిని తగ్గించడానికి..మీరు విమానంలో ప్రయాణించే వారికి విండో సీట్ అంటే ఎంతో ఇష్టం. అయితే ఒక్క విషయం మాత్రం గమనించాలి. అది విమానం కిటికీ. సాధారణంగా విండో చతురస్రాకారంగా ఉంటుంది. కానీ విమానం కిటికీల విషయంలో అలా ఉండదు. ఇది రౌండ్ ఆకారంలో ఏర్పాటు చేస్తారు. ఇలా విండోలు ఎందుకు ఉంటాయో మీరెప్పుడైనా గమనించారా..? ఇలా ఉండటం వెనుక భద్రతకు సంబంధించిన కారణాలు ఉన్నాయని విమాన టెక్ నిపుణులు చెబుతున్నారు. రీడర్స్ డైజెస్ట్ నివేదిక ప్రకారం.. విమానం కిటికీలు ఎల్లప్పుడూ గుండ్రంగా ఉండవు. 1950లకు ముందు విమానంలోని కిటికీలు చతురస్రాకారంలో ఉండేవి. ఆ యుగంలో ఏరో విమానాలు తక్కువ వేగంతో కదులుతాయి. ఈనాటి కంటే కొంచెం తక్కువగా ప్రయాణించేవి. ఇప్పుడు కిటికీలు గుండ్రంగా ఉంటాయి.

**గాలి పీడనం**: ఇలా చేయడానికి చాలా కారణాలు ఉన్నాయి. విల్లీస్ ఓర్లాండో, స్కాట్ చిప్ ఫ్లైట్ కోసం అని ప్రొడక్ట్ ఆపరేషన్స్ స్పెషలిస్ట్ చెప్పారు. మొదటి కారణం విమానం భద్రతకు సంబంధించినది. విమానం ఆకాశంలో ఎగురుతున్నప్పుడు గాలి పీడనం పెరుగుతుంది. రౌండ్ విండో కారణంగా ఈ గాలి పీడనం దానిలోని ప్రతి భాగంపై సమానంగా వస్తుంది. అలాగే విండోస్‌కు పగుళు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. ఆకాశంలో ప్రయాణించే విమానం వెలుపల, లోపల చాలా గాలి ఒత్తిడి ఉంటుంది. గుండ్రని కిటికీల కారణంగా ఫ్లైట్ సమయంలో తరచుగా గాలి పీడనం మారడం వల్ల కిటికీలు దెబ్బతినే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుంది. ఇది కాకుండా విమానం వేగం పెరగడం, ఎక్కువ ఎత్తులో ప్రయాణించడం వల్ల ఈ ఒత్తిడి మరింత ఎక్కువ అవుతుంది.

**ఒత్తిడిని తగ్గించడానికి రౌండ్ విండోస్:** 1950 సంవత్సరానికి ముందు విమానాలు తక్కువ వేగంతో నడిచేవి. దాని కారణంగా ఇంధనం ఖరీదైనది. ఖర్చు కూడా ఎక్కువ. విమానంలో ప్రయాణించే ట్రెండ్ పెరగడంతో విమానయాన సంస్థలు ఇంధనం కారణంగా ఖర్చును తగ్గించుకునేందుకు వేగాన్ని పెంచాయి. వేగం పెరిగినప్పుడు పెరిగిన ఒత్తిడిని తగ్గించడానికి రౌండ్ విండోస్ ఏర్పాటు చేస్తున్నారు. అలాగే చదరస్రాకారపు కిటికీల కంటే గుండ్రని కిటికీలు చాలా అందంగా కనిపిస్తాయి. ఇలా అన్నింటిని పరిగణలోకి తీసుకుని విమానాలకు ఇలాంటి కిటికీలను అమర్చుతున్నారు.

## 5 నిమిషాల్లో 100 శాతం ఛార్జ్.. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 3000 కి.మీ మైలేజీ!



టయోటా, శామ్‌సంగ్ వంటి అనేక ప్రధాన ప్రపంచ బ్యాటరీ తయారీ కంపెనీలు 2027 నుండి 2030 నాటికి సాలిడ్-స్టేట్ బ్యాటరీలను తయారు చేయడం ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, హువావే ఇటీవలి వాదన అందరినీ ఆశ్చర్యపరిచింది.. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్లకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా భారత మార్కెట్లో గత కొన్ని నెలలుగా దానిలో పెరుగుదల కనిపిస్తోంది. ఇప్పుడు చైనీస్ టెక్ కంపెనీ హువావే ఈ విభాగానికి సంబంధించి గొప్ప ఆవిష్కరణ చేసింది. కంపెనీ కొత్త సాలిడ్-స్టేట్ ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీని అభివృద్ధి చేసినట్లు పేర్కొంది. ఇది ఒకే ఛార్జ్‌లో 3000 కి.మీ కంటే ఎక్కువ పరిధిని ఇస్తుంది. ఇది కాకుండా దీనిని కేవలం 5 నిమిషాల్లో పూర్తిగా ఛార్జ్ చేయవచ్చు.

**బ్యాటరీ 5 నిమిషాల్లో పూర్తిగా ఛార్జ్:** ఈ ఎలక్ట్రిక్ వాహన బ్యాటరీలో నైట్రోజన్-డోప్డ్ సల్ఫైడ్ ఎలక్ట్రోలైట్ ఉందని కంపెనీ దాఖలు చేసిన పేటెంట్ చూపిస్తుంది. ఇది శక్తి సాంద్రతను 400-500 కి పెంచుతుంది. ఇది ఇప్పటికే ఉన్న లిథియం-అయాన్ బ్యాటరీల కంటే రెండు నుండి మూడు రెట్లు ఎక్కువ. అల్ట్రా-ఫాస్ట్ ఛార్జింగ్ కేవలం 5 నిమిషాల్లో 0-100% ఛార్జ్ అవుతుంది. ప్రస్తుతం ఘన-స్థితి బ్యాటరీల వాణిజ్యీకరణలో అతిపెద్ద అడ్డంకి లిథియం ఇంటర్‌ఫేస్ స్థిరీకరణ, హానికరమైన దుష్ప్రభావాల ప్రమాదాన్ని తగ్గించడం. సల్ఫైడ్ ఎలక్ట్రోలైట్‌ల నైట్రోజన్ డోపింగ్ ద్వారా ఈ రెండు సవాళ్లను పరిష్కరించవచ్చని పేటెంట్ చూపిస్తుంది.

**1kWh ధర దాదాపు రూ.1.20 లక్షలు**

సల్ఫైడ్ ఎలక్ట్రోలైట్లు చాలా ఖరీదైనవి. kWhకి దాదాపు $1,400 (సుమారు రూ. 1.20 లక్షలు) ఖర్చవుతాయని చెబుతున్నారు.

**3000 కి.మీ కంటే ఎక్కువ డ్రైవింగ్ పరిధి**

హువావే అందించే సింగిల్ ఛార్జ్‌పై 3000ం కి.మీ డ్రైవింగ్ రేంజ్ (చైనా లైట్-డ్యూటీ వెహికల్ టెస్ట్ సైకిల్) ఆధారంగా ఉందని కూడా గమనించాలి. దీనికి విరుద్ధంగా, మనం సైకిల్‌ను పరిగణనలోకి తీసుకుంటే ఇది 2000ం కి.మీ.కి తగ్గించబడుతుంది. ఇది ఇప్పటికీ ప్రపంచంలోని ఏ ప్రాంతంలోనైనా అమ్మకానికి అందుబాటులో ఉన్న ఏ ఎలక్ట్రిక్ వాహనం కంటే చాలా ఎక్కువ. హువావే ప్రస్తుతం పవర్ బ్యాటరీలను తయారు చేసే వ్యాపారంలో లేదు. కానీ ఇటీవలి కాలంలో బ్యాటరీ పరిశోధన, సామగ్రిలో కంపెనీ చేసిన భారీ పెట్టుబడులు భవిష్యత్తులో ప్రధాన స్రవంతి కంపెనీగా మారాలని భావిస్తున్నాయని చూపిస్తున్నాయి. టయోటా, శామ్‌సంగ్ వంటి అనేక ప్రధాన ప్రపంచ బ్యాటరీ తయారీ కంపెనీలు 2027 నుండి 2030 నాటికి సాలిడ్-స్టేట్ బ్యాటరీలను తయారు చేయడం ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, హువావే ఇటీవలి వాదన అందరినీ ఆశ్చర్యపరిచింది. అది నిజమైతే, ఇది ఎలక్ట్రిక్ వాహన పరిశ్రమను పూర్తిగా మార్చగలదు. ఒక సంచలనమే అని చెప్పాలి. అల్ట్రా-ఫాస్ట్ ఛార్జింగ్ రేట్లకు మద్దతు ఇవ్వడానికి సరిపోని మౌలిక సదుపాయాలు కూడా ఒక ప్రధాన సవాలు.

## ఇక దూసుకెళ్లాల్సిందే.. గంటకు 320 కిలోమీటర్లు..

# భారత్‌లో పరుగులు పెట్టనున్న బుల్లెట్ రైలు ఇదే..



భారత్‌లో బుల్లెట్ రైలు రయ్ రయ్ మంటూ పరుగులు పెట్టబోతుందా అంటే.. వచ్చే ఏడాది ఇది నిజం కాబోతుంది అంటుంది కేంద్రం. దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ ట్రాక్ పనులు ఎక్కడి వరకు వచ్చాయి?. మన దగ్గర ఎటువంటి బుల్లెట్ ట్రైన్స్ వినియోగించబోతున్నారో.. చూద్దాం. వచ్చే ఏడాది భారత్‌లో బుల్లెట్ ట్రైన్ ట్రయల్ రన్ నిర్వహించేలా వాయువేగంతో పనులు చేస్తుంది రైల్వేశాఖ. బుల్లెట్ ట్రైన్ ముంబై అహ్మదాబాద్ కారిడార్ పొడవు 508 కిలోమీటర్లు. ఇందులో 310 కిలోమీటర్ల వయాడక్ట్‌ల నిర్మాణం పూర్తయింది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో కీలకంగా మారిన 21 కిలోమీటర్ల అండర్ వాటర్ టన్నెల్ కూడా పూర్తి చేశారు అధికారులు. దీంతో ఈ ప్రాజెక్టులో మేజర్ మైల్ స్టోన్ సాధించినట్లైంది. ఇక ట్రాక్ నిర్మాణం, ఎలక్ట్రికల్ వర్క్, స్టేషన్స్, బ్రిడ్జిల నిర్మాణం వేగంగా పూర్తి చేస్తున్నారు. 15 రివర్ బ్రిడ్జిల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందన్నారు అధికారులు. మరో 4 పూర్తి దశలో ఉన్నాయని తెలిపారు. మొత్తం 12 స్టేషన్లలో 5 కంప్లీట్ అవ్వగా.. మరో మూడు పూర్తి దశకు చేరుకున్నాయి. బాంద్రా కుర్లా కాంప్లెక్స్ దగ్గర నిర్మించే స్టేషన్ ఇంజినీరింగ్ మార్వెల్‌గా చెబుతున్నారు. భూమికి 32మీటర్ల లోతులో ఈ స్టేషన్ నిర్మాణం ఉండబోతుందని అధికారులు చెబుతున్నారు. జపాన్ నుంచి బుల్లెట్ ట్రైన్స్ తీసుకురానుంది భారత్. వ్యూహాత్మక భాగస్వామ్యం కింద జపాన్ భారత్‌కు రెండు షింకన్‌సెన్ రైళ్లయిన 3 సిరీస్‌లను బహుమతిగా ఇవ్వనుంది. ఇవి 2026 ప్రారంభంలో డెలివరీ చేయనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ రైళ్లలో అత్యాధునిక తనిఖీ వ్యవస్థలు అమర్చబడి ఉంటాయి. ఇవి ట్రాక్ స్థితి, ఉష్ణోగ్రత, దుమ్ము నిరోధకత లాంటి సమాచారాన్ని నమోదు చేస్తాయి. ఈ డేటాను భవిష్యత్తులో మేక్ ఇన్ ఇండియా కింద రూపొందించే నెక్ట్స్ జనరేషన్ ట్రైన్స్.. 10 సిరీస్ బుల్లెట్ రైళ్ల తయారీలో ఉపయోగిస్తారు. బుల్లెట్ రైలు గంటకు 320 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించనుంది. ఈ 508 కి.మీ. పొడవైన కారిడార్‌లో ముంబై నుండి అహ్మదాబాద్ వరకు ప్రయాణం కేవలం 2 గంటల 7 నిమిషాల్లో పూర్తవుతుంది. ఈ మార్గంలో థానే విరార్, వాపి, సూరత్, వడోదర వంటి నగరాలు సహా 12 స్టేషన్లు ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ కోసం 2016లో భారతదేశం-జపాన్ మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా ఆరు బుల్లెట్ రైళ్ల కారిడార్ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది కేంద్రం.

**తప్పుడు ప్రచారం..**

అయితే.. ముంబై అహ్మదాబాద్ మధ్య జపనీస్ బుల్లెట్ రైలు నడవదంటూ అసత్య ప్రచారం కొనసాగుతోంది.. కొన్ని వార్తా నివేదికలు, సోషల్ మీడియా పోస్టులు తప్పుదారి పట్టించే విధంగా ఉన్నాయని.. వాటిని నమ్మొద్దని.. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సోమవారం తెలిపింది. "ముంబై-అహ్మదాబాద్ మార్గంలో జపనీస్ బుల్లెట్ రైలును నడపకూడదని రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించిందని కొన్ని కథనాలు, సోషల్ మీడియా పోస్టులు పేర్కొంటున్నాయి".. ఇదంతా అబద్ధం, నమ్మొద్దంటూ %ూ×దీ% తన %శ% హ్యాండిల్‌లో పేర్కొంది.

## నేడు తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంత అంటే?





బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్ నేడు బంగారం ధరలు పెరిగాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి లేదు. ఏ శుభకార్యం అయినా సరే ముందుగా కొనుగోలు చేసేది బంగారమే, అయితే ఈ మధ్య గోల్డ్ రేట్స్ విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి.

బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్ నేడు బంగారం ధరలు పెరిగాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి లేదు. ఏ శుభకార్యం అయినా సరే ముందుగా కొనుగోలు చేసేది బంగారమే, అయితే ఈ మధ్య గోల్డ్ రేట్స్ విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక త్వరలో శ్రావణమాసం రానుంది ఈ సమయంలో చాలా మంది త మ ఇంట శుభ కార్యాలు నిర్వహించుకుంటారు. దీంతో చాలా మంది బంగారం కొనుగోలు చేయడానికి ఆసక్తికనబరుస్తారు. కానీ వారికి గోల్డ్ రేట్స్ పెరుగుతూ షాకిస్తున్నాయనే చెప్పాలి. కాగా, నేడు మంగళ వారం అంతర్జాతీయ మార్కెట్ లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.

జూలై 15, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,890 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.91,560గా ఉంది.




జూలై 14, 2025 శుక్రవారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,880గా ఉండగా,నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.99,890గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్న రూ.92,550గా ఉండగా, నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.91,560గా ఉంది.

ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,890 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,560 లుగా ఉంది. ఇక వెండి కొనుగోలు చేసే వారికి మాత్రం గుడ్ న్యూస్ అని చెప్పాలి. నేడు సిల్వర్ ధర స్వల్పంగా తగ్గింది. కిలో వెండి పై రూ.100 తగ్గడంతో కేజీ వెండి రూ.124,900గా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,890 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,560లుగా ఉంది. కిలో వెండి ధర రూ.124,900 లుగా ఉంది.వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,890. 22 క్యారెట్ల ధర రూ.91,560లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.124,900లుగా ఉంది.

## ఆన్‌లైన్ మోసాలను నివారించే 5 గూగుల్ ట్రిక్స్ గురించి మీకు తెలుసా..?

సాంకేతికతతో రూపొందించబడిన వీడియోలు, ఆడియోలు నిజమైనవిగా కనిపించవచ్చు కానీ నకిలీవి కావచ్చు. స్కామర్లు ఎన్నికల ప్రచారంలో భాగంగా, అలాగే ఇతర పెట్టుబడి మోసం కోసం వీటిని ఉపయోగిస్తారు. ఈ ట్రిక్స్ పాటించడం వల్ల మీ డేటా సురక్షితంగా ఉంటుంది.. ఆన్‌లైన్ మోసాలు వేగంగా పెరుగుతున్నాయి. అటువంటి పరిస్థితిలో డీప్‌ఫేక్, నకిలీ యాప్‌లు, క్రిప్టో స్కామ్‌ల వంటి ఉపాయాలను నివారించడానికి గూగుల్ 5 ముఖ్యమైన చిట్కాలను అందించింది. ఈ ట్రిక్స్ పాటించడం వల్ల మీ డేటా సురక్షితంగా ఉంటుంది. ప్రస్తుతం జరుగుతున్న మోసాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం.

**డీప్‌ఫేక్:** సాంకేతికతతో రూపొందించబడిన వీడియోలు, ఆడియోలు నిజమైనవిగా కనిపించవచ్చు కానీ నకిలీవి కావచ్చు. స్కామర్లు ఎన్నికల ప్రచారంలో భాగంగా, అలాగే ఇతర పెట్టుబడి మోసం కోసం వీటిని ఉపయోగిస్తారు.

**పెట్టుబడి ప్రణాళి:** క్రిప్టో ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండండి. మీ డబ్బును త్వరగా రెట్టింపు చేస్తామని ఏ పెట్టుబడి ప్రణాళిక వాగ్దానం చేయలేదు. ఇలాంటి లింకులు, వీడియోలు కనిపిస్తే గుడ్డిగా నమ్మకండి. ఇలాంటి వాటితో కూడా మిమ్మల్ని బురిడి కొట్టిస్తుంటారు.

**క్రెడిట్ కార్డు ఉందా? మీకో బిగ్ షాక్.. జూలై 15 నుంచి అమలు!**

నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్‌లను గుర్తించండి: స్కామర్లు నిజమైన యాప్‌లు, వెబ్‌సైట్‌లను సృష్టించడం ద్వారా మీ వ్యక్తిగత డేటాను దొంగిలించవచ్చు. విశ్వసనీయ సోర్స్ నుంచి మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేయండి. అలాగే వెబ్‌సైట్ ని జాగ్రత్తగా తనిఖీ చేయండి. ల్యాండింగ్ పేజీ క్లోకింగ్‌ను నివారించండి: కొన్ని వెబ్‌సైట్‌లు విభిన్న కంటెంట్‌ని చూపడం ద్వారా మీ డేటాను దొంగిలించడానికి ప్రయత్నిస్తాయి. పై శ్రద్ధ వహించండి. అలాగే భద్రతా ఫీచర్‌ను ఆన్‌లో ఉంచండి. ఈవెంట్‌ల సమయంలో తెలివిగా ఉండండి: నకిలీ టిక్కెట్‌లు, క్రీడా ఈవెంట్‌లు, కచేరీల కోసం మైక్రో వెబ్ పేజీలలో విక్రయిస్తుంటారు. కొనుగోలు చేయడానికి ముందు వెబ్‌సైట్‌లో సరైన సమాచారాన్ని తనిఖీ చేయండి. ఇలాంటి సమయంలో టికెట్స్ ఎక్కువగా బుకింగ్ చేసుకుంటారని కూడా మిమ్మల్ని మోసగించేందుకు స్కామర్లు రెడీగా ఉంటారు.



## ఒక కోటి ఐదు లక్షల రుపాయలకు చేరిన బిట్ కాయిన్ విలువ..! మరింత పెరిగే ఛాన్స్..



పర్సనల్ ఫైనాన్సింగ్‌లో బిట్‌కాయిన్ ఒక కొత్త పెట్టుబడి ఎంపికగా మారింది. బిట్‌కాయిన్ ధర లక్షా 20వేల డాలర్ల గరిష్ఠానికి చేరింది. ఇన్వెస్టర్లు దీర్ఘకాలిక పెట్టుబడిగా బిట్‌కాయిన్‌ను పరిగణిస్తున్నారు. క్రిప్టో మార్కెట్‌లో చిన్నచిన్న ఒడిదొడుకులు ఉన్నప్పటికీ, భవిష్యత్తులో బిట్‌కాయిన్ ధర మరింత పెరగవచ్చునని నిపుణులు అంచనా వేస్తున్నారు. పర్సనల్ ఫైనాన్సింగ్ కేటగిరీలో బిట్‌కాయిన్ సరికొత్త పెట్టుబడి ఎంపికగా మారిపోయింది. దీంతో క్రిప్టో కాయిన్ రేటు తన సుదీర్ఘ ప్రయాణంలో 1లక్ష 20వేల డాలర్ల జీవితకాల గరిష్ఠానికి చేరుకుంది. అయితే ఇన్వెస్టర్లలో వచ్చిన అవగాహన, క్రిప్టోల వైపు వారి అడుగులు పెద్ద మార్పుగా పరిగణిస్తున్నట్లు ప్రముఖ క్రిప్టో ఎక్స్ఛేంజీ జియోటస్ సంస్థ పేర్కొంది. ఒకప్పుడు ఇంట్రాడే ట్రేడింగ్ కోసం క్రిప్టోల్లోకి వచ్చిన ఇన్వెస్టర్లు ప్రస్తుతం దానిని ఒక వ్యూహాత్మక దీర్ఘకాలిక అసెట్ క్లాస్ కింద పరిగణిస్తున్నట్లు వాలెట్ చేరికల్లో పెరుగుదల సూచిస్తోందని క్రిప్టో ఎక్స్ఛేంజీ వెల్లడించింది. ప్రస్తుతం వచ్చిన మార్పులు బిట్‌కాయిన్ వేగంగా సంపద సృష్టికి పునాది స్తంభంగా మారుతుందనే లోతైన మార్కెట్ నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొంది. ఇటీవల బిట్‌కాయిన్ తన టెక్నికల్ రెసిస్టెన్స్ లెవెల్ లక్ష 10 వేల డాలర్ల మార్కును అధిగమించటం ర్యాలీకి కారణంగా మారింది. దీనికి తోడు ఎథెరియం, సోలానా, కార్డానో, సుయి వంటి ఇతర కాయిన్స్ కూడా క్రిప్టో ఇన్వెస్టర్ల నుంచి మంచి ఆదరణను పొందుతున్నాయి. డేటా ప్రకారం ఈ ఏడాది బలమైన ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని ఊహించబడింది. ఈ క్రమంలో చిన్నచిన్న ఒడిదొడుకులు ఉన్నప్పటికీ క్రిప్టోల ప్రాభల్యం పెట్టుబడుల ప్రపంచంలో సుస్థిరంగా ముందుకు సాగుతుందని జియోటస్ భావిస్తోంది. ఈ క్రమంలో చాలా మంది ఇన్వెస్టర్లలో ఉండే అనుమానం బిట్‌కాయిన్ ర్యాలీ ఇంకెంత వరకు చేరుకుంటుంది అన్నదే. రేటు ఏకంగా లక్షా 50వేల డాలర్ల వరకు చేరుకునే అవకాశం ఉందని విక్రమ్ చెబుతున్నారు. మార్కెట్లలో ఓలటాలిటీ, ప్రాఫిట్ బుక్కింగ్, ఇతర ఒడిదొడుకులు ఉన్నప్పటికీ చాలా మంది తమ పోర్ట్ ఫోలియోలో క్రిప్టోలకు కొంత సముచిత మ్మొత్తాన్ని కేటాయించి ముందుకు సాగటానికి ఇది సరైన సమయంగా జియోటస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ అభిప్రాయపడుతున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com